

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

25-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 295, పేజీలు : 12 వెల : 6.50


**ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ మొదలు** 9లో

**ఉత్తరకాశీ టన్నెల్ వద్ద రెస్క్యూకు అంతా సిద్ధం**



ఐఆర్ఆర్ కేసు: చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై

## విచారణ 29కి వాయిదా

### ఇసుక స్కాం కేసులో విచారణ 30కి

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షతనేత చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ కేసుపై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. కేసు తదపురి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.ఈ లోపుగా ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో చంద్రబాబు పూర్తిస్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ న్యాయవాదులు హైకోర్టులో వాదించారు.ఆయనకు ఈ కేసులో కీలకప్రమేయం ఉందనడానికి అనేక ఆధారాలు న్నాయని సీఐడీ న్యాయవాదులు వాదించారు.ఇది కేవలం చంద్రబాబును వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అభాసుపాలు చేసేందుకు సీఐడీ ఆధారాలు లేకుండా ఈ కేసును ఆపాదించిందని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. చంద్రబాబుకు ఈ ≫2

### గ్రామీణ ఆరోగ్యకేంద్రాల నుంచే

# కేన్సర్ పరీక్షలు



బోధనాస్పత్రిలో కేన్సర్ బాధిత పిల్లల కోసం ప్రత్యేక వైద్యవిభాగం

ఆరోగ్యశ్రీ పథకంలో అపరిమిత సేవలు

ఆరోగ్య సురక్షలోనూ తక్షణ వైద్యసేవలు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** కేన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు నూతన సేవలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది. అత్యాధునీకంగా అందుబాటులో ఉండే విధంగా 54కు కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది.ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు పరిధి ఆస్పత్రుల్లో కేన్సర్ వ్యాధిగ్రస్తుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని ఇప్పటికే సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్ రోగులకు అందించే సేవల పట్ల అలసత్వం వహించినా సహించేది లేదని స్పష్టం చేసారు.ఈ క్రమంలో క్యాన్సర్ వైద్యసేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తరించింది.ఈ పథకం పరిధిలో వైద్యసేవలను అపరిమితం చేసింది.వ్యాధిగ్రస్తులకు అవసరతలకు అనుగుణంగా వైద్యసేవలను అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని గ్రామీణ పరిధిలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఆందోళనకరమైన పరిస్థితుల్లో ఉంది.మహిళల్లో ఎక్కువగా రొమ్ము.సర్వైకల్ క్యాన్సర్ ఎక్కువగా ఉంటున్నట్లు సమాచారం.దీంతో పాటుగా శ్వాస సంబంధమైన క్యాన్సర్ కన్పిస్తోంది.పిల్లల్లోను క్యాన్సర్‌వ్యాధి లక్షణాలను గుర్తిస్తున్నారు.క్యాన్సర్ బాధితులకు పూర్తి స్వస్థత,ఈ వ్యాధితో జరుగుతున్న మరణాలను నియంత్రించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందులోభాగంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రస్థాయి నుంచి క్యాన్సర్‌ను గుర్తించేందుకు స్క్రినింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రతి కమ్యూనిటీ.ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది ఏపీ ప్రభుత్వం, ఇందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పరధిలోకి క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను తీసుకుని వచ్చి,వారికి కిమో సైకిల్స్,ఇతర చికిత్సా విధానాల్లో ఎంత ఖర్చుయిన భరిస్తామని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆయా సందర్భాల్లో ప్రకటించారు.ఈ వ్యాది. గ్రస్తులకు రాష్ట్రంలోని,పోరుగు రాష్ట్రాల వైద్యశాలల్లో సేవలు వర్తింపచేస్తున్నట్లు ప్రకటించారు.అంతేకాకుండా వీరికి చికిత్స అనంతర విశ్రాంతి సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు. ప్రతి కమ్యూనిటీ, ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తుంది.రాష్ట్రంలో ఆరోగ్యశ్రీపరంగా క్యాన్సర్ వైద్యసేవల విస్తరణకు సంబంధించి అధికారిక ఆదేశాలను రాష్ట్ర ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వుల రూపంలో జారీ చేసారు. వీటితో పాటు రాష్ట్రంలోని ఇంటి ముంగిటనే వైద్యసేవలు అందించేందుకు వీలుగా గ్రామాల్లో విలేజీ క్లినిక్,పట్టణాలు,నగరాల్లో అర్బన్‌క్లినిక్‌లు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతికేంద్రంలో ల్యాబ్స్ ఉంటాయన్నారు. ఇక్కడనుంచి క్యాన్సర్ స్క్రినింగ్‌కు చర్యలు తీసుకుంటామన్నారు.ఆరోగ్యశ్రీ ≫2



## డిసెంబరు 9నుంచి కులగణన మొదలు

### -మంత్రి చెల్లుబోయిన

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కులగణన కార్యక్రమం డిసెంబరు నెల 9నుంచి ప్రక్రియ మొదలవుతుందని స్పష్టం చేసారు. ప్రతిపక్షాలకు కులగణన అనగానే వెన్నులో చలిపుడుతుందన్నారు.సామాజిక కోణంలోనే కులగణన జరుగుతుందన్నారు. ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచారపత్రంలో దాదాపు వందేళ్ల తరువాత కులాల వారీగా లెక్కల సేకరణ రాష్ట్రంలో జరుగనుందన్నారు. పేదవాడి జీవితానికి సమగ్రత కులగణన భద్రత కల్పిస్తుందన్నారు.సామాజిక సాధికారితకు చిరుమామాగా సీఎంజగన్ ఉన్నారన్నారు. ప్రస్తుతం కులగణన కోసం కులసంఘాల నాయకుల అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. విజయవాడ, తిరుపతి, కర్నూలు విశాఖ, రాజమహేంద్రవరం నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు.బీసీ సంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్, మెయిల్ ద్వారా కూడా సూచనలు తీసుకుంటామన్నారు. కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం ≫2

### 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'తో

## ప్రజలకు మెరుగైన సేవలు

### కేంద్రపథకాల ప్రయోజనాలు అందరికి అందించడమే లక్ష్యం: గవర్నర్ నజీర్

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలందరికీ అందించటమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్యఉద్ధేశ్యమని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరుకు సమీపంలోని లాల్‌పురంలోని ఎఎస్ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల నజీర్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయాల స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభరి అధికారి పియూష్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు, రాజ్యసభ సభ్యుడు, అయోధ్య రామిరెడ్డి, జడ్పీ చైర్స్‌పర్సన్ హెనీ క్రిస్టినా. జెసి రాజకుమారి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి, జిడిసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గవర్నర్ సందర్శించారు. పంట పొలాల్లో రసాయనాలు వెదజల్లెందుకు ఉపయోగించే అత్యాధునిక డ్రోన్ ప్రదర్శనలను పరిశీలించారు. వికసిత్ సంకల్ప యాత్ర ఐఈసీ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం గవర్నర్ మాట్లాడారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రజల సంతృప్తిస్థాయిని పెంచే ప్రధాన ఉద్దేశనయంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాపనతంగా అన్ని గ్రామ పంచాయతీలు, నగర పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించేలా నిర్వహించటం జరుగుతోందన్నారు. అర్హత ఉండి పథకాల ప్రయోజనాలు పొందని వారికి లబ్ధిని అందించటం, పథకాల గురించి వివరించటం, యాత్ర సమయంలో గుర్తించిన అర్హులకు పథకాలు అమలుకు నమోదు చేయటం ప్రధాన లక్ష్యాలని తెలిపారు. భారత ప్రభుత్వం గిరిజన ప్రజల అభివృద్ధి కోసం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, గ్రామీణ, పట్టణ నగరపాంతాల్లో నివసించే ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలను సంతృప్తి స్థాయిలో అమలు చేస్తోందన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని ప్రధాన కార్యక్రామల్లో పేదకుటుంబాలకు ఉచిత ఆరోగ్య సంరక్షణకు సంవత్సరానికి రూ. 5లక్షలు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా అందిస్తోందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,అర్బన్ హౌసింగ్‌స్కీమ్, స్వచ్ఛభారత్ ≫2




శుక్రవారం గుంటూరులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న గవర్నర్ నజీర్

## వైజాగ్ మీకు చేసిన అన్యాయం ఏమిటి?

### ఇక్కడికి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ఎందుకు వద్దంటున్నారు?

### మంత్రి గుడివాడ అమర్నాధ్ ప్రశ్న

**విశాఖపట్నం, నవంబరు 24, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ప్రాంతం ఈ రాష్ట్రంలో లేదా? ఈ ప్రాంతం అభివృద్ధి చెందాల్సిన అవసరం లేదా అని పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. శుక్రవారం సర్క్యూట్ హోస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతం పై ఎందుకంత అక్కసు వెళ్లగక్కుతున్నారు. గ్రాఫిక్స్‌లో చూసిన అమరావతిలోనే ప్రభుత్వం ఉండాలా? అని ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నుంచైనా పరిపాలించవచ్చు ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకించడం సరికాదు విశాఖ పట్నం ఎంతో శక్తివంతమైన నగరం నగరానికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉంది ఎగ్జిక్యూటివ్ క్యాపలిటల్ వల్ల ఇక్కడ ఎంతో పురోగతి ఉందని మంత్రి సృష్టీకరించారు. పొలిటికల్ టూరిస్టులుగా చంద్రబాబు ఆయన పుత్రులు ప్రభుత్వ నిర్ణయాన్ని అదే పనిగా తప్పుపడుతున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌ను ప్రజలు హర్షిసు_్తన్నారు. ఇకనైనా చంద్రబాబు వాస్తవాలు



గుర్తించాలి అని వైఖరి మార్చుకోవాలని కోరారు.

**ఎందుకంత అక్కసు?:** విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలు తరలింపునకు సంబందించి నిన్న ప్రభుత్వం జీఓ జారీ చేసింది శాఖలకు నగరంలో భవనాల కేటాయింపును అందులో వివరించారు. దీనిపై ఉత్తరాంధ్రబిడ్డగా ఈ ప్రాంత ≫2

## రెండు ఘోర ప్రమాదాల్లో ఏడుగురు మృతి

**తిరుపతి జిల్లాలో కాలేజీ బస్సు-కారు ఢీ: నలుగురు దుర్మరణం**

**మరొక మహిళ పరిస్థితి విషమం, 10మంది విద్యార్థులకు గాయాలు**




కాలేజీ బస్సు-కారు ఢీకొన్న దృశ్యం

**నారాయణవనం(తిరుపతి జిల్లా), నవంబర్ 24 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం మండలం స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం 5.30గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పుత్తూరు నుంచి పిచ్చాటూరు వైపుగా వెలుతున్న పుత్తూరు డిగ్రీ కళాశాలకు సంబందించిన బస్సు, చెన్నై నుంచి పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం గ్రామానికి చెందిన రమేష్‌నాయుడుతో పాటు కుటుంబసభ్యులు ప్రయాణిస్తున్న కారు ఢీకొనడంతో కారులోని నలుగురు అక్కడక్కడే దుర్మరణం చెందారు. కారులోని మరో మహిళలకు తీవ్రగాయాలు ఏర్పడింది. ఈ ఘటనలో కాలేజీ బస్సులో ప్రయాణిస్తున్న ≫2

### కావలి జాతీయ రహదారిపై మరో ముగ్గురు దుర్మరణం

**కావలి(నెల్లూరు), నవంబరు 24 ప్రభాతవార్త:** తిరుమల వెంకన్న దర్శనం చేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి రూరల్‌మండలం రుద్రకోట సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. విజయవాడకు చెందిన వస్త్రవ్యాపారి ≫2



రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు




శుక్రవారం పాలకొండ మండలం చినమంగళాపురంలో జరిగిన సాధికారిత సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం రాజన్న దొర. బస్సు యాత్రలో పాల్గొన్న అశేష జనసందోహం

## అందరికి సమన్యాయం జగన్ లక్ష్యం

### బడుగు, బలహీనవర్గాలకు అనేక పథకాలు

### అగ్రవర్ణపేదల సంక్షేమానికీ ప్రాధాన్యం

### పాలకొండ ప్రజాసాధికారత యాత్రలో డిప్యూటీ సిఎం రాజన్న దొర

**పాలకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి అమలుచేయలేని పథకాలు అవలంభించి తమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజాహృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, పేద, గిరిజన, బడుగు బలహీన వర్గాలు, అగ్రవర్ణాల పేదలకు కూడా సమ న్యాయం, సామాజిక న్యాయం చేశారని గిరిజన శాఖామాత్యులు, డిప్యూటీ సిఎం పీడిక రాజన్న దొర వ్యాఖ్యానించారు. పాలకొండ మండలం చినమంగళాపురంలో శుక్రవారం సామాజిక సాధికారత యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర పాలకొండ ఎంఎల్ఎ విశ్వసరాయి కళావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అతిధిగా వ్యవహరించిన రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన డిప్యూటీ సిఎం పీడిక రాజన్న దొర మాట్లాడుతూ నిరుపేద బడుగు, బలహీన వర్గాల వారికి అన్ని సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే చెల్లిందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీలతో విబేధం లేకుండా సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఎక్కడా చేయలేని సంక్షేమాలను అమలు చేసి ఎటువంటి అవినీతి జరగకుండా నేరుగా నిరుపేదలకు బ్యాంకు అకౌంట్లలో జమచేసే విధానం అమలు చేశారన్నారు. గత ప్రభుత్వంతో సరిపోల్చుకోవాలన్నారు. గత టిడిపి ప్రభుత్వం ≫2

## ఎస్సీ వర్గీకరణపై త్వరగా కమిటీ

### కేంద్ర కేబినెట్ కార్యదర్శికి ప్రధాని మోడీ ఆదేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్24:** ఎస్సీ రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి త్వరగా కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా,ఇతర అధికారులను ఆదేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఎన్నికల నేపథ్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంర్‌పిఎస్) నిర్వహించిన సభలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌కు సంబంధించి త్వరలో ఓ కమిటీ ఏర్పాటు ≫2




శుక్రవారం న్యూఢిల్లీలోని జాతీయవార్ మెమోరియల్ వద్ద నివాళులర్పిస్తున్న బ్రిటన్ రక్షణమంత్రి కార్యదర్శి డేవిడ్ విలియమ్స్

# విచారణ 29కి వాయిదా

కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని వాదించారు. ఇరుపక్షాల వాదనను విన్న తరువాత హైకోర్టు ధర్మాసనం కేసును ఈ నెల 29కి వాయిదా వేసింది. ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. సీఐడీ అపాదించిన మరో కేసు ఇసుక కుంభకోణంలో ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ గురువారం జరిగింది. ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది. ఈ కేసులో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి ఆయన విధానాల కారణంగా తీవ్ర నష్టం జరిగిందని సీఐడీ ఆరోపించారు. చంద్రబాబు తన అనుచరులకు, పార్టీ నేతలకు ఇసుకలో భారీగా సంపాదించుకునేందుకు అవకాశం కల్పించారని ఆరోపించారు.

# ఎస్సీ వర్గీకరణపై త్వరగా కమిటీ

చేయనున్నట్లు ప్రకటించారు. రిజర్వేషన్ల ఫలాలు తమకు అందడం లేదంటూ ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాల నుంచి చేస్తున్న ప్రతి పోరాటంలో బీజేపీ వారికి అండగా నిలిచిందని మోదీ చెప్పారు. ఈ అన్యాయానికి పరిష్కారం త్వరగా ముగింపు పలికేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఎస్సీలకు సాధికారత కల్పించడానికి సాధ్యమైన అన్నిమార్గాలను అనుసరించే కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో త్వరగా కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులకు ప్రధాని సూచించినట్లు తెలుస్తోంది.

## బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎకె గోయల్ ఇంట్లో ఎన్నికల సంఘం తనిఖీలు

**హైదరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:** నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22లో గల విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎ.కె గోయల్ ఇంట్లో శుక్రవారం రాత్రి ఎన్నికల సంఘం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేబట్టారు. గోయల్ ఇంట్లో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు దాచి వుంచారని అందిన సమాచారం మేరకు పోలీసుల సహాయంతో ఎన్నికల సంఘం అధికారులు ఈ సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా గోయల్ ఇంటి బయట జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, పిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవిల నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆందోళనకు దిగడంతో పాటు ఇం ట్లోకి చొచ్చుకు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో గోయల్ ఇంటి వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ అక్రమ నగదు తరలింపు విషయంలో, డబ్బులు దాచివుంచిన అంశంలో పోలీసులతో పాటు ఎన్నికల సంఘం అధికారులు తీవ్రంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల దాడులు, సోదాలు చేసిన పోలీసులు 600 కోట్ల రూపాయల నగదు, నగలు, ఇతర విలువైన వస్తువులను జప్తు చేశారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22లో వుంటున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎ.కె గో యల్ ఇంట్లో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు దాచివుంచారని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. ఇదే సమయంలో ఇందులో నిజం వుందని కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఎన్నికల సంఘం అధికారులు టాస్క్‌ఫోర్స్, శాంతి భద్రతల పోలీసులతో కలిసి సర్చ్ వారంట్‌తో ఆకస్మికంగా తనిఖీలు చేబట్టారు.

# కేన్సర్ పరీక్షలు

పథకం పరిధిలో క్యాన్సర్ వైద్యసేవలతో పాటుగా కుష్టు వ్యాధిగ్రస్తులకు, బోదకాలు వారికి నెలవారి సామాజిక పెన్షన్‌ను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చర్యలు చేపట్టారు. ఆ దిశలో కార్యచరణను ఆరంభించారు. వీరికి ప్రభుత్వం నెలకు రూ.మూడువేలు నుంచి అయిదువేల వరకు పెన్షను అందిస్తోంది. డయాలసిస్ బాధితులకు రూ.10వేల వరకు పెన్షన్ ఇచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇదే సందర్భంలో ప్రభుత్వం బోన్‌మారోవంటి శస్త్ర చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది. పిల్లల్లో కన్పిస్తున్న అనేక క్యాన్సర్ సమస్యలను నియంత్రించే క్రమంలో రక్తితాల సంఖ్యను గణనీయంగా పెంచే దిశలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పిల్లల్లో క్యాన్సర్‌ను నియంత్రించేందుకు వీలుగా బోధనాస్పత్రుల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పెంపతుంది. అవసరతను బట్టి వారికి పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని ఇస్తూ వైద్యసేవలను విస్తృతం చేయాలనే దిశలోను ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. కేన్సర్ ప్రతిభాగ్నల స్థాయి ఆస్పత్రులలో పీహెచ్‌సీలు ఒక అంకాలజీ వైద్యనిపుణుడు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. వీటితో పాటు కేంద్ర ఆరోగ్యమిషన్ సహకారంతో క్యాన్సర్ తీవ్ర స్థాయిలో ఉండి మంచాలకు పరిమితమైన వారికి, వృద్ధులకు జిల్లా, ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా పాలియేటివ్ వార్డులను ఏర్పాటు చేస్తారు. ఇక్కడి వ్యాధిగ్రస్తులకు జనరల్ ఫిజీషియన్స్ ద్వారా వైద్యం అందిస్తారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన అన్ని చికిత్సలను అందించేందుకు వీలుగా మొత్తం వైద్య వ్యవస్థలో మౌలికమైన మార్పులను చేపట్టాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్యశాఖ అధికారులతో పలు పర్యాయాలు నిర్వహించిన క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అపరిమిత వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. ప్రతి కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని రావాలన్నది ముఖ్యమంత్రి జగన్ తన ఆదేశాల్లో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వెల్లడించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ తదనుగుణంగా కార్యచరణను చేపట్టింది. మెడికల్ అంకాలజీ(క్యాన్సర్)కు మందులవంటి చికిత్సను అందించే విభాగం)లో 26 వైద్యసేవలను అదనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చారు. రేడియేషన్ విభాగంలో అదనంగా రెండు సేవలను, సర్జికల్ అంకాలజీ(శస్త్రచికిత్స ద్వారా క్యాన్సర్ నివారణకు సేవలు అందించే విభాగం)లో 16 సేవలను విస్తరించారు.

# డిసెంబరు 9నుంచి కులగణన మొదలు

కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రానికి పంపా మన్నారు. అక్కడనుంచి ఇందుకు అనుకూల స్పందన రాకపోవడంతోను, కులగణనలో జాప్యత ఎక్కువ అవుతుందని గుర్తించామన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చేయాలని నిర్ణయించిందన్నారు. 25వేల జనాభా ఉన్న కులాలకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసామన్నారు. బీసీ సంక్షేమానికి సీఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కులగణన అంశంలో గ్రామ, సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుంటామని తెలిపారు. కులగణనలోవిషయంలో ప్రతిఅంశాన్ని ప్రామాణికంగా తీసుకుంటామన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు

అభియాన్ అర్బన్ వంటి పథకాలతో పాటు, జాతీయగ్రామీణ జీవనోపాధి మిషన్ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, పీఎం స్వానిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఆర్థికసాయాన్ని అందించటం, ఇతర కార్యక్రమాల అమలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభరి అధికారి పీయూష్ కుమార్, రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయాలు, హౌసింగ్ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అజయ్ జైన్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, రాజ్యసభసభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ క్రిస్టినా ప్రసంగించారు. అడిషనల్‌ఎస్పీ సుప్రజా, డ్వామా పీడీ వెంకట రామిరెడ్డి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సాంఘిక సంక్షేమ శాఖఉపసంచాలకులు మధుసూధనరావు, జిల్లా ఏఓఎస్.వెంకటేశ్వర్లు పలువురుజిల్లా అధికారులు పాల్గొన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన భారత్-యుకె రక్షణ సలహాబృందం సమావేశ దృశ్యం

# రెండు ఘోర ప్రమాదాల్లో ఏడుగురు మృతి

సుమారు 10మంది విద్యార్థులకు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ ఘనటకు సంబందించి పూర్తి వివరాలు ఇలా వున్నాయి. పుత్తూరు మండలం పరమేశ్వరమం గళం గ్రామానికి చెందిన వి రమేష్‌నాయుడు కుటుంబసభ్యులు శుక్రవారం ఉదయం చెన్నైలోని బందువుల వివాహానికి సంబందించి పెళ్లి పత్రికలు కొట్టడానికి బయలుదేరి వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో సరిగ్గా 5.30గంటల ప్రాంతంలో నారాయణ వనం పోలీస్‌స్టేషన్ సమీపంలోకి రాగానే పుత్తూరు శ్రీవిద్య డిగ్రీ కళాశాలకు చెందిన కాలేజీ బస్సు ఢీకొనడంతో కారులోని వి. రమేష్‌నాయుడు (63), అతని భార్య వి.పుష్ప(62), కుమార్తె ఎస్ భాను(52), వి వనజాక్షమ్మ(65)లు అక్కడకక్కడే మృతి చెందారు. ఇదే కారులో ప్రయాణించిన రమేష్‌నాయుడు బందువు అయిన శివమ్మ(69)కి తీవ్రగాయాలు ఏర్పడడంతో పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించిన తర్వాత మెరుగైన వైద్యసేవల కోసం ఆమె తరలించారు. ఇదే ఘటనలో శ్రీ విద్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మౌనిక, సంతోష్, అబినయ్‌లతో పాటు మరో కొంత మంది విద్యార్థులకు స్వల్పగాయాలు ఏర్పడినది. గాయపడ్డ విద్యార్థులు కొంతమంది పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలను అందుకున్నారు. స్థానిక పోలీసులు జరిగిన ప్రమాదానికి సంబందించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కావలి జాతీయ రహదారిపై

బైసాని జీవన్ కుమార్ రెండు కార్లలో తిరుమల దర్శనానికి వెళ్లారు. జీవన్ కుమారుడు వివాహం కావడంతో దైవదర్శనానికి వెళ్లారు. పెళ్లికొడుకు, పెళ్లికూతురు ఒక కారులో, కుటుంబ సభ్యులు మరో కారులో విజయవాడకు వెళ్తున్నారు. మార్గమ ధ్యంలోని కావలి జాతీయ రహదారిపై రుద్రకోట సమీపంలో రోడ్డు దాటుతున్న మద్దూరుపాడుకు చెందిన కనకమెట్ల సుబ్బమ్మ(60)ను బైసాని జీవన్‌కుమార్ కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అతివేగంగా వెళ్తున్న ఈ కారు లారీని ఢీకొట్టింది. కారు నుజ్జునుజ్జు అయింది. ఈ సంఘటనలో బైసాని జీవన్‌కుమార్(55), మహంకాళి సునీత (50)లు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న బైసాని నీలిమ, మహంకాళి లక్ష్మినరసింహరావులు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. పెళ్లి కూతురు, పెళ్లి కుమారుడు పయనిస్తున్న కారు ముందుగా వెళ్లిపోవడంతో వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. రూరల్ ఎస్ఐ సుమన్, పోలీస్ సిబ్బంది సంఘటన ప్రదేశానికి తరలివెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైజాగ్ మీకు చేసిన అన్యాయం ఏమిటి?

ప్రజలందరి తరపున సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అయితే దీనిపై ఎల్లో మీడియా మాత్రం నిన్నటి నుంచి విషం కక్కుతోంది ఉత్తరాంధ్ర అసలు ఈ రాష్ట్రంలో లేనట్లు, ఈ ప్రాంతంపై అక్కసు వెళ్లగక్కుతోంది. రాష్ట్రానికి పొలిటికల్ టూరిస్టుగా వచ్చి పోతున్న చంద్రబాబు కానీ ఆయన కుమారుడు కానీ దత్తపుత్రుడు కానీ, టీడీపీ అనుకూల మీడియా కానీ అందరూ ఈ ప్రాంతానికి ప్రభుత్వ కార్యాలయాలు ఎలా తరలిస్తారని బాధ పడుతున్నారు. ఈ ప్రాంతంపై కోపం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉన్నప్పుడు తప్ప ఈ నాలుగున్నర ఏళ్లలో ఏనాడైనా 50రోజుల రాష్ట్రంలో ఉన్నారా? అదే కదా మీ భయం? చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కానీ ఓడిపోయిన తర్వాత కూడా ఇక్కడ కేవలం గెస్టుగానే ఉన్నారు. తప్ప ఏనాడు ఈ ప్రాంతాన్ని ఓన్ చేసుకోలేదు. ఆయన సొంత ఇల్లు కూడా హైదరాబాద్ లోనే ఉంది ఓడిపోయిన తర్వాత మొత్తం ఆయన అక్కడే ఉంటున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తీసుకున్న నిర్ణయాన్ని చంద్రబాబుకానీ, ఆయన అనుకూల మీడియా కానీ ఒప్పుకోవడం లేదు. కేవలం గ్రాఫిక్స్ లో చూపిన అమరావతి నుంచే పరిపాలన సాగాలని చంద్రబాబు కోరుకుంటున్నారు ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విశాఖకు తరలిస్తే అమరావతిలో తమ భూములను విలువ పడిపోతుందని చంద్రబాబు భయం ఆందోళన తమ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నష్టపోతామని భయం. అదే వారిలో బాధ అదే కనిపిస్తోంది.

**ఇక్కడి వారు మిమ్మల్ని క్షమించరు:** ప్రభుత్వ నిర్ణయం వల్ల ఈ ప్రాంతం బాగా వెనుకబడి ఉన్న ఉత్తరాంధ్ర కూడా బాగు పడుతుందని కానీ శక్తివంతమైన నగరంగా విశాఖ అభివృద్ధి చెందుతుందని కనీస ఆలోచన చేయడం లేదు ఇది బాధాకరం విశాఖ పేరు ఎత్తినా, అక్కడి నుంచి పరిపాలన చేస్తామని చెప్పినా సరే, ఈ ప్రాంతంపై చంద్రబాబు ఆయన కుమార్డు ఈ ప్రాంతంపై విషం కక్కుతున్నారు. చివరకు ఇదే ప్రాంతానికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పు పట్టడం సరికాదు దీని న్న ఇక్కడి ప్రజలు క్షమించరు. సీఎం నిర్ణయం ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేస్తుంది. అయినా వారు వ్యతిరేకించడంఏమాత్రం సరికాదు నిజానికి ప్రభుత్వ నిర్ణయాన్ని ఇక్కడి ప్రజలంతా ఆమో దిస్తున్నారు. అయినా ఇక్కడ విశాఖలో కార్యాలయాలు ఎలా పెడతారని ప్రధాన విపక్షం ప్రశ్నిస్తోంది.

**ప్రశ్నంచే హక్కు మీకు లేదా:** మీ మాదిరగా జగన్ హైదరాబాద్ లో ఉండడం లేదు కదా? రాష్ట్రంలోనే ఉంటున్నారు. విజయవాడ నుంచి విశాఖ వస్తామని చెబుతున్నారు. కాబట్టి ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించే హక్కు మీకు లేదా సీఎం ఎక్కడి నుంచైనా పరిపాలించవచ్చు దాన్ని ఆపే శక్తి ఎవరికి లేదు. దీన్ని అందరూ గుర్తించాలి కాబట్టి ఎల్లో మీడియాలో దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. నిజానికి ఉత్తరాంధ్రతో పాటు ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు విశాఖ సెంటర్ హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో విశాఖ కు గుర్తింపు ఉంది. నాడు ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైయస్సార్ విశాఖను ఎంతో అభివృద్ధి చేశారు.

**అవి ప్రభుత్వ భవనాలు తప్పేమిటి:** నగరంలోని మిలేనియం టవర్స్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు కేటాయిస్తే అక్కడ ఐటీ పరిశ్రమలు రావని రాయడం దారుణం అది 2లక్షల చదరపు అడుగుల్లో కట్టిన భవనం అది ప్రభుత్వానిది అక్కడ ప్రభుత్వ కారా ్యలయాలు పెడితే తప్పేమిటి? ప్రభుత్వ నిర్ణయం వల్ల, విశాఖకు ఐటీ పరిశ్రమల రావా? ఏమిటా రాతలు? విశాఖ మీకు ఏం అన్యాయం చేసింది? ఎందుకా విమర్శలు అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. మీరు మాత్రం అదే పనిగా విషం చిమ్ముతున్నారు.

**వాటిని మేనిఫెస్టోలో పెట్టగలరా?** ప్రజలకు మరింత చేరువలో సేవలందించేందుకు గ్రామ వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశాం పరిపాలన సౌలభ్యం కోసం 13జిల్లాలను 26జిల్లాలు చేశాం దానికి అనుగుణంగా అధికారులు పెరిగారు దీనివల్ల ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది. అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. ఇకనైనా వాస్తవాలు గుర్తించండి

**72గంటల్లోనే ఆదుకున్నాం:** ఎక్కడ ఏం జరిగినా వేగంగా స్పందిస్తున్నాం ఇక్కడ ఫిషింగ హార్బర్‌లో బోట్లు తగలబడితే మూడు రోజుల్లోనే చొరవ చూపి దాదాపు రూ. 7.5కోట్లు ఇచ్చాం దాదాపు 49మంది పడవల యజమానులు, వాటిపై ఆధారపడిన మరో 450మందికి కూడా ఆర్థిక సాయం చేశాం.

**మత్స్యకారులకు భరోసా అండ:** ఇవాళ దత్తపుత్రుడు వస్తున్నాడు ఆయన రూ. 50వేలు ఇస్తాడట, మళ్లీ టీడీపీ వారొచ్చి లక్ష ఇస్తారట నిజానికి బోట్లు తగలబడితే పూర్తిస్థాయిలో మత్స్యకారులకు అండగా నిలబడిన సీఎం వారు ఊహించిన దాని కంటే ఎక్కువగా ఇచ్చారు.

### వారం - వర్జ్యం

తేది : 25-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
త్రయోదశి సా.5.22, అశ్విని మ.2.55,
వ.ఉ.11.06-12.38,
2) రా.12.11-1.44, దు.సా.6.17-7.02
శుభసమయం ఉ.5.10-5.40 అనురాధ కార్తె
రాహుకాలం మ.9.00-10.30 వరకు

### వార్తాఫలం

**మేషం :** మాట తీరులో కొద్దిపాటి మార్పులను చేయడం వలన అధికంగా లాభపడతారు.

**వృషభం :** సమాజంలోని ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను స్వీకరిస్తారు.

**మిథునం :** స్వయం ఉపాధి పథకాలకు గాను ప్రభుత్వ సహాయం లభిస్తుంది.

**కర్కాటకం :** ప్రజా సంబంధాలు విస్తృత పరచుకోగలుగుతారు. పెండింగ్ బిల్స్ ఓ దరికి వస్తాయి.

**సింహం :** అన్యభాషలు నేర్చుకోవాలనే ఆలోచనలు మెదులుతాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

**కన్య :** నిష్ణాతుల నుండి తీసుకునే సూచనల వలన లాభపడతారు. సందర్భోచితంగా వ్యవహరిస్తారు.

**తుల :** మొదట కొంత నింపాదిగా పనులు సాగినప్పటికీ తుది ఫలితాలు మెరుగ్గా ఉంటాయి.

**వృశ్చికం :** సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. సిఫార్సు పత్రాలు చేతికందివస్తాయి.

**ధనుస్సు :** బంధువర్గంతో ఏర్పడిన వివాదాలు సమసిపోతాయి. విద్యార్థులకు అనుకూలం.

**మకరం :** క్రయవిక్రయాలకు సంబంధించిన అంశాలు సానుకూల పడతాయి. అధికంగా శ్రమిస్తారు.

**కుంభం :** మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పే వారు అధికమవుతారు. వాహన యోగం.

**మీనం :** ఆత్మస్థైర్యం, వ్యక్తిగత విషయాలకన్నా, వృత్తిఉద్యోగాలకు ప్రాముఖ్యత నిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అందరికి సమన్యాయం జగన్ లక్ష్యం

రైతులకు రుణమాఫీ చేస్తామని, మహిళలకు పొదుపు, డ్వాక్రా లోన్లు రుణమాఫీ చేస్తామని చెప్పి కళ్లబొల్లి కబుర్లు చెప్పి మోసం చేశారని, కానీ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు, మహిళలకు ఎటువంటి ప్రయోజనం కలిగిందో ఇప్పటికే తెలిసిందన్నారు కుల, మత, రాజకీయ సంబంధాలు లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేశారన్నారు. అట్టడుగన వున్న బడుగు, బలహీన వర్గాల వారికి సమన్యాయం చేసిన ఘనత అయనకే దక్కిందన్నారు. తాము చేస్తున్న సామాజిక సాధికారిక యాత్ర అనేది ప్రతి నియోజకవర్గంలో ఎంతో స్పందన లభిస్తుందని ప్రజలు కూడా ఒక జాతరలా, యాత్రలా భావించి తమకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం మద్యంపై చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. మద్యం బ్రాండ్లు తాము తెచ్చినవి కావని, గత ప్రభుత్వం అమలు చేసినవేనని, తప్పులన్నీ ఆ ప్రభుత్వం చేసి తమపై రుద్ది ప్రజల్లో అభూత కల్పన చేస్తున్నారని విమర్శించారు. బెల్ట్ షాపులను తమ ప్రభుత్వం నిర్మూలించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరుపేదలకు వివిధ సంక్షేమ పథకాల రూపేనా వారి బ్యాంకు అకౌంట్లకు నేరుగా జమచేసి రుజువు చేసుకున్నామన్నారు. తమ నేత జగన్మోహనరెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను దాదాపు 90 శాతం నెరవేర్చాని, ఇలాంటి ముఖ్యమంత్రి కావాలా లేక బాబు వస్తాడు జాబు ఇస్తాడని అబద్దాలతో చెప్పిన ఇతర ప్రభుత్వం కావాలా నిర్ణయించుకోవాలన్నారు. అనంతరం ఎంఎల్‌సి, విప్ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల వారికి సంక్షేమ రూపేనా సహాయ సహకాలు చేశామన్నారు. నిరుపేదలకు 1010 కోట్లు రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలు, అలాగే నాన్‌డిబిటి కేడర్‌లో మరో 200 కోట్లు సంక్షేమ రూపేనా జమచేయడం జరిగిందన్నారు. గతంలో ఏ పరిపాలకులు చేయనటువంటి సాహసోపేతర నిర్ణయం ముఖ్యమంత్రి తీసుకున్నారన్నారు. 175 నియోజకవర్గాల్లో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం గొప్ప విషయమన్నారు. ఎంఎల్ఏ విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గంలో ఒక పండగ ఈ సాధికారిత యాత్ర అన్నారు. కార్యక్రమంలో టిటిడి చైర్మన్, రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి గొట్టేటి మాధవి, పార్వతీపురం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్, ఎంఎల్‌సి పి.సురేష్‌బాబు, రాజాం ఎంఎల్ఏ కంబాల జోగులు, సాంఘిక సంక్షేమం తరుపున ఎం.నాగార్జున, జిసిసి చైర్మన్ భోభాస్వాతిరాణి, డిసిఎంఎస్ చైర్మన్ గొండు క్రిష్ణమూర్తి, స్థానిక నాయకులు ఎంపిపి బొమ్మాళి భాను, వైస్ ఎంపిపిలు కనపాక సూర్య ప్రకాష్, వాకముడి అనిల్, పట్టణ అధ్యక్షులు వెల మల మన్మధరావు, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, మంగళవాపురం వైసిపి నాయకులు బంకి లక్ష్మణమూర్తి, సర్పంచ్ గోగుల, పాలకొండ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సుమారు 200 మంది కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీగా మంగళవాపురం నుండి పాలకొండ వరకు నిర్వహించారు. జైజగన్, జైజై జగన్ అంటూ నినదాలు చేస్తూ పాలకొండను మారుమ్రోగించారు. అనంతరం మంగళాపురంలో నూతనంగా నిర్మాణం చేసిన రైతు భరోసా కేంద్రాని న్న డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్‌సి విక్రాంత్, ఎంఎల్ఏలు కళావతి, జోగులు ప్రారంభించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:24/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 783158
2nd Prize Rs.7000/- 42021
3rd Prize Rs.3500/-
00468 23463 29144 36227 48405
61165 61560 72941 78950 93590
4th Prize Rs.200/-
0535 1867 3935 5532 5672 6593 6748
7770 7898 9397
5th Prize Rs.100/-
0070 1857 3908 4739 6058 6819 7643
8618 8632 9017
6th Prize Rs.50/-
0034 1025 2448 4410 5461 6952 8873
0098 1178 2614 4455 5480 7070 9113
0116 1224 2785 4469 5625 7380 9605
0206 1286 2810 4512 5662 7381 9621
0216 1320 2825 4577 5848 7591 9632
0345 1380 3002 4599 5851 7680 9715
0359 1598 3062 4623 5854 7707 9798
0481 1672 3126 4633 5886 7715 9828
0492 1896 3170 4648 6018 7762 9848
0516 2007 3399 4679 6185 7878 9945
0517 2126 3455 4786 6193 7982
0566 2129 3469 4897 6286 8199
0666 2150 3588 5186 6334 8432
0748 2305 3704 5217 6530 8612
0837 2315 4170 5257 6844 8872

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 588589
2nd Prize Rs.7000/- 47427
3rd Prize Rs.3500/-
06329 16676 26039 34616 47035
50397 58606 72226 85869 91814
4th Prize Rs.200/-
1379 2752 2910 2935 3099 4315 6408
8041 9143 9797
5th Prize Rs.100/-
1056 1237 2056 4340 4846 5687 6787
8128 8342 9304
6th Prize Rs.50/-
0022 1768 3163 4968 6172 7369 8817
0101 1786 3386 5012 6189 7479 8901
0184 1791 3412 5056 6302 7573 8965
0300 1918 3451 5162 6320 7725 8971
0434 1955 3762 5202 6341 7802 8978
0552 1996 3834 5224 6373 7855 9376
0560 2112 3911 5295 6531 7970 9463
0896 2343 3998 5501 6653 8022 9555
0914 2618 4345 5727 6822 8088 9602
1101 2620 4482 5818 7115 8213 9710
1180 2627 4555 5886 7178 8456
1187 2661 4580 5920 7197 8497
1479 2727 4782 5931 7232 8543
1679 2815 4812 6010 7316 8714
1710 2994 4920 6045 7335 8718

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:24/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 772943
2nd Prize Rs.7000/- 73599
3rd Prize Rs.3500/-
07838 18878 42747 57176 61830
65717 66618 93076 93631 95525
4th Prize Rs.200/-
0863 1271 3072 5449 6433 7856 8001
8558 8786 8864
5th Prize Rs.100/-
0338 0721 1798 3619 5691 5951 6502
6717 7528 9757
6th Prize Rs.50/-
0114 1892 3181 4720 6296 7754 9192
0517 1971 3199 4908 6297 7910 9254
0615 2073 3209 4940 6319 7969 9268
0796 2174 3238 4971 6432 8019 9421
0888 2198 3289 5235 6504 8515 9431
0935 2405 3445 5244 6655 8575 9474
0987 2434 3503 5299 6724 8664 9617
1293 2437 3695 5341 7105 8714 9840
1307 2445 3702 5355 7218 8715 9855
1383 2680 4032 5651 7219 8808 9919
1566 2799 4122 5671 7225 8879
1587 2895 4156 5685 7399 8961
1682 2904 4203 5715 7540 9036
1868 2948 4243 5738 7591 9081
1881 3109 4470 5908 7631 9124

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 133187
2nd Prize Rs.7000/- 60041
3rd Prize Rs.3500/-
10235 26286 27232 38599 58459
60386 64264 67174 69930 72932
4th Prize Rs.200/-
1491 2176 3253 3504 3745 5418 6432
7026 7667 9655
5th Prize Rs.100/-
1813 3016 3742 4198 5749 6911 8164
9020 9062 9547
6th Prize Rs.50/-
0004 1769 2961 4603 5895 7557 8897
0316 1810 3009 4639 5990 7634 9088
0343 2047 3239 4668 6083 7647 9307
0368 2083 3370 4845 6223 7864 9395
0540 2100 3376 4923 6393 7892 9464
0665 2219 3379 4974 6480 7898 9544
0688 2232 3390 4986 6633 7941 9574
0816 2349 3438 5379 6877 7989 9613
0867 2417 3757 5405 6967 8194 9637
1119 2424 3803 5417 7007 8219 9714
1283 2573 4019 5420 7201 8352
1445 2661 4233 5428 7203 8408
1451 2744 4373 5455 7336 8585
1618 2810 4435 5753 7353 8742
1726 2868 4474 5772 7476 8761

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:24/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 762136
2nd Prize Rs.7000/- 79525
3rd Prize Rs.3500/-
20483 22320 25620 27689 58150
70861 89042 94064 97095 97755
4th Prize Rs.200/-
0399 3257 3706 4304 6663 6968 9079
9286 9657 9751
5th Prize Rs.100/-
0651 2399 2738 3047 3406 4508 5768
5868 7796 7952
6th Prize Rs.50/-
0093 2188 3297 5089 6395 7996 9350
0133 2226 3315 5129 6416 8062 9473
0183 2285 3502 5293 6818 8130 9579
0341 2298 3506 5310 6836 8135 9589
0401 2303 4050 5402 7037 8282 9644
0458 2330 4062 5417 7116 8604 9753
0500 2367 4365 5426 7152 8605 9801
0605 2459 4373 5448 7170 8725 9898
0797 2519 4398 5460 7173 8791 9988
1154 2573 4567 5576 7212 9041 9996
1155 3014 4706 5881 7548 9137
1363 3055 4811 5963 7616 9190
1610 3151 4812 6055 7721 9199
1867 3181 5074 6130 7802 9268
1888 3209 5084 6168 7819 9302

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 583682
2nd Prize Rs.7000/- 08180
3rd Prize Rs.3500/-
04329 07409 32767 58407 59627
60103 61094 76359 87906 92248
4th Prize Rs.200/-
1569 1701 1868 2652 3092 4076 6569
7359 7923 9205
5th Prize Rs.100/-
1188 2406 2910 3477 4342 5475 6620
7104 7961 8748
6th Prize Rs.50/-
0197 1681 2489 4293 5544 7264 9178
0327 1682 2574 4557 5676 7547 9192
0826 1695 2616 4567 5688 7550 9232
0870 1742 2718 4711 5962 7600 9271
0989 1847 2949 4712 6142 7664 9486
1005 2022 3058 4821 6160 7867 9502
1073 2036 3163 4940 6422 7933 9669
1202 2045 3378 5014 6428 7964 9764
1207 2101 3665 5064 6437 8049 9883
1239 2116 3795 5067 6469 8188 9918
1276 2140 3847 5104 6500 8196
1281 2159 3956 5117 7050 8334
1421 2285 3960 5200 7087 8454
1568 2290 4181 5400 7143 8493
1677 2302 4194 5424 7185 8997

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:24/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 829311
2nd Prize Rs.7000/- 83668
3rd Prize Rs.3500/-
17719 43227 55221 57412 57732
63556 71764 71998 79876 98779
4th Prize Rs.200/-
0506 0890 3601 4737 5310 5759 5951
7015 7043 7070
5th Prize Rs.100/-
0088 1889 2260 2643 4015 4920 6699
7121 7434 9391
6th Prize Rs.50/-
0126 1863 3476 5011 6552 7904 9209
0144 1913 3560 5062 6553 7928 9222
0188 2206 3615 5068 6632 7969 9284
0203 2262 3647 5399 6712 8028 9416
0219 2263 3817 5626 7125 8187 9514
0235 2309 3880 5647 7163 8317 9675
0390 2362 4011 5669 7310 8331 9686
0421 2373 4110 5690 7374 8514 9698
0483 2515 4114 5745 7386 8605 9788
0646 2572 4343 5773 7392 8771 9912
1033 2868 4377 5979 7499 9030
1235 2872 4454 6054 7504 9057
1723 3110 4502 6233 7705 9068
1762 3355 4511 6297 7826 9096
1858 3358 4543 6433 7873 9195

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 948188
2nd Prize Rs.7000/- 28381
3rd Prize Rs.3500/-
27804 33676 37052 37077 37830
67119 79462 83470 91967 92063
4th Prize Rs.200/-
0249 1684 2425 2990 3365 5214 5733
6208 7332 8509
5th Prize Rs.100/-
0056 3411 3526 5212 5587 8212 8376
8724 9760 9849
6th Prize Rs.50/-
0145 1671 2881 4430 6349 7582 9153
0236 1743 2887 4518 6433 7683 9245
0272 1810 2962 4700 6580 7904 9246
0287 1917 3161 5018 6596 8195 9288
0424 2081 3327 5022 6630 8306 9317
0453 2100 3392 5027 6768 8429 9333
0631 2145 3396 5092 6773 8545 9469
0685 2148 3456 5137 7006 8582 9498
0765 2186 3553 5285 7073 8597 9657
0811 2195 3588 5480 7096 8712 9775
0913 2407 3640 5551 7211 8837
1226 2438 3771 5755 7300 8920
1289 2572 4053 5966 7323 8940
1565 2714 4324 6186 7326 8966
1656 2804 4427 6339 7547 8998

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:24/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 156300
2nd Prize Rs.7000/- 34459
3rd Prize Rs.3500/-
03623 12336 12758 26285 39692
46022 62818 80528 83622 98971
4th Prize Rs.200/-
1021 1809 3493 4267 5458 6473 6764
7255 7824 9278
5th Prize Rs.100/-
0889 2824 3137 3154 6072 6235 6392
6436 9930 9946
6th Prize Rs.50/-
0051 2105 3595 4866 6717 8235 9496
0565 2135 3643 4877 6794 8384 9515
0630 2387 3745 5317 7145 8603 9576
0723 2437 3826 5705 7297 8611 9656
0853 2463 3845 5766 7366 8701 9674
1072 2469 3976 6044 7487 8843 9780
1074 2501 4079 6045 7516 8853 9786
1300 2516 4209 6116 7555 8867 9799
1331 2752 4404 6119 7820 8871 9809
1516 2807 4449 6360 7848 9131 9829
1557 2828 4651 6427 7890 9155
1580 3034 4708 6441 7998 9257
1707 3148 4714 6590 8004 9309
1714 3383 4798 6620 8061 9430
2019 3398 4848 6703 8166 9438

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 768633
2nd Prize Rs.7000/- 57924
3rd Prize Rs.3500/-
05157 11875 40059 50035 55143
72568 81544 86051 86562 97053
4th Prize Rs.200/-
0764 3974 4942 5838 6407 6770 6987
7057 9015 9476
5th Prize Rs.100/-
0821 2792 3346 3639 6046 7440 7599
7784 7794 7902
6th Prize Rs.50/-
0025 1315 2850 4483 5634 6872 8580
0051 1397 2914 4564 5663 7154 8711
0123 1446 2964 4638 5690 7200 8765
0244 1493 2975 4647 5707 7808 8774
0402 1710 3156 4780 5731 7919 8814
0484 1842 3266 4801 5919 8051 8912
0552 1949 3281 4813 5966 8163 9226
0819 1977 3422 4842 6044 8237 9442
0825 1980 3658 5070 6169 8242 9743
0863 2075 3973 5224 6344 8269 9861
0984 2267 4042 5343 6408 8329
1067 2372 4063 5361 6561 8338
1101 2378 4292 5419 6757 8346
1139 2531 4322 5521 6795 8413
1143 2662 4435 5537 6805 8574

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:24/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 638818
2nd Prize Rs.7000/- 51317
3rd Prize Rs.3500/-
16337 27573 49352 51767 62581
73168 73798 84241 95424 95881
4th Prize Rs.200/-
0149 2566 2639 2677 7291 8516 8728
8807 8808 8966
5th Prize Rs.100/-
0390 1383 1995 2925 6748 6831 7207
7383 8171 9222
6th Prize Rs.50/-
0123 1569 2817 4792 6497 7508 8864
0182 1589 2934 4831 6558 7591 8968
0300 1759 3057 4925 6587 7687 8998
0461 1812 3139 4927 6588 8157 9369
0496 1858 3285 4973 6604 8197 9590
0612 1966 3364 5109 6723 8214 9659
0657 2178 3388 5628 6768 8251 9798
0971 2301 3422 5656 6799 8377 9829
1019 2311 3455 5823 6951 8378 9832
1088 2413 3740 5870 6985 8441 9834
1229 2636 3821 6028 7066 8487
1249 2658 4281 6077 7125 8560
1424 2768 4400 6363 7146 8646
1433 2773 4611 6421 7180 8661
1443 2799 4740 6489 7365 8707

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 672796
2nd Prize Rs.7000/- 37312
3rd Prize Rs.3500/-
15970 26466 37592 48825 59793
61467 72290 83381 83670 94545
4th Prize Rs.200/-
0801 2020 2372 3147 3435 6826 6922
7652 7677 8901
5th Prize Rs.100/-
0463 0931 1592 2140 4643 5305 5461
6333 7038 7845
6th Prize Rs.50/-
0023 1738 3267 4112 5296 7407 9163
0036 1909 3344 4114 5326 7437 9169
0110 2227 3352 4191 5487 7450 9318
0149 2304 3404 4209 5595 7653 9426
0223 2377 3465 4226 5602 7816 9440
0290 2414 3469 4350 5814 7955 9445
0514 2441 3570 4359 5829 8084 9585
0633 2565 3571 4479 5899 8111 9671
0760 2759 3675 4494 5997 8127 9814
0829 2789 3683 4847 6308 8158 9958
1241 2791 3826 4864 6703 8300
1348 2797 3948 4875 6894 8365
1562 2875 4072 5171 7277 8435
1563 3089 4085 5244 7336 8559
1620 3199 4102 5267 7357 8781



## ఎసిబి వలలో ఆర్థికశాఖ సెక్షన్ ఆఫీసర్

### రూ.40వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక శాఖలో పనిచేస్తున్న ఓ సెక్షన్ ఆఫీసర్ లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు . వివరాలిలా ఉన్నాయి. రాష్ట్ర సచివాలయంలోశుక్రవారం ఎసిబి దాడులు కలకలం సృష్టించాయి.. సచివాలయంలోని బస్‌షెల్టర్ వద్ద నాటకీయంగా ఆర్థికశాఖ సెక్షన్ ఆఫీసర్ లంచం తీసుకుంటూ ఎసిబి కళ్లకు చిక్కారు. విదేశీ విద్యోన్నత నిధులు మంజూరుకు సంబంధించిన ఫైలు విషయంలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఒంటెద్దు నాగభూషణరెడ్డి రూ.40వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కర్నూలు పట్టణం బలాజీనగర్‌కు చెందిన మహమ్మద్ నదీమ్ హుస్సేన్ కుమారుడు అజంతుల్లా షరీఫ్‌కు విదేశీ విద్య స్కాలర్‌షిప్ మొత్తం విడుదలకు సంబంధించిన ఫైల్‌ను ప్రాసెస్ చేయటానికి గానూ నాగభూషణరెడ్డి లంచం తీసుకుంటూ ఉండగా, ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఈమేరకు కేసు నమోదుచేశారు.

## భక్తులకు 26న కోటి దీపోత్సవ ఆహ్వానాలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 24, ప్రభాతవార్త' :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో 26న కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవం నిర్వహించనున్నామని, ఈ దీపోత్సవం సాయంత్రం నుండి అమ్మవారి ప్రధానా లయం, ఉపాలయాలు, ఘాట్‌రోడ్డు, కనకదుర్గా నగర్ ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంగణముల్లో అత్యంత వైభవంగా కోటి దీపోత్సవ, 27న సోమవారం ఉదయం ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ నిర్వహించబడు తుందని, భక్తకోటి ఈ దీపోత్సవంలో పాల్గొన వలసినదిగా ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో ఇంద్ర కీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో కార్తీక సోమవారం సహస్ర మృతిక లింగాలతో ఏకలింగం చేసి ఏకరూపితమైన సహస్ర లింగాలకు చేసి ధూప, దీప నివేదనలు అందించారు.

# సమన్యాయం చేసిన వ్యక్తి జగన్

## సంక్షేమ పథకాల ఆలోచన అనిర్వచనీయం పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

**పాలకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త** పేద, ధనిక నిరుపేద, బడుగు, బలహీన వర్గాల వారికి సమన్యాయం చేసిన వ్యక్తి వైస్ జగన్మోహన రెడ్డి అని , సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత చూపి, పార్టీలకు అతీతంంగా సమన్యాయం చేసిన వ్యక్తిగా కీర్తి గడించారని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పాలకొండ సామాజికి సాధికారిత యాత్రల భాగంగా స్థానిక దుర్గ గుడి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం స్థానిక ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి అధ్యక్షతన జరిగింది. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు ఎంతో మంది ప్రజలకు నచ్చాయని, అందుకే ప్రతి కార్యక్రమంలో ప్రజలు పట్ట కడుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గ్గాల వారికి, నిరుపేతలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ఎంతో మందికి నేరుగా మధ్యవర్తిత్వలేకుండా ప్రభుత్వ ఫళాలు అందేలా చూసారన్నారు. స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ఇటువంటి ముఖ్యమంత్రి మరలా రారని. ప్రజలు, పేద ప్రజలకోసం ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి వారి అభివృద్ధికి పాటుపడిన సిఎం ఒక్కరే జగన్ అని



సభలో మాట్లాడుతున్న సీదిరి అప్పలరాజు

అభిభాషించారు. పలువురు నాయకులు వైసిపి అభివృద్ధి కోసం పాటు పడ్డారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి వస్తే ప్రజలు మరింత అభివృద్ధిబాటన పడతారన్నారు. కార్యక్రమంలో టిటిడి చైర్మన్, రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి గొట్టేటి మాధవి, పార్వతీపురం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్, ఎంఎల్సి పి.సురేష్‌బాబు, రాజాం ఎంఎల్ఎ కంబాల జోగులు, సాంఘిక సంక్షేమం తరుపున ఎం.నాగార్జున, జిసిసి చైర్మన్ భోభాస్వాతిరాణి, డిసిఎంఎస్ చైర్మన్ గొండు క్రిష్ణమూర్తి, స్థానిక నాయకులు ఎంపిపి బొమ్మాళి భాను, వైస్ ఎంపిపిలు కనపాక సూర్య ప్రకాష్, వాకముడి అనిల్, పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధరావు, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, మంగళవాపురం వైసిపి నాయకులు బంకి లక్ష్మణమూర్తి, సర్పంచ్ గోగుల, పాలకొండ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సుమారు 200 మంది కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీగా మంగళవాపురం నుండి పాలకొండ వరకు నిర్వహించారు. జైజగన్, జైజై జగన్ అంటూ నినదాలు చేస్తూ పాలకొండను మారుమ్రోగించారు. అనంతరం మంగళాపురంలో నూతనంగా నిర్మాణం చేసిన రైతు భరోసా కేంద్రాని న్ని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్సి విక్రాంత్, ఎంఎల్ఎలు కళావతి, జోగులు ప్రారంభించారు.

## నరేంద్ర బెయిల్ విషయం కోర్టు విచారణలో ఉండగానే అరెస్టు కోసం పోలీసుల వెంపర్లాట ఎందుకో?

**- మీడియా సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజం**

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి నేతలపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, కొందరు పోలీసు అధికారులు విచ్చలవిడిగా బరితెగిస్తున్నారని, అందుకు ప్రధాన కారణం జగన్‌రెడ్డే అని టిడిపి సీనియర్ నేత అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజమెత్తారు. జగన్ తాయిలాలు, బెదిరింపులకు భయపడి కొందరు పోలీసులు చట్టాలను తుంగలో తొక్కుతూ మితిమీరిన స్వామిభక్తితో ప్రవర్తిస్తూ,, సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని మాణిక్యరావు అన్నారు. శుక్రవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి తన స్వార్ధం కోసం పోలీసులను, అధికారులను వాడుకుని వదిలేస్తారనే వాస్తవాన్ని రెచ్చిపోతున్న కొందరు పోలీసు అధికారులు గ్రహించాలన్నారు.. పోలీసుశాఖతో తెలుగుదేశం పార్టీకి, ఆపార్టీ నేతలకు ఎలాంటి రాజకీయ వైరుధ్యాలు లేవన్నారు.. ఎపి పోలీసు శాఖ, దాని అనుబంధ విభాగాల్లోని కొందరు అధికారులు, కొద్దిమంది సిబ్బంది బరితెగించి ఎందుకు వ్యవహరిస్తున్నారన్నదే తమ ప్రశ్న అన్నారు. టిడిపి ప్రభుత్వంలో రౌడీయిజం, ఫ్యాక్షనిజం, గూండాయిజం, సంఘవిద్రోహ శక్తుల కట్టడిలో సమర్ధవంతంగా వ్యవహరించి, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజారక్షణలో దేశస్థాయిలో ప్రశంసలు పొందిన ఎపి పోలీసుశాఖ నేడు ఇలా దిగజారిపోవటానికి కారణం ముమ్మాటికీ జగన్‌రెడ్డే అని పేర్కొన్నారు. తన స్వార్ధం కోసం, తన పనులు చక్కబెట్టుకోవటానికి జగన్‌రెడ్డి పోలీసుల్ని , ఇతర అధికారులను బాగా వాడుకుని తర్వాత విసిరి అవతల పడేస్తారనే వాస్తవాన్ని ఇపుడు రెచ్చిపోయి పనిచేస్తున్న పోలీసులు గుర్తించాలన్నారు. గతంలో డిజిపిగా ఉన్న గౌతమ్ సవాంగ్‌ను చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఎల్వి సుబ్రహ్మణ్యంను, గతంలో సిఐడి బాస్‌గా వెలగబెట్టిన సునీల్‌కుమార్ పరిస్థితి ఇపుడెలా ఉందో ఒక్కసారి ఆలోచించుకోవా లన్నారు.. శాంతి భద్రతలు, ప్రజారక్షణలో విఫలమై, ప్రతిపక్ష నేతలు, ప్రజలపై తప్పుడు కేసులకు సమాధానం చెప్పుకోవటానికి కొందరు పోలీసు అధికారులు చేతులు కట్టుకుని కోర్టుల్లో



కూడ నిలబడ్డారని అన్నారు. పోలీసులు ఆయన అరెస్టు కోసం వెంపర్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది? తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అరెస్టు కోసమని పోలీసులు నేడు పరిధి దాటి వ్యవహరించారని తప్పుబట్టారు. నరేంద్రను అరెస్టు చేయటానికి పోలీసులు ప్రొక్లెయిన్లు తీసుకుని మరీ సంగండెయిరీ ప్రధాన కార్యాలయం వద్ద శుక్రవారం వీరంగం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

## హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్‌పై అంతర్జాతీయ సదస్సు



అంతర్జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ ,రెక్టార్, డాక్టర్ నాగరాజులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు24, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం యుజిసి సహకారంతో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ ' అనే అంశంపై వచ్చేఏడాది మార్చి15,16,17 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు తెలిపారు. ఈమేరకు శుక్రవారం సదస్సు పోస్టర్‌ను వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా, దేశంలోనూ వైద్య రంగంలో విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిని అధ్యయనం చేస్తూ వైద్య, ఆరోగ్య రంగాల్లో పరిశోధన, ఆసుపత్రుల నిర్వహణలో యాజమాన్య పాత్ర, మార్పులు-అవకాశాలుపై సదస్సులో విస్తృతంగా చర్చ జరుగనుందన్నారు.

ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి ప్రముఖవైద్య నిపుణులు, పరిశోధకులు, ఫార్మాసూటికల్ రంగ నిపుణులు, వివిధ కార్పొరేట్ హాస్పటల్స్ నిర్వాహకులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ చుండి ప్రసాద్, డాక్టర్ సాధిఖ్, డాక్టర్ బి. శ్రీధర్ రెడ్డి, జి. డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'అనకొండ' అవినీతి బాగోతం బహిర్గతం

### కోర్టు నోటీసులపై స్పందించే ధైర్యం జగన్‌కు ఉందా?

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు వెనకేసుకున్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మరో రూ.2లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు.. జగన్ తన సహ నిందితులకు లక్షల కోట్లు ప్రభుత్వ సొమ్ము దోచిపెడుతున్న విషయం ఒకొక్కక్కటీ బట్టబయలవుతున్నాయని అన్నారు. కలుగులోంచి ఎలుకలు బయటకొచ్చినట్టు... జగన్‌రెడినడ అవినీతి కార్యక్రమాలు ఒక్కొక్కటీనేడు కోర్టు ఆదేశాలతో బయటకొస్తోందన్నారు. మైకు దొరికితే చాలు.. నీతులు వల్లించే జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల,పెద్దిరెడ్డి, వాసుదేవరెడ్డి సహా 41 మందికి కోర్టు నోటీసులు ఇవ్వటంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. ప్రభుత్వ ప్రకటనలన్నీ ఏకపక్షంగా జగన్‌రెడ్డి పత్రికకు కట్టబెట్టారన్నారు. ప్రభుత్వ పనుల కోసం సిమెంట్ సరఫరాకాంట్రాక్టుల్ని భారతి సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్, పెన్నా సిమెంట్స్‌కు ఇచ్చారన్నారు. 104, 108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతలు, రామాయపట్నం, కాకినాడ పోర్టుల్ని తన అవినీతి కేసుల్లోని అరబిందోకు ఇచ్చారన్నారు.. ఇలా జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ..తీసుకున్న నిర్ణయాలన్నీ క్విడ్ ప్రోక్షో-2లో భాగమేనని హైకోర్టు నోటీసులతో బహిర్గతమైందన్నారు. శుభం పలికే బల్లి..కుడితలో పడి చచ్చినట్టు.. నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు వల్లించే జగన్‌ముఠా నేడు కోర్టు ఆదేశాలతో కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందన్నారు. తన బినామీలకు, తన అవినీతి సహ నిందితులకు ప్రభుత్వ ఆస్తులు ధారాదత్తం చేస్తూ అడ్డంగా దొరికిపోయారన్నారు. జగన్‌రెడ్డి చేసిన పాపాలన్నీ ఇప్పటిఏ బట్టబయలయ్యాయని, త్వరలోనే మిగిలిన నిజాలన్నీ బయటకొచ్చి అటు నుంచి తీహార్ జైలుకు పోవటం తథ్యమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.



మీడియా సమావేశంలో మొహమ్మద్ షరీఫ్, పరసా రత్నం

## ఇటు ప్రజల ఛీత్కారాలు, అటు కోర్టు నోటీసులు జగన్ అండ్ కో బెంబేలు

**- మీడియా సమావేశంలో టిడిపి సీనియర్ నేతలు మొహమ్మద్ షరీఫ్, పరసా రత్నం**

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతం జగన్‌రెడ్డి పరిస్థితి కుడితిలో పడిన ఎలుకలా తయారైందని, ఒకవైపు ప్రజల ఛీత్కారాలు మరోవైపు వెంటాడుతున్న తన అవినీతి కేసులతో సిఎం స్థానంలో ఉండీ భయంభయంగా నిద్రలేని రాత్రుళ్లతో నరకయాతన అనుభవిస్తున్నారని, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసన మండలి మాజీ చైర్మన్ మొహమ్మద్ షరీఫ్, మాజీ మంత్రి పరసా రత్నం పేర్కొన్నారు . శుక్రవారం తెదేపా జాతీయ కార్యాయలంలోమీడియా సమావేశంలో సంయుక్తంగా మాట్లాడారు. జగన్ కేసులకు సంబంధించి తాజాగా వచ్చిన కోర్టు నోటీసులతో జగన్‌రెడ్డి అండ్ కో బెంబేలెత్తుతున్నారని అన్నారు. గతంలోతండ్రి అధికారంతో లక్షల కోట్ల ప్రజల సొమ్మును కొల్లగొట్టిన జగన్‌రరెడ్డి , సిబిఐ, ఈడీ విభాగాల దర్యాప్తులో దోషిగా నిరూపించబడి, 16నెలలు జైలు జీవితం గడిపి బెయిల్‌పై బయటకు వచ్చారన్నారు. తన తప్పుల్ని , అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి తగుదునమ్మా అంటూ ప్రజల్లోకి వచ్చి. ఒక్కచాన్స్ అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు.

నాలుగున్నరేళ్ల పాలనలో తన సహచరులు, గతంలో తనదోపిడీకి సహ కరించిన వారితో కలిసి దాదాపు రూ.2లక్షల కోట్లకు పైగా ప్రజల సొమ్మును కొల్లగొట్టారన్నారు. తెలం గాణ హైకోర్టు తనతోపాటు,తన సహచరులు దోపిడీ భాగస్వాములైన 41 మందికి ఇచ్చిన నోటీ సులపై జగన్‌రెడ్డి నోరు విప్పాలన్నారు.

## వన్యప్రాణుల వేటగాళ్లు హల్చల్!

### నాటు తుపాకులు, కారు స్వాధీనం - ఫారెస్ట్ అధికారుల అదుపులో

### వేటగాళ్లు - నిందితులను తప్పించేందుకు రంగంలో దిగిన ప్రజాప్రతినిధులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 24, ప్రభాతవార్త :** గోకవరం అటవీ ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో వన్యప్రాణుల వేటగాళ్ల హల్చల్ చేశారు. ఎర్రపాలెం గ్రామ సమీపంలో రెండు షూటింగ్ రైఫిల్స్‌తో వన్య ప్రాణులను వేటాడుతున్న ముగ్గురిని ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారి రెండు రెండు షూటింగ్ రైఫిల్స్ తుపాకులతో పాటు నల్లరంగు ఫోర్డ్ ఎండీవర్ ఏపి39 ఎఫ్ డబ్ల్యూ 1 నెంబరు కారుని స్వాధీనం చేసుకుని, గురువారం తెల్లవారుజామున రాజమహేంద్రవరం ప్రాంతీయ అటవీ సంరక్షణ అధికారి కార్యాలయానికి తరలించారు. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న కారులో అడవి పంది లేదా జింక మాంసంను గుర్తి ంచినట్లు సమాచారం. నిందితుల్లో ఒకరు రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌గా పనిచేసు ్తున్న నేషనల్ షూటింగ్ క్రీడాకారుడు ప్రవీణ్, అతని స్నేహితులు సాయి, కరుణాకర్‌లు ఉన్నట్లు సమాచారం. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకూ రాజమహేంద్రవరం ప్రాంతీయ అటవీ సంరక్షణ అధికారి కార్యాలయంలో నిందితులపై కేసు నమోదు కాకుండా అటవీశాఖ అధికారులపై ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు తేవడంతో ఫారెస్ట్ అధికారులు వెనక్కు తగ్గారని తెలుస్తోంది. మీడియాకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఆరు లక్షలకు నిందితులతో బేరసారాలు జరిపినట్లు తెలుస్తోంది. తీవ్రమైన కేసుగా పరిగణించే వన్యప్రాణులను వేట కేసును నామమాత్రపు పూచికత్తుతో వదిలేశారంటూ అటవీశాఖ అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నత స్థాయి అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

# తిరుమల సమాచారం



## రేపు కొండలరాయుడికి కార్తీకదీపోత్సవం -27న పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో పౌర్ణమిఘడియలు పురస్కరించుకుని ఆదివారం తిరుమలలో కార్తీకదీపోత్సవం వేడకగా నిర్వహించనున్నారు. ప్రతి ఏటా తిరుమలలో కార్తీకపౌర్ణమి దీపాలు వెలిగించడం ఆనవాయితీ. సాయంత్రం స్వామివారికి కైంకర్యాలు, నివేదనలు పూర్తయిన తరువాత దీపోత్సవం జరుగుతుంది. సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణంచేస్తూ ఆనందనిలయంలో వేంకటేశ్వరునికి హారతి ఇస్తారు

.ఆ తరువాత గర్భాలయంలో, అఖండం, కుల శేఖరపడి, రాములవారి మేడ, ద్వారపాలకులు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి ఇలా మహద్వారం, స్వామి పుష్కరిణి ఆలయం వెలుపల అంతటా దీపాలు వెలిగిస్తారు. సాయంత్రం జరిగే సహస్ర దీపాలంకరణ సేవ రద్దు చేశారు. 27వతేదీ సోమవారం సాయంత్రం పౌర్ణమిగరుడసేవ వేడుకగా జరిపిస్తారు.

## బాలలు పాఠశాలలో ఉండేలా చూస్తున్నాం

### - బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** 14ఏళ్ళలోపు బాలలు బడిలో ఉండి చదువుకునేలా చూస్తున్నామని,ఇందుకు అన్ని శాఖల అధికారులతో పటిష్టంగా చర్యలు తీసుకుంటున్నామని బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. శుక్రవారం వేకువజామున తిరుమలకు చేరుకుని, శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి అభిషేకసేవలో దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం అందుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## శ్రీనివాసుడి చెంత చక్రతీర్థముక్కోటి పూజలు



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని సప్తగిరుల్లో చక్రతీర్థంలో శుక్రవారం ఉదయం చక్రతీర్థముక్కోటి వేడుకలు విశేషంగా నిర్వహించారు. కార్తీకమాసంలో ద్వాదశిరోజు చక్రతీర్థముక్కోటి పూజలు జరిపిస్తారు. శుక్రవారం ఉదయం వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి అర్చకులు, పరిచారకులు, భక్తులు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ చక్రత్తాళ్వార్‌కు, నరసింహస్వామికి, ఆంజనేయ స్వామికి విశేష అభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి హారతిఇచ్చారు. అనంతరం భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు. శేషగిరుల్లోని 60వేలకోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైన చక్రతీర్థంలో భక్తులు పుణ్యస్నానాలాచరించారు. ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## వేకువజామున ఉగ్రశ్రీనివాసమూర్తి కటాక్షం - కైశిక ద్వాదశిన వేడుకగా ఉత్సవం



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో కైశికద్వాదశి పర్వదినాన శుక్రవారం వేకువజామున 4.45 గంటలకు శ్రీదేవిభూదేవిసమేత ఉగ్రశ్రీనివాస మూర్తి భక్తులకు కటాక్షించారు. ప్రతి ఏటా కైశిక ద్వాదశిన మాత్రమే సూర్యోదయానికి ముందు ఉగ్రశ్రీనివాసమూర్తి ఉత్సవర్లు ఆలయంలోపల సన్నిధి నుండి వెలుపలకు వచ్చి భక్తులను అనుగ్రహించారు. అనంతరం కైశికద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తి అమ్మవార్లు ఊరేగింపు అనంతరం ఉదయం 6గంటల నుండి 7.30గంటల వరకు బంగారువాకిలిలో వేంచేపుచేసి అర్చకులు పురాణపఠనంతో కైశికద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథమ్, బోర్డు సభ్యులు సుబ్బరాజు, యానాదయ్య, సౌరభ్‌బోరా, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా తులసీదామోదర పూజ

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో ద్వాదశిపర్వదినాన శుక్రవారం సాయంత్రం తిరుమలలోని వసంతమండపంలో తులసీదామోదర పూజ శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు సాయంత్రం 3గంటల నుండి 4.30గంటలవరకు నిర్వహించారు. అంతకుముందు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులను వసంత మండపానికి వేంచేపుచేశారు. ఎదురుగా తులసి, ఉసిరి వృక్షాలను కొలువుదీర్చారు. పురాణ పండితు రామకృష్ణశేషసాయి తులసీదామోదర పూజ విశిష్టతను తెలిపారు. కార్తీకమాసంలో ఈ పూజ చేయడం వల్ల పితృదేవతలు విష్ణు సాన్నిధ్యాన్ని చేరుతారని, కోటి జన్మల పుణ్యం లభిస్తుందని చెప్పారు. అనంతరం విష్ణుపూజా సంకల్పం,బ్రహ్మాది దేవతలకు ఆరాధన చేశారు. పండితులు కృష్ణఅష్టోత్తర శతనామావళిని పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం
నిట్ నం. 294/TO/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 23.11.2023
కృష్ణా జిల్లాలో రెవిన్యూ గ్రాంట్ క్రింద లిఫ్టుకు RCC స్ట్రక్చర్ నిర్మాణం 1 పనికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 30.11.2023 ఆపైన. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ నం: 9866062101.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PRI డివిజన్, మచిలీపట్నం.
DIPR.No. 11764/CL/Advt/1/1/2022-23 తేది: 24.11.2023

వార్త

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.

-రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

# కాటేస్తున్న కాలుష్యం!

కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో, ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా పాలకులు కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనలు, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారిన పడి మంచానికి పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల్లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది. ముఖ్యంగా దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. మొన్న దీపావళి పండుగ సందర్భంగా విధించిన నిబంధనలను కొందరు పాటించకపోవడం, ఇష్టానుసారంగా దీపావళి మందులు కాల్చడంతో పరిస్థితి అదుపు తప్పింది. ఫలితంగా పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఢిల్లీలోనే కాదు దేశంలోని అనేక నగరాల్లో కాలుష్య పరిస్థితి ప్రమాదకరస్థాయికి చేరుకుంటున్నదని వార్తలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా, ముంబాయి నగరాలతోపాటు దక్షిణాది బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయునాణ్యత క్షీణిస్తుంది. ఢిల్లీకి పొరుగునున్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ఆరుమెట్రో నగరాలు ముంబయి, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, ఢిల్లీలలో జరిపిన సర్వేల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, నీటి,గాలి,నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయు కాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పోట్లు పొడుస్తుందన్న విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు వెల్లడయింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం, ఒక క్రమపద్ధతి, ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటున్నా మరొకపక్క ఈ వలసలతో అవి ఎక్కడికక్కడే పెరిగిపోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకాలేదు. 2019లో భారత్‌లో ఎంపిక చేసిన 102 నగరాల్లో ధూళికణాల ముప్పును 20 నుండి30 శాతం మేర తగ్గించడానికి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం ఆరంభించారు. ఆ తర్వాత క్రమేపీ మరో 30 నగరాలకు విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మకణాలను నలభై శాతం దాకా నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయల వరకు వెచ్చించినా పరిస్థితుల్లో పెద్దగా మార్పురావడం లేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి, తదితర రాష్ట్రాల్లో నిబంధనలను ఏమీపట్టించుకోవడం లేదు. అంతర్జాతీయంగా ముఖ్యంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. కాలుష్యాలకు మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కారుమోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టించింది. అడవుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించిన పొగను వదులుతున్న వాహనాల సంఖ్య కోట్లల్లోనే ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలు విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అన్ని కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్‌ఆక్సైడ్, దుమ్ముధూళి పెరుగుతున్నది. పెట్రోలు, డీజిల్‌లో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. ఈ కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. మొత్తం మీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. గతంలో ఒక విశ్వవిద్యాలయం పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాల కంటే భారత్ అట్టడుగునున్నట్లు వెల్లడయింది. భారత్‌లో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది. ప్రత్యేకించి భావితరం బాలికల బతుకు దీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు బయటపడింది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ, పక్షవాతానికి, ఊపిరితిత్తులకు, కేన్సర్‌కు మూలమవుతుందనే విషయాన్ని ఆ పరిశోధనలో బయటపడింది. ప్రజల ఆరోగ్యంపైతీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించడమే కాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.



వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.

సామ్ లెవన్‌సన్



అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.

జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### రేషన్ బియ్యం ఇబ్బందులు

ఆహార భద్రత కార్డులలో చాలాసంవత్సరాల నుంచి అందులో మరణించిన కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డుల్లో తొలగించకపోవడంవల్ల ప్రతినెల అదనంగా బియ్యం పంపిణీ జరుగుతుంది. దీనికి అడ్డుకట్టవేయడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆహారభద్రత కార్డులు ఉన్నవారందరు చౌక ధరలకు దుకాణాల్లో వేలిముద్రలు వేసి ఈ-కేవైసీ చేయించుకోవాలని చెప్పడంతో ప్రజలందరూ రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. కొన్నిచోట్ల కుటుంబ సభ్యుల వేలిముద్రలు సరిగా పడడం లేదు. కొన్ని సాంకేతికసమస్యలవల్ల సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి. అలాగే ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని లేకపోతే రేషన్ కార్డుల్లోపేరు ఉండదని,తద్వారా బియ్యం రావనే ప్రచారం జరుగుతుండడంతో ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు. ఆధార్‌కార్డుల అప్డేట్ కోసం జనాలు మీ-సేవ కేంద్రాలకు వెళ్తున్నారు. దీన్ని అదనుగా చేసుకొని మీ-సేవ నిర్వాహకులు కొంతమంది నిర్ణీత రుసుము కంటే ఎక్కువ డబ్బులను వసూలు చేస్తున్నారు.

-కొలిపాక శ్రావణ్, కొండాపూర్

### ఆకలి కేకలు

గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023 నివేదిక ప్రకారం దేశంలో ఆకలి కేకలు పెరిగిపోయాయి. 125 దేశాల ఆకలి సూచిలో భారతదేశం 111వస్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఆకలి సూచి ప్రకారం మూడేళ్ల క్రితం 96వ ర్యాంకులో ఉన్న భారత్ మరుసటి యేడాది అది 101కి, ఆ తర్వాతి యేడాది 107కి,తాజాగా 111వ స్థానానికి పరిమితమైనది. పోషకాహార లేమి, శారీరక ఎదుగుదల లోపాలు, శిశుమరణాలు ప్రాతిపదికగా సూచిలో ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది. వంద పాయింట్లు స్కేలులో జీరో అంటే అసలు ఆకలి బాధలు లేకపోవడం. వంద అంటే అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి. ఈ స్కేలులో భారత్ 28.7 స్కోరు సాధించింది.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### చట్టాల్లో మార్పు తేవాలి

అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లిన నేరస్తులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తేవారు సాక్షులను బెదిరించడం, డబ్బులను బాగా ఖర్చుపెట్టి తీర్పుని తమకు అనుకూలంగా వచ్చేలాచేసుకోవడం, ప్రభుత్వాధినేతల అండదండలతో కేసుల నుంచి పూర్తిగా విముక్తి పొందడం వంటి పనులు చేయవచ్చు. అందుకని ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడం కాకుండా వారు ఏ నేరం చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి.

-జి.రమేష్, హైదరాబాద్

### డబ్బులున్న వారిదే గెలుపు

డబ్బులున్న ధనవంతులేరాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతిపనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు. అధికారంలోకి రాగలుగుతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండడం లేదు. ఎంతో మంది ఏకమయినా ఎన్నిపార్టీలు పోటీచేస్తున్నా గెలుపు వారినే వరిస్తోంది. ఉప ఎన్నికల్లో కూడా వీరిని ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమే లేదని తమని ఎవరూ కదిలించలేరని కొన్ని దశాబ్దాల పాటు అధికారం మాదేనని మంత్రులుగా మేమే ఉంటామని చెప్పుకుంటున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికీ అలాంటి పరిస్థితే రాక మానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించక వదలరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### యువతను మార్చాలి

అతిచిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణజ్ఞానం కోల్పోయిచెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకుపుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటియువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం. ఏదిఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈఅత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు.

-బి.మధుపాళి, నంద్యాలజిల్లా

### ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి

తెలుగురాష్ట్రాల్లో పండుగలసందర్భంగా పట్నం నుంచి పల్లెలకు, నగరాలకు సొంతుళ్లకు విద్యార్థులు, సామాన్య జనం వెళ్తున్నారు. అందులో భాగంగా టిఎస్, ఎపిఎస్ ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే ఆర్టీసీ కంటే ఎక్కువ మొత్తంలో ప్రయాణ ఛార్జీలను ప్రైవేట్ దారులు దండుకుంటున్నారు. దీనికి కారణం సరిపడా బస్సులుఏర్పాటు చేయకపోవడమని భావించాలి. దీనిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాల రవాణాశాఖ కట్టడి చేయాలి. వీలైనన్ని ఎక్కువ బస్సులు తిప్పాలి.

-ఎన్.రాము, యాదాద్రిజిల్లా

# ప్రజాస్వామ్యాన్ని వెక్కిరిస్తున్న మేనిఫెస్టోలు!

**మేనిఫెస్టో ప్రకటించడమంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని ప్రమాణం చేయడమే. ఇలా కోట్లాది ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత కీలకమైనవి. రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. ఆ ఎన్నికల్లో ఏపార్టీఅయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే మేనిఫెస్టోలకు చట్టబద్ధత, జవాబుదారీతనం ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలనైనా భరించి ఆచరించాలి. అంతేకానీ ముందు,వెనుక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, ఆవేశంతోనో ప్రకటించడం ఆ తర్వాత మాట తప్పడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిది కాదు. అందులోనూ కీలక పదవుల్లో ఉన్ననేతలు అన్ని కోణాల్లో ఆలోచించి, సాధ్యాసాధ్యాలు పరిగణనలోకి తీసుకొని పెదవి విప్పాలి. ప్రధానంగా ఇతర రంగాలేమోకానీ రాజకీయాల్లో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యం పాలవుతున్నదో అర్థమవుతున్నది. ఎన్నికల్లో ఓట్ల కోసం, సీట్లకోసం, అధికారం కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపదమొక్కులు చూస్తుంటే విస్మయం కలుగుతుంది. పదవుల్లో ఉన్నన్ని రోజులు అటువైపు చూడని, ఎండపొడ సోకని కొందరు నేతలు ఎన్నికలు వచ్చేసరికి సూర్యోదయాని కంటే ముందే దండాలు పెడుతూ ప్రచారం ప్రారంభించి సూర్యుడు అస్తమించిన రెండు,మూడు గంటల తర్వాత కానీ ఇంటికి చేరుకోవడం లేదు. నిత్యం ప్రజలను ఎలా ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించదు. అందుకోసం వారు చేయని విన్యాసాలు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే చలికాలంలో కూడా చెమటలు పట్టే శ్రమే చేస్తున్నారు. గతంలో ప్రచారం చేసిన ఆనాటి నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము , తమపార్టీ ఆగ్రామానికి, ఆ నియోజకవర్గానికి, రాష్ట్రానికి చేసిన సేవలు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారి వేషభాషల్లో, వ్యవహార శైలిలో ఎంతో హుందాతనం ఉండేది. విమర్శలు, ప్రతివిమర్శలు అన్నీ నిర్మాణాత్మకంగా, సిద్ధాంతపరంగా ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. కొందరు డప్పులు, బాజా బజంత్రీలు రకరకాల వేషగాళ్లను చుట్టూపెట్టుకుంటూ ఊరేగింపుగా వెళ్తున్నారు. మధ్యమధ్యలో ఆగి మంగళహారతులు తీసుకుంటారు. రోడ్లపక్కన ఉన్న చిరుహోటళ్లలో తామే తినుబండారాలు తయారు చేస్తారు. మరికొందరు చీపురు పట్టుకొని ఊడుస్తారు. చెప్పులు కుడుతున్నారు. హెయిర్ కట్టింగ్ షాపుకు వెళ్లి క్రాప్ చేస్తున్నట్లు గడ్డం చేయడం లాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలు దిగి ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. ఈ విన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించుకోవాలనే ఆలోచన ఆశతో ఈ కళలు ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉపన్యాసాల్లో చివరకు అగ్రనేతలు కూడా తాము ఇంతవరకు చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల కంటే ప్రత్యర్థులపై విమర్శలు, వ్యక్తిగత దూషణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పత్రికల్లో రాయలేని, వినలేని భాషను కూడా ప్రయోగిస్తున్నారు. అలాంటి భాష వాడినప్పుడు సభలో చప్పట్లు మోగవచ్చు. ఎందుకు కొడుతున్నారో, ఎవరికి ప్రోద్బలంతో కొడుతున్నారో ఆ సమావేశాలు పరిశీలించి చూస్తే వేదికమీద ఉన్నవారి సంకేతాలకు అనుగుణంగా ఈ చప్పట్లు మోగుతున్నాయనేది తెలియనివారు ఉండరు. ఇదంతా ఒకఎత్తు అయితే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక మిథ్యగా మారిపోతున్నాయి. పోటీలుపడి వరాల జల్లు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవేకావు అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారు. పోని గతఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏమేరకు పట్టించుకున్నారు? వాటిలో ఎన్ని అమలు చేశారు? అమలు కాకపోతే ఎందుకు చేయలేకపోయారు? అనే ప్రశ్నలకు సమాధానం సంగతి దేవుడెరుగు. కనీస ప్రస్తావన కూడా చేయరు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అన్ని పార్టీల్లోనూ ఈ సంప్రదాయం ఎన్నికలకు ఎన్నికలకు పెరిగిపోతున్నది. తాజాగా ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో ప్రధానంగా తెలంగాణలో ప్రధాన పార్టీలు మూడు ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను పరిశీలిస్తే విస్మయం కలుగుతుంది. అవి పూర్తిచేయడానికి ఎన్నేళ్లు పడుతుంది? ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి? నిపుణుల అంచనాలకే అందడంలేదు. ప్రజలు కూడా అలవాటుపడిపోయారు. ఎన్నికల వాగ్దానాలపై ప్రజల్లో నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఇవి అయ్యేవా? పోయేవా? ఏదో ఓట్లకోసం చెబుతున్నారని ప్రజలుకూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అంతెందుకు పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? తెలుగు రాష్ట్రాల్లో విభజన సందర్భంగా పార్లమెంటులో ఇచ్చిన హామీలు దాదాపు దశాబ్దం కాలం గడుస్తున్నా నేటికీ కొన్ని అమలుకు నోచుకోలేదంటే ఇక మేనిఫెస్టోల గురించి ఎవరు పట్టించుకుంటారు. అలా ప్రకటించిన అన్ని వాగ్దానాలు పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పడం లేదు. అనుకూలమైనవి, చేయగలిగిన వాటిలో కొన్నింటిని మాత్రమే కొంత వరకే చేస్తున్నారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంచనాలు పూర్తిచేయాలంటే డబ్బు ఎంత అవుతుంది?ఎలా ఎక్కడి నుంచి సేకరిస్తారు? పర్యవేక్షణకు అవసరమైన మేరకు సిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి వెళ్లడంలేదు. అసలు ఆచరణలో సాధ్యాసాధ్యాల జోలికి వెళ్లడంలేదు. పోనిమిగులు బడ్జెట్ అంటే అదీ లేదు. ఇప్పటికే లక్షలాది కోట్ల రూపాయలు అప్పు చేశారు. వేలాది కోట్ల రూపాయలు వడ్డీరూపంలోనే చెల్లిస్తున్నారు. 'పిట్టను కొట్టాపొయ్యిలో పెట్టా'న్నట్లుగా ఉంది ఆర్థిక పరిస్థితి. అప్పులు సేకరించడానికి కార్పొరేషన్లు అంటూ రకరకాల మార్గాలను నిత్యం అన్వేషణ చేస్తుంటారు. ప్రజాసొమ్ముకు కాపలాదారులమనే విషయాన్ని విస్మరించి ఇష్టానుసారంగా వెచ్చించడంతో ఆర్థిక పరిస్థితి దిగజారిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. అప్పులు పుట్టని పరిస్థితివస్తే మిగిలింది పన్నులే. ఇప్పటికే అటు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వేసిన పన్నులతో పెరిగిన ధరలు సామాన్యుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ఈ హామీలన్నింటిని పూర్తి చేయాలంటే పన్నులు పెంచక తప్పదు. అప్పులు చేసినా, పన్నులు పెంచినా ఎన్ని వంకలు తిరిగినా కావడి ఇంటికి పోక తప్పదు అన్నట్టు ఈ భారం అంతా ప్రజలపై పడకతప్పదు. ఏ వస్తువు ధర ఎంత పెరిగినా డబ్బు ఎలా ఖర్చుపెట్టాలో తెలియని నల్లధనస్వాములకు ఇబ్బంది ఏమీలేదు కానీ రెక్కాడితే డొక్కాడని బడుగు జీవులు, మధ్య తరగతి ప్రజల పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించాలి. పన్నులు వేయక, అప్పులు దొరకని పరిస్థితులు ఏర్పడితే ఈవాగ్దానాలను అమలు చేయలేరనేది వాస్తవం. ఎన్నో పథకాలు నిధుల కొరత కారణంగా ఏళ్లతరబడి నత్తనడక నడుస్తున్న విషయం ప్రత్యక్షంగానే చూస్తున్నాం. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లక్షలాది బడుగు,బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారం అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ఆదాయాన్నిదృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగానే అడుగులువేయాలి. ఈ ఆర్థిక సూత్రాన్ని విస్మరించి అధోగతిపాలైన రాజులగూర్చి విన్నాం, సంస్థలను చూశాం, చూస్తున్నాం. ఇటీవల పొరుగునున్న శ్రీలంక పరిస్థితిని తిలకించాం. రెండు దశాబ్దాల క్రితంవరకు వారికి ఆర్థిక సమస్యలు లేవు. దశాబ్దాల తరబడి నడిచిన ఎల్‌టిటిఇ సమస్య ఆ దేశపు ఆర్థికవ్యవస్థపై అంతగా ప్రభావం చూపలేకపోయింది. ఎగుమతులు, పర్యాటకం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునేవారు. కానీ రాజపక్స కుటుంబం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయాన్ని పట్టించుకోకుండా ఆలోచనారహితంగా నిర్ణయాలు, ప్రకృతి వ్యవసాయంపేరుతో ఒక్కసారి కూడా ముందువెనుక ఆలోచించకుండా రసాయనిక ఎరువులు,క్రిమిసంహారక మందులను నిషేధించడంతో దిగుబడులు తగ్గి ఎగుమతులు పడిపోయి రాబడి దిగజారిపోవడం లాంటి కారణాలతో ఆర్థికవ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. ఆ దేశ ప్రజలు ఎంతటి ఇబ్బందులపాలైనారో తెలియందికాదు. ఇక ఆ సంగతి అలా ఉంచితే మేనిఫెస్టోలకు ఎలాంటి చట్టభద్రత, జవా బుదారీతనం లేకపోవడం కూడా ఇష్టానుసారంగా హామీలు పొందుపరుస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చి తీరాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటుచట్టంలో కానీ లేకపోవడంవల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. మేనిఫెస్టో ప్రకటించడ మంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని ప్రమాణం చేయడమే. ఇలా కోట్లాది ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధా నంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్న మైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత కీలకమైనవి. రాజ కీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. ఆ ఎన్నికల్లో ఏపార్టీఅయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే మేనిఫెస్టోలకు చట్టబద్ధత, జవాబుదారీతనం ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ●

ఒక్క మాట

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం


ఎస్.కిష్టయ్య

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. కానీ ఈ మధ్యకాలంలో ఎక్కడపడితే అక్కడ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవిస్తుంది. పాదచారులు,గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు,వరదలు, భూకంపాలు, ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్నిప్రమాదం సమయంలో ప్రతిక్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగలిగితే ఎక్కువ నష్టం కలుగకుండా నివారించవచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుద్ఘాతం, ఎండవేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కనపెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండాకాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్ద పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్టవచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడుకంగారు, అయోమయానికి గురికాకుండా ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆస్పత్రులు, హోటళ్లు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాల చుట్టూ, ముందుభాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాల ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ల తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించడానికి మరో స్టెయిర్‌కేసు సమకూర్చుకోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, ఆస్పత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంటగ్యాస్ కనెక్షన్లు,వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయోగించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన్ దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం, వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయబడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. అగ్నిప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలి. అగ్నిప్రమాదం జరిగినప్పుడు కంగారుపడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. గందరగోళానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి. ●

# చట్టాల అమలు ద్వారానే మహిళలకు భద్రత!

ఐ.ప్రసాదరావు

ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది మహిళలుఅనగా 403 కోట్లు పైబడి (మొత్తం ప్రపంచ జనాభాలో 49.5శాతం) ఉన్న నేటి తరుణంలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియా ఖండాల్లో బాలికలు మహిళలు తీవ్రమైన శారీరక, మానసిక, గృహహింసలకు లోనవుతూ జీవితాలు జీవచ్ఛవంలా గడుపుతూ ఉండటంపట్ల అందరం దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. మహిళలను దైవసమానంగా చూసే మనదేశంలో కూడా ప్రతి 16 నిమిషాలకు ఒక మహిళ అత్యాచారానికి గురవుతున్నట్లు గణాంకాలుచెబుతున్నాయి. భారతదేశంలో రోజుకు సగటున 77మానభంగాలు (రేప్స్) జరుగుతున్నాయి. 2022లో మొత్తం మహిళలకు సంబంధించి నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ (యన్.సి.డబ్ల్యూ)కు అందిన ఫిర్యాదులు 31వేలు. వీటిలో ప్రత్యేకించి గృహహింసకు సంబంధించిన కేసులు 6,100. వీటిలో 55శాతం బాధితులు ఉత్తరప్రదేశ్ మహిళలవి. పది శాతం ఢిల్లీ, ఐదు శాతం మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు సమాచారం. ప్రపంచంలో ఎక్కువగా గృహహింసకు గురవుతున్న మహిళలు అమెరికా దేశంలోని 'ఓక్లహోమా' రాష్ట్రానికి చెందిన వారు. 2023తాజా సమాచారం ప్రకారం 40.7శాతం గృహహింస బారినపడినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక మనదేశంలో 2022లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం 6,900 గృహహింస కేసులు నమోదు అయినట్లు తెలిపారు. మహిళా భద్రతలో డెన్మార్క్ మొదటిస్థానంలో ఉండగా,భారతదేశం మహిళా రక్షణ సూచిలో 22స్థానంలో ఉండుట గమనార్హం. జెండర్ ఈక్వాలిటీలో భారత్ 126వ స్థానంలో ఉండుట శోచనీయం. ప్రపంచవ్యాప్తంగా మహిళల పరిస్థితిని 'యూరో స్టాట్' సర్వే కొన్ని విషయాలు బహిర్గతం చేశారు. ప్రతి ముగ్గురు మహిళల్లో ఒక ఫిజికల్ సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారు అని. ప్రతి 20 మందిలో ఒకరు మానభంగానికి గురవుతున్నట్లు, ప్రతి ఐదుగురిలో తన భాగస్వామితో వేధింపులకు గురవుతున్నారు అని, ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు శారీరక హింసకు గురవుతున్నారు అని దాదాపు 55 శాతం మహిళలు సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఐదుగురిలో ఒకరిని 'వెంబడించడం (స్టాకింగ్) చేయడం జరుగుతుంది అని తెలిపారు. అంగవైకల్యం కలవారు,లెస్బియన్లు, ట్రాన్స్‌జెండర్ మహిళలు మరింత ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారు అనిపేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా లింగ వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు అంటే చులకన భావం. తక్కువగా చూస్తూ అనేకరకాలుగా అవమానాలు, దోపిడీ చేస్తూ పురుషాధిక్యత ప్రదర్శిస్తూ, నేటికీ అనేక దేశాల్లో పిల్లలు కనేయంత్రంగా, మగవాడికి సేవలు అందించే బానిసగా చూడడం మన కళ్లముందే కదలాడుతూ ఉండే సజీవ సాక్ష్యం. ఉద్యోగాలు చేసే మహిళలు, చదువుకున్న మహిళలు, రాజకీయ పదవుల్లో ఉన్న మహిళలు కూడా పురుషుల ఆధిపత్యం నీడనే



ఉంటున్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితిని నుంచి బయటపడినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు. ప్రతి స్త్రీవిద్య నేరవేరాలి. ధైర్యంగాఉండాలి. ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలి. చట్టాలపై అవగాహన ఉండాలి. అప్పుడు మాత్రమే వారికి జరిగే దోపిడీలు,అవమానాలు నుంచి బయటపడి ప్రపంచ పటంలో ప్రముఖపాత్ర పోషించగలరు. మనదేశంలో మహిళా క్రీడాకారిణిలపై జరుగుతున్న వేధింపులు ఇటీవల రెజ్లింగ్ క్రీడాకారిణులు న్యూఢిల్లీలో చేసిన పోరాటం ద్వారా బహిర్గతం అయింది. అయినా పాలకులు తగు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. 52 శాతం మహిళలు మాత్రమే నేటికీ వారికి నచ్చినరీతిలో వివాహాలు జరుగుతున్నాయి. అక్రమ రవాణా కేసుల్లో 71 శాతం మహిళలు, బాలికలే. వీరిలో ప్రతి నలుగురిలో ముగ్గురు అఘాయిత్యాలకు గురవుతున్నారు. గర్భంలో ఉన్నప్పుడే భ్రూణహత్యలు 20 శాతం జరుగుతున్నాయి. అంటే ఎంత దారుణ పరిస్థితులు విస్తరించి ఉన్నాయో అర్థం అవుతుంది. ముఖ్యంగా మూడు రకాలుగా సెక్సువల్, ఫిజికల్, సైకలాజికల్ హింసలకు గురవుతున్నట్లు గుర్తించారు. ఈ రోజుకి 49దేశాల్లో మహిళలు గృహహింస నుంచి రక్షించేందుకు చట్టాలే లేవు అంటే ఎంత పురుషాధిక్యత కొనసాగుతుందో మిలిగిన ప్రపంచం ప్రజానీకం అవగాహన చేసుకొనుట సముచితం. ప్రస్తుత పాలస్తీనా, అఫ్ఘానిస్థాన్, ఇరాన్, మహిళల పరిస్థితులు, సిరియాలో శరణార్థుల ఆక్రందనలు తాజా ఉదాహరణలు. 20 ఏళ్లలోపు 120 మిలియన్ల మహిళల్లో పదిలో ఒకటొవంతు సెక్స్, ఇతర లైంగిక చర్యల్లో బలవంతంగా పాల్గొనేటట్లు చేశారు. 30దేశాల్లో 200 మిలియన్ల 5-15 వయస్సు కలిగిన బాలికల జ్ఞానేంద్రియాలు కత్తిరించబడ్డాయి అని యునిసెఫ్ వంటి సంస్థలు చెబుతున్నాయి. ఎంత ఘోరం. ప్రపంచవ్యాప్తంగా చిన్నతనంలోనే వివాహాలు చేయడం వల్ల ప్రతి యేటా 22వేల మంది జీవితాలు ఛిద్రం అవుతున్నాయి. దక్షిణ ఆసియాలో రెండువేల మంది మరణిస్తున్నారు. పశ్చిమ, మధ్యఆఫ్రికాలో 9600 మంది బాలికలు బలైపోయారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింస నిరోధించే విధంగా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1979,1999, 2008 వివిధ తీర్మానాలు చేసి, మహిళలకు కనీస రక్షణ, హక్కులు కల్పించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే 1981 నుంచి నవంబర్ 25వ తేదీన మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం జరుపుతూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు. ఈ ఆధునీకరణ ప్రపంచంలో అందరూ సమానమే అనే భావన అందరిలోనూ కలగాలి. సాటి మనిషిగా మహిళలను గౌరవించాలి. స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని గ్రహించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ తీసుకోవాలి. వారుచూసే పలు ఇంటర్నెట్ వెబ్‌సైట్‌లు, చేసే స్నేహాలు పరిశీలన చేయాలి. నైతిక విలువలు, కుటుంబ సంబంధాలు తెలపాలి. ప్రభుత్వాలు కూడా మహిళలకు పలుచట్టాలు నిర్భయ, దిశ,దిశయాప్, షీటీం వంటివి ఏర్పాటుచేసి రక్షణ అందిస్తున్నాయి. బాలికల పాఠశాలలుఏర్పాటు చేస్తున్నాయి. మహిళలు కూడా ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలి. చదువు,ఉద్యోగం,ఉపాధి పొందుట ద్వారానే మహిళలు ఈ నవీన కాలంలో సమాజంలో సగౌరవంగా బతుకగలరు అనే భావన వచ్చినప్పుడే మహిళల సాధికారత కలసాకారం అవుతుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అమరావతి వార్త

## 'డయల్ యువర్ కమిషనర్'కు 12 ఫిర్యాదులు



విజయవాడ క్రైం,నవంబరు 24,ప్రభాతవార్త: డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా ఫోన్ ద్వారా ప్రజల నుండి 12 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ట్రాఫిక్,అసాంఘిక శక్తులు,కుటుంబ కలహాలు,ఆర్థిక నేరాలు,స్థలం తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులున్నాయి. వాటిని స్వీకరించిన ఆయన స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో,ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఫిర్యాదుల కమిటీ సభ్యురాలికి సన్మానం

నందిగామ, నవంబరు 24, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా స్పెస్టీ సంక్షేమం అండ్ సాధికారత మహిళా సంక్షేమం ఫిర్యాదుల కమిటీ సభ్యురాలిగా నియామకమైన కురగంటి ప్రవీణను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాట్రా సత్యనారాయణ, జిల్లా టిడిపి లీగల్ సెల్ కార్యదర్శి ఎక్కిరాల హనుమంతరావు, నందిగామ లీగల్ సెల్



ఉపాధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, బార్ సెక్రటరీ పి.ప్రకాష్, సీనియర్ న్యాయవాదులు వావిలి సాంబశివరావు, గంటా నాగేశ్వరరావు తదితర న్యాయవాదులు, నందిగామ ఒకటో వార్డు ఇన్‌చార్జ్ ఇంటిమాల ఆనంద్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నందిగామ, నవంబరు 24, ప్రభాతవార్త: అనాసాగరం గ్రామంలో త్రాగునీరు సమస్య పరిష్కార దిశకు తీసుకెళ్లేందుకే ఈ ఓవర్ ట్యాంక్ నూతన నిర్మాణ పనులు చేపట్టినట్లు డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు పేర్కొన్నారు. రూ.1.13 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంక్‌కు ఎమ్మెల్యే చేతులతో శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్



జగన్మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో నందిగామను అభివృద్ధి పరచినట్లు అలాగే అనాసాగరంలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి 70లక్షలు నిధులతో పైపులైన్లు ప్రత్యేకం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఓపెన్ జిమ్ముతో పాటు నాడు నేడు ద్వారా 80 లక్షలతో పాఠశాల అభివృద్ధి రూ.1.20 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసిన ఘనత వైసిపిదేనన్నారు. గత పాలకుల హయాంలో అనాసాగర అభివృద్ధికి తోడ్పడలేదని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అభివృద్ధి నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి తోడ్పడుతామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మస్తాన్ మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్ పాములపాటి రమేష్, గుడివాడ సాంబశివరావు, కర్రి రవీంద్ర, మంద మరియమ్మ, బాపట్ల సాంబయ్య తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సిపిఐ బృందం పరామర్శ

మైలవరం, నవంబరు 24, ప్రభాతవార్త : మైలవరం మండలం అనంతవరం గ్రామానికి చెందిన కొండపల్లి రాంబాబు రెండవ కుమార్తె జ్యోతిని ఈ సంవత్సరం మే నెలలో విజయవాడ గురునానక్ కాలనీకి చెందిన గజ్జలకొండ మణికంఠతో వివాహము జరిపించగా రెండు నెలల గర్భిణీ అని కూడా చూడకుండా దారుణంగా భర్త అత్త ఆడబిడ్డ, ఆడబిడ్డ మొగుడు కలిసి హత్య చేశారు. కేవలం 5



నెలలలోనే కుమార్తె దారుణంగా హత్య గావించబడటంతో వారి కుటుంబసభ్యులను శుక్రవారం ఉదయం ఎన్‌టిఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్, సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, మహిళా సమైఖ్య ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ దుర్గా కోటేశ్వరరావు, బంక ఝాన్సీ లక్ష్మి విజయవాడ నగర మహిళా సమైక్య అధ్యక్షులు ఓర్పు భారతి, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.రమణమ్మ ఇతరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, జ్యోతి పటాన్ని పుష్పాలంకృతం చేసి నివాళులర్పించినట్లు మైలవరం మండల సిపిఐ ఇన్‌చార్జ్ కార్యదర్శి బుద్దవరపు వెంకట్రావు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బాధిత కుటుంబ సభ్యులతో పాటు సంఘ నాయకులు, తాళ్లూరి శేషగిరిరావు, కొండపల్లి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాబా అతావుల్లా షరీఫ్ 87వ జన్మదినోత్సవం

ఎ కొండూరు, నవంబరు 24, ప్రభాతవార్త : జయహో హజరత్ సూఫీ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా వారి 87వ జన్మదినోత్సవ వేడుకలను ఈ నెల 25 శనివారం ఎన్‌టిఆర్ జిల్లా, ఎ కొండూరు మండలం చీమలపాడు బాబె ఎ బొగ్దాద్ షరీఫ్ ఎఎంటికె దర్బార్ ఘనంగా



నిర్వహిస్తున్నట్లు ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా సూఫీ మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా శుక్రవారం మీడియాకు తెలిపారు. జయజయ జయహో.. ఓ మహాత్మా ఓ మహర్షి అంటూ నఖీబుల్ ఔలియా బాబా అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా (ర.అ) వారి భక్తులు కులమతాలకతీతంగా బాబా వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని దర్గా అండ్ దర్బార్‌లో ఈ సందర్భంగా దువా జరిపారు. ఈ నెల 25 శనివారం సాయంత్రం 7 గంటలకు ప్రత్యేక మహాదివ్యాన్న సమరాధన రాత్రి 10 గంటలకు సూఫీ మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ తాజ్ ఖాదరీ బాబా దివ్య మంగళదాయక సందేశం, ఆత్మీయులైన మీ అందరికి ప్రేమపూర్వక స్వాగతం.. సుస్వాగతం అంటూ పీఠాధిపతి పిలుపునిచ్చారు.

## 'క్రాంప్టన్ నుంచి డెకోబాటెన్ సొల్యూషన్స్'

విజయవాడ, నవంబర్ 24, ప్రభాతవార్త : వైవిధ్యభరితమైన లైటింగ్ నైపుణ్యాన్ని అందిస్తూ భారతదేశంలో తన వారసత్వాన్ని కొనసాగిస్తున్న బ్రాండ్ క్రాంప్టన్ గ్రీవ్స్, కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, తన తాజా ఆవిష్కరణ డెకో బాటెన్ లైట్లను ప్రవేశపెట్టింది. కొత్త క్రాంప్టన్ డెకో బాటెన్ లైట్స్ ఫ్యాన్సీ లైటింగ్‌ను అందించడంలో భాగంగా ఇంటి అలంకరణకు ప్రాధాన్యతనిచ్చే వాతావరణాన్ని సృష్టించే స్టైల్, డిజైన్ అత్యుత్తమ కార్యాచరణతో నివాస స్థలానికి చక్కని మెరుగులు దిద్దడానికి సెట్ చేయబడ్డాయని సంస్థ వైస్ ప్రెసిడెంట్ అండ్ బిజినెస్ హెడ్ లైటింగ్ షాలీన్ నాయక్ ప్రకటనలో తెలిపారు.

## కేంద్రప్రభుత్వ ప్రయోజనాలను అర్హులందరికీ అందించటమే 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' లక్ష్యం

### -గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్

అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్రప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలందరికీ అందించటమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్యఉద్దేశ్యమని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరుకు సమీపంలోని లాల్‌పురంలోని ఎఎస్ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల నజీర్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయాల




స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభరి అధికారి పియూష్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు, రాజ్యసభ సభ్యుడు, అయోధ్య రామిరెడ్డి, జడ్పీ చైర్స్‌పర్సన్ హెనీ క్రిస్టినా. జెసి రాజకుమారి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి, జిడిసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గవర్నర్ సందర్శించారు. పంట పొలాల్లో రసాయనాలు వెదజల్లేందుకు ఉపయోగించే అత్యాధునిక డ్రోన్ ప్రదర్శనలను పరిశీలించారు.. వికసిత్ సంకల్ప యాత్ర ఐఈసీ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం గవర్నర్ మాట్లాడారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రజల సంతృప్తిస్థాయిని పెంచే ప్రధాన ఉద్దేశనయంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాపనతంగా అన్ని గ్రామ పంచాయతీలు, నగర పంచాయతీలు , పట్టణ స్థానిక సంస్థల్లో ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించేలా నిర్వహించటం జరుగుతోందన్నారు. అర్హత ఉండి పథకాల ప్రయోజనాలు పొందని వారికి లబ్దిని అందించటం, పథకాల గురించి వివరించటం, యాత్ర సమయంలో గుర్తించిన అర్హులకు పథకాలు అమలుకు నమోదుచేయటం ప్రధాన లక్ష్యాలని తెలిపారు.

## చిరస్మరణీయుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య

గుంటూరు కల్చరల్,నవంబర్ 24,ప్రభాతవార్త : ప్రముఖ,దివంగత స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్వాతంత్రా ్యనికి పూర్వమే 1923లో తెలుగువారి కోసం ఒక వాణిజ్య బ్యాంకు ఉండాలని భావించి ఆంధ్రబ్యాంక్‌ను స్థాపించి తెలుగువారి దక్షతను,కీర్తిని,దశదిశల వ్యాప్తి చేసి





తెలుగువారి హృదయాల్లో చిరస్మరణీయులయ్యారని యూనియన్ బ్యాంక్ విజయవాడ జోనల్ మేనేజర్ ఎం.రవీంద్రబాబు పేర్కొన్నారు.ఆంధ్ర బ్యాంక్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆంధ్ర బ్యాంక్ రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయం గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో పట్టాభి సీతారామయ్యకు ఘనంగా నివాళులర్పిస్తు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న యూనియన్ బ్యాంక్ జోనల్ హెడ్ రవీంద్రబాబు మాట్లాడుతూ కేవలం రూ.1000లతో ప్రారంభించిన ఆంధ్ర బ్యాంక్ 2020కి యూనియన్ బ్యాంక్‌లో విలీనీకరణకు పూర్వం దేశ విదేశాల్లో మూడువేల శాఖలకు విస్తరించి మూడు లక్షల కోట్ల రూపాయల వ్యాపారం నడిపిందని చెప్పారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయం,విద ్య,పారిశ్రామిక,వ్యాపార,రంగాల విస్తరణలో ఆంధ్ర బ్యాంక్ ఆర్ ్థక భాగస్వామ్యం వహించి గణనీయమైన పాత్ర పోషించిందని తెలిపారు.యూనియన్ బ్యాంక్ రీజనల్‌హెడ్ కుందన్‌లాల్ మాట్లాడుతూ బ్యాంకు పురోభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర గణనీయమని వారి సమస్యలు సత్వర పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలియజేశారు.చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంక్ మానస పుత్రిక చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ గ్రామీణ ప్రజలు వ్యవసాయ,పారిశ్రామిక,ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు.సభకు ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కె.హరిబాబు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో విశ్రాంత అధికారులు పి.శ్రీనివాస్,బి.ఎస్.రామారావు,వి.బ్రహ్మానందరెడ్డి,నీలమణి పాటిల్,శ్రీనివాస్ శాస్త్రి,బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ అధ్యక్షులు బివివి కొండలరావు,చైర్మన్ ఎంబి శంకరరావు,జిల్లా సంఘ నాయకులు వై కోటేశ్వరరావు,ఎన్ గణేష్,ఎంపి పుల్లయ్య,వై.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



లాల్‌పురం వద్ద ఎఎస్ఆర్ కన్వెన్షనప్‌లో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

## గంగమ్మతల్లి దేవాలయంలో'డేగల' పూజలు

గుంటూరు,నవంబర్ 24,ప్రభాతవార్త : పాతగుంటూరు యాదవుల బజార్‌లోని గంగమ్మతల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన జీవధ్వజ మరియు నవగ్రహ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్.ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలందరికీ జీవధ్వజ మరియు నవగ్రహ విగ్రహ ప్రతిష్టా అనుగ్రహం కలిగి అష్టఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.రానున్న ఎన్నికల్లో ప్రజల ప్రభుత్వమైన



తెలుగుదేశం పార్టీ అధికారం లోనికి రావాలని ఆ గంగమ్మ తల్లిని వేసుకున్నట్లు పేర్కొన్నారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యడ్ల నాగమల్లేశ్వరరావు,బండి శివ,చావాలి గోపి,తాడివాక సుబ్బారావు,కొండెపు శేఖర్,స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శారదా నికేతనంలో ఘనంగా ఏకోత్తర శతవేడుకలు

గుంటూరు కల్చరల్,నవంబర్ 24,ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేటలోని శ్రీ శారదానికేతనం విద్యాసంస్థలు స్థాపించి నూట ఒక్క సంవత్సరాలు ముగించుకొని 102వ సంవత్సరంలోనికి అడుగిడిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సంఘ సంస్కర్త ఉన్నవ లక్ష్మీనారాయణ,ఆయన ధర్మపతి ్న గుంటూరు ఝాన్సీగా పేరుపొందిన ఉన్నవ లక్ష్మీబాయమ్మ స్త్రీ జనోద్ధరణ కోసం శ్రీ శారదా నికేతనాన్ని 1922 నవంబర్ 22న స్థాపించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ జి.శ్రీనివాసరావు సభకు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా గోలి లక్ష్మయ్య డిఎస్ీ ్ప,ఇంటెలిజెన్స్,డాక్టర్ కె.వి.శ్రీరంగనాయకి రిటైర్డు ప్రిన్సిపాల్



శ్రీశారదానికేతనం ఓరియంటల్ కళాశాల,డాక్టర్ ఎస్.అరుణకుమారి డివిఈవో,పావులూరి బాలమ్మ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్,శ్రీరామడుగు వెంకటేశ్వర శర్మ,రిటైర్డ్ తెలుగు లెక్చరర్,తుర్లపాటి రాధాకృష్ణమూర్తి ప్రముఖ రంగస్థల నటుడు,మున్నకు పెద్దలు విచే ్చశారు.విద్యార్థులకు విద ్య యొక్క ప్రాముఖ్యతను తెలిపి విద్యతోపాటు కళలు కూడా ముఖ్యమని,సంస్కృతి-సంస్కారములు జీవనాడిగా బ్రతకాలని విద్యార్థులు జీవన మూల్యాలను కలిగి ఉండాలని సందేశం ఇచ్చారు.అనంతరం ఏకోత్తర శత (101)వార్షికోత్సవ సందర్భంగా ఉన్నవ లక్ష్మీబాయమ్మ జీవిత సాఫల్య పురస్కారం 2023సంవత్సరానికి గాను తిరుప్పావై అమృతవర్షిణి డాక్టర్ కె.వి.శ్రీరంగనాయకి విద్యాసంస్థల తరుపున కరస్పాండెంట్,జి.శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు ప్రధనం చేయడం జరిగింది.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.కోటిరత్నం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.ఉషాకుమారి,ఎలిమెంటరీ ప్రధానోపాధ్యాయిని ఉషారాణి, ఇండ స్ట్రియల్ హెచ్ఎం లక్ష్మీ,ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాధ్యంకాని హామీలతో మోసం చేస్తున్న పార్టీలు

గుంటూరు కల్చరల్,నవంబర్ 24,ప్రభాతవార్త : గెలిస్తే చందమామను భువికి దించుతా అనేలా పార్టీలు అధికారం కోసం ఎడాపెడా గుప్పిస్తున్న హామీలు అమలుకు సాధ్యంకావని,ఈ తరహా హామీలతో ఓటర్లను మోసం చేస్తున్నట్లేనని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో మేధావులు,విశ్లేషకులు విమర్శించారు."ఆచరణకు సాధ్యంకాని హామీలతోపార్టీలు" అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు.అర్థశాస్త్ర అధ్యాపకులు సిహెచ్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న 5రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో గెలుపొందడానికి కాంగ్రెస్,బిజెపి.బిఆర్ఎస్ లాంటి పార్టీలు ఇస్తున్న అలవికాని ఉచిత హామీలు,వేలకోట్ల ఖర్చయ్యే సంక్షేమ పథకాలు ఆచరణ సాధ్యంకాని విషయమన్నారు.విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ ఏ విధంగా చూసినా తెలంగాణా ఆదాయం రెండులక్షల కోట్లు దాటడం లేదని,అధికారంలోకి వచ్చే పార్టీల వాగ్దానాలు అమలుచేస్తే బడ్జెట్ 3,52,000కోట్లకు పెరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ,బిజెపి, అన్ని రాష్ట్రాల్లో ఇస్తున్న గ్యారంటీలకు అంతూపొంతూ లేకుండా పోతుందన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త సింగరయ్య,వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.

## అడిషనల్ ఎస్పీ కోటేశ్వరరావు, పాల్‌మనోహర్‌లకు విన్నర్స్ టైటిల్

గుంటూరు స్పోర్ట్ ్స,నవంబర్ 23,ప్రభాతవార్త : నర్సాపురంలోని ఆఫీసర్స్ క్లబ్ టెన్నిస్‌కోర్టుల్లో జరిగిన కోవలి రామ్‌నాయుడు ఆలిండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీల్లో గుంటూరు అడిషనల్ ఎస్పీ(ఏఆర్) కె.కోటేశ్వరరావు,పాల్ మనోహర్ జట్టు నగేష్ అండ్ బిశ్వజిత్ రాయ్ జట్టుపై 7-6,11-9 స్కోర్‌తో గెలుపొంది విన్నర్సు టైటిల్‌ను సాధించారు.జాతీయ పోటిల్లో గెలుపొందిన కె.కోటేశ్వరరావు పాల్ మనోహర్ జట్టును గుంటూరు ఎస్పీ ఆరీఫ్ హాఫిజ ,ఎస్పీ (పిటిఓ),డిజిపి ఆఫీస్ శివారెడ్డి లు అభినందించారు.

## పూజితకు స్టేట్ ఎస్‌జిఎఫ్ టెన్నిస్ రన్నర్సు టైటిల్



గుంటూరు స్పోర్ట్ ్స,నవంబర్ 23,ప్రభాతవార్త : స్థానిక ఎన్టీఆర్ స్టేడియానికి చెందిన వై.పూజిత కాకినాడలోని డిఎస్ఎ స్టేడియంలో జరిగిన 67వ ఏపి స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో రన్నర్సు టైటిల ్స్‌ను సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు ఎన్టీఆర్ స్టేడియం టెన్నిస్ కోచ్ జివిఎస్ ప్రసాద్ తెలిపారు.పూజిత స్ా ్థనిక నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు.రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో రన్నర్సు టైటిల్‌ను సాధించినందుకు గాను రేమాండ్స్ షోరూం అధినేత టి.అరుణ్‌కుమార్,ఎల్‌పిఎస్ ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ సురేష్,ఎస్‌జిఎఫ్,కార్యదర్శి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు అభినందించారు.

## ఘనంగా యుబిఐ 105 వ్యవస్థాపక దినోత్సవం

విజయవాడ, నవంబర్ 24, ప్రభాతవార్త : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) రూ.19.80 లక్షల కోట్లతో గ్లోబల్ బిజినెస్ మిక్స్‌తో 5వ అతిపెద్ద పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ అండ్ నెట్‌వర్త్ పరంగా 4వ అతిపెద్ద బ్యాంక్‌గా 120 మిలియన్ల పైగా కస్టమర్లకు భారతదేశంలోని 75వేల ఉద్యోగులు, 10వేల ఏటిఎమ్‌లు, 8500 పైగా బ్రాంచ్‌లతో సేవలు అందిస్తూ వివిధ ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల అమల్లో రాష్ట్ర



ప్రజల సామాజిక అభ్యున్నతిలో కీలకపాత్ర వహిస్తున్న 'యుబిఐ' జోనల్ ఆఫీసు, రీజనల్ ఆఫీసు విజయవాడ సంయుక్తంగా విజయవాడ, రామవరప్పాడు ఎమ్ కన్వెన్షన్‌లో 105వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు బ్యూరోక్రాట్‌లు, కస్టమర్లు, బ్యాంక్ వివిధ విభాగాల సిబ్బంది కుటుంబాలతో సహా పాల్గొన్నారు. ఆ క్రమంలో మా కస్టమర్లు, శ్రేయోబిలాషులకు కృతజ్ఞతలు తెలియచేసు ్తన్నాము. కార్యక్రమంలో కార్య నిర్వాహకులు ఎం.రవీంద్రబాబు, జిఎం అండ్ జోనల్ హెడ్ విజయవాడ అండ్ ఎస్ఎల్‌బిసి కన్వీనర్ ఆఫ్‌ఏపి మురళి పార్ధసారధి, డిప్యూటీ జోనల్ హెడ్ శారద మూర్తి, డిప్యూటి జోనల్ హెడ్, ఎం శ్రీదర్ విజయవాడ రీజనల్ హెడ్ పాల్గొన్నారు.

# రెట్టించిన ఉత్సాహంతో 'యువగళం'

## జగన్ ఓటమి ఖాయం :టిడిపి జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి

చిలకలూరిపేట,నవంబర్24,ప్రభాతవార్త: యువగళం పాదయాత్ర విజయవంతానికి నేతలంతా కృషిచేయాలని,రెట్టించిన ఉత్సాహంతో యవత పనిచేస్తే జగన్ ఓటమి ఖాయమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, టిడిపి జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉమ్మడి గోదావరి జిల్లా పార్టీ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం సునామీలో వైకాపా ప్రభుత్వం కొట్టుకుపోవడం




ఖాయమన్నారు. చంద్రబాబును అక్రమకేసులుపెట్టి అరెస్ట్‌చేసినరోజే జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును 54రోజులు జైల్లో పెట్టారని, హైకోర్టు ఆధారాలు ఎక్కడా అని ప్రశ్నిస్తే బిక్కమోహం వేశారని దీనితో జగన్ కుట్రలన్నీ ప్రజలకు అర్ధమయ్యాయి అని ప్రత్తిపాటి తెలిపారు. యువగళం పాదయాత్ర 3జిల్లాల అధ్యక్షుల సమక్షంలో పున:ప్రారంభం అవుతుందన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాలు వివరించడం, ఓటరు జాబితా రూపకల్పనలో అప్రమత్తంగా ఉండి అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవడంపై గురించి సమావేశంలో ప్రత్తిపాటి నాయకులతో చర్చించారు. అధికారపార్టీ ఓటర్ల చేర్పులు, తొలగింపులలలో భారీగా దుర్వినియోగానికి పాల్పడుతుందని ప్రత్తిపాటి ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్‌తో జగన్ తన చేతగానితనంతో ఎపి పేరుకూడా చెప్పుకోవడానికి సిగ్గుపడే పరిస్దితి తెచ్చుకున్నారన్నారు. ఆపార్టీ నాయకులే తమ భవిష్యత్ ఏంటని ఆందోళనలో ఉన్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. డ్వాక్రా డబ్బులు కూడా వాడేసుకోని మహిళలను అభద్రతా భావంలోకి జగన్ నెట్టివేశారని అన్నారు. మీ బిడ్డనంటూ జగన్ చెప్పుకునే ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనారిటిలు కూడా జగన్‌రెడ్డిని నమ్మే పరిస్దితి లేదన్నారు. ఈ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాలలో నిరాశ,నిస్పృహలు నెలకోన్నాయన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, చంద్రబాబును అరెస్ట్‌చేసినా, యువగళానికి అడ్డంకులు సృష్టించినా, దొంగకేసులు పెట్టినా టిడిపి కార్యకర్తలను వేదించినా, ఈ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

## పేదల కడుపు నింపుతున్న అన్నక్యాంటీన్లు



చిలకలూరిపేట,నవంబర్24,ప్రభాతవార్త: ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గడియారస్దంభం వద్ద నిర్వహిస్తున్న అన్నక్యాంటిన్లు పట్టణంలో పేదల, కార్మికుల కడుపు నింపుతున్నాయి. శుక్రవారం కళామందిర్ సెంటర్‌లో అన్నక్యాంటిన్ ద్వారా 650మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో దుబాయి సుభాని, అత్తర్‌మీర్జా,తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితర టిడిపి నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా తమ సేవలు అందించారు.

## డాక్టర్ 'ముప్పాళ్ల 'కు ఇండిడ్యూవల్ ఎక్సలెన్సీ అవార్డు




చిలకలూరిపేట,నవంబర్24,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన జానకి నర్సింగ్‌హోం అధినేత డాక్టర్ ముప్పాళ్ల హనుమంతరావు ఇండిడ్యువల్ ఎక్సలెన్సి అవార్డును అందుకున్నారు.శుక్రవారం మంగళగిరి పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డ్‌ను ఆయనకు ఆయన ఆల్‌ఇండియా ఐఎంఏ అధ్యక్షుల చేతులమీదుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు అందచేశారు. డాక్టర్ ముప్పాళ్ల హనుమంతరావు హస్పటల్ బోర్డ్ ఆఫ్ ఇండియా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అదేవిధంగా వైద్యులకు ఎదురయ్యే అనేక సమస్యలు పరిష్కరించడంలో డాక్టర్ ముప్పాళ్ల విశేష కృషి చేశారు. ఈ నేపథ్యంలో ఈ అవార్డును తీసుకోవడం పట్ల పలువురు వైద్యులు, పట్టణ ప్రముఖులు డాక్టర్ ముప్పాళ్లను అభినందించారు.

## ఓబుల్‌రెడ్డికి ఘననివాళి



చిలకలూరిపేట,నవంబర్24,ప్రభాతవార్త: పట్టణంలోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో స్కూల్ మాజీ డైరక్టర్ రంగారెడ్డి 9వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పేర్ని వీరనారాయణ మాట్లాడుతూ సుధీర్ఘకాలం సేవలు అందించిన ఓబుల్‌రెడ్డిగారి రంగారెడ్డి చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. అనంతరం ధనలక్ష్మి గ్రూఫ్ ఆఫ్ ఇండస్ట్రిస్ డైరక్టర్ యం లింగయ్య చౌదరి రంగారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ భాషా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయలు పాల్గొని రంగారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## జాతీయ రహదారి ప్రమాదాలపై ఇకనైనా కళ్లు తెరవండి : అధికారులకు మాదాసు వినతి

చిలకలూరిపేట,నవంబర్24,ప్రభాతవార్త: పట్టణంలో తరచూ జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు నివారించడంలో అధికార యంత్రాంగం విఫలమైందని న్యాయవాది, టెన్‌పాయింట్ ఫార్ములా కన్వీనర్ మాదాసు భానుప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని జాతీయరహదారిని కమిటి సభ్యులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో




సిగ్నల్ లైట్లకు జిల్లా కలెక్టర్ తదితర అధికారుల అనుమతి ఉన్నప్పటికి, ఎంపి స్వయంగా తాను సిగ్నల్ లైట్లుకు యంపి ఫండ్ ఇస్తానని చెప్పినప్పటకి జాప్యం చేయడంలో అధికార యంత్రాంగం అంతరంగం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. గురువారం గొర్రెల మండి వద్ద జరిగిన రోడ్ ప్రమాదం తనను కలిచివేసిందని, ప్రజలు జాతీయ రహదారిపై పిట్టల్లాగా రాలిపోతున్నా అధికారులకు కనికరం లేదా, వారికి భాద్యతలు లేవా ఆయన అని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సిగ్నల్ లైట్ల గురించి అధికారులు ఒక ప్రెస్‌మీట్ పెట్టి మీడియా ద్వారా ప్రజలకు తెలియపరచడంలో కూడా ముందుకు రావడంలేదని, జాతీయ రహదారిపై ఫ్లెక్సీలు వేస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోరు అని ఆయన అధికారులను ప్రశ్నించారు. జాతీయ రహదారిపై లారీలు, పెద్ద పెద్ద ట్రక్‌లు గంటల తరబడి ఆపివేయడం జాతీయ రహదారిపై ప్రమాదాలకు కారణం కాదా అని భానుప్రసాద్ ప్రశ్నించారు. తక్షణమే అధికార యంత్రాంగం కళ్లు తెరిచి వారి భాద్యతను నిర్వర్తించాలని ఆయన కోరారు. అనంతరం జాతీయ రహదారిపై సిగ్నల్ లైట్లు పెట్టుకోవడానికి ఉన్నతాధికారులు ఇచ్చిన అనుమతి పత్రాలను మీడియాకు అందించారు. ఇప్పటివరకు టెన్‌పాయింట్ ఫార్ములాలో కొన్ని అంశాలను అమలు పరిచినందుకు అధికార యంత్రాంగానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం పల్నాడుజిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి మురికిపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మండల 'జనసేన' ఉపాధ్యక్షుని గా శరత్



నాదెండ్ల,నవంబర్24,ప్రభాతవార్త: జనసేన పార్టీ నాదెండ్ల మండల ఉపాధ్యక్షుడిగా మండలానికి చెందిన దడదాసుల శరత్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ శుక్రవారం అందించారు. తన నియామకానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు గాదె వేంకటేశ్వం రావుకు, నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్‌కు శరత్ ధన్యవాదాలు తెలిపి, మండలంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం : టిడిపి

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : రాష్ట్రంలో అభివృద్ధిని పూర్తిగా అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, ఆ పార్టీకిప్రజలు తగిన గుణపాఠం చెప్పుతారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోనికాకతీయనగర్‌లో బాబు షురేటి-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పార్టీ మేనిఫెస్ట్‌ను వివరించారు. అదే విధంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. వారు ఏంచేసారో ప్రజలకు జవాబు చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో టిడిపి గతంలో చేసిన అభివృద్ధిని



ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాలు మురికి కూపాలుగా మారాయన్నారు. రాబోయే ఎన్నికలలో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని, చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి చేసుకునేందుకు అన్ని వర్గాలు వారుసహకారం అందించాలని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన టిడిపి నాయకులు

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : దెందులూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను శుక్రవారం స్దానికనియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర కడియాల లలిత్ ఆధ్వర్యంలో కలిసారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియాల మాట్లాడుతూ మాజీఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసామని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుండి సంపూర్ణంగా మద్దతు లభిస్తుందని, రాబోయే ఎన్నికలు టిడిపి విజయానికి అనుకూలంగా ఉంటాయని ఆయన తెలిపారు. అదే విధంగా పార్టీ ఆధినేత చంద్రబాబునాయుడుజైలు నుండి బైటకు రావటం, ఆయనకు న్యాయస్దానం బెయిల్ మంజూరు చేయటం పార్టీ శ్రేణులలో మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.నరసరావుపేటతో పాటు పల్నాడు జిల్లాలో టిడిపి అన్ని నియోజకవర్గలలో విజయం సాధిస్తుందని



ఈ సందర్భంగా డాక్టర్ కడియాల లలిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాసరయ్య, కొల్లి వెంకటేశ్వర్లు, సునీల్, వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : పట్టణంలోని తిలక్ స్కూల్‌లో శుక్రవారం పల్నాడు జిల్లా వినియోగదారుల సంఘం ఏంజెల్‌ఫైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ఆధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణమాట్లాడుతూ విద్యార్ధులు విద్యార్ది దశ నుండే వినియోగదారుల చట్టంపై అవగాహన కల్గి ఉండాలని సూచించారు. వస్తువు కొనే సమయంలో బిల్ తీసుకోవాలన్నారు. నష్టం జరిగితే కొత్త వస్తువును, నష్ట పరిహారం వినియోగదారుల కోర్టు నుండి పొందే వీలు ఉంటుందనితెలిపారు. తయారుదారుని అడ్రస్, లైసెన్స్ లేని కొని మోసపోవద్దని తెలిపారు. గ్యాస డెలవరీ సమయంలో 15కిలో మీటర్ల లోపు ఎటువంటి డెలవరీ చార్జెస్ చెల్లించాల్సిన అవసరం లేదని వారు వివరించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ షేక్ షముల్లా తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పాఠశాలలో స్టాక్ రూంను వారు పరిశీలించారు.

## పల్నాడు జిల్లాలోని 28మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలోని 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు పార్టీ నాయకులు కాసా రాంబాబు, మధు, షేక్ హుస్సేన్, సత్యనారాయణ రాజు, వైదన వెంకట్, అంజిరెడ్డి, ఉప్పలపాటి రంగయ్య, సైదా తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు వారు డిఆర్‌వో వినాయకంకు వినతిపత్రం అందించారు. వర్షభావంతో దెబ్బతిన్న ఆహార పంటలకు రూ.50నుండి రూ.75లు ఎకరాకు అందిం చాలన్నారు. ఖరీఫ్‌లో తీసుకున్న అన్ని రకాల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయాలని కోరారు. గ్రామీణ




ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలని తెలిపారు. పంటల భీమ పథకాలను రైతులకు వర్తింప చేసి నష్ట పరిహారం చెల్లించాలన్నారు. వర్షాలకు సాగుకు నీరు లేక ఎత్తిపోతల పథకంతో పంటలు ఎండిపోయిరైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం పెద్ద మనుస్సుతో స్పందించాలని సిపిఐ నాయకులు కోరారు.

## క్షయవ్యాధి నివారణపై సమీక్ష

నరసరావుపేట టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త : క్షయ ప్రోగ్రామ్ పై స్దానికంగా శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.పల్నాడు జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో టీబీ ఆఫీసర్ డాక్టర్ మురళికృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. టీబీ రోగులకు మందులు, ఫుడ్ బిస్కెట్స్ సకాలంలో అందించాలని ఆయన ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా అడల్ట్ బిసిజి వాక్సీనేషన్ గురించి తెలిపారు. ఫీల్డ్ సిబ్బందికి సూచనలు చేసారు. ఇతర వివరాలను సిబ్బంది నుండి డాక్టర్ మురళీకృష్ణ తెలుసుకున్నారు.కార్యక్రమంలో కో-అర్డినేటర్ రాజా రమేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## జనసేన పార్టీలో చేరిన న్యాయవాదులు

నకరికల్లు, నవంబర్ 24 ప్రభాతవార్త : జనసేన పార్టీలో శుక్రవారం న్యాయవాదులు చేరారు. వివరాలను పార్టీ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానిస్దానిక కార్యాలయంలో తెలిపారు. పార్టీ ఆధినేత పవన్ కళ్యాణ్ ఆశయసాధనకు ముందుకు వచ్చిన వారిని ఆహ్వానించటం జరిగిందన్నారు.న్యాయవాదులు ఎం ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో యువకులు బి రామకృష్ణ, దార్ల బుజ్జి బాబు, గెరా రవిగాంధీ, మధు, వెంకటేశ్వర్లు తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నట్లు సయ్యద్ జిలాని తెలిపారు. అదే విధంగా పార్టీ విజయానికి వారు కృషి చేస్తారని, యువత రాజకీయాలలోకి రావాలని తమ అభిమతమన్నారు. రాష్ట్రంలో జనసేన రాబోయే ఎన్నికలలో విజయం సాధిస్తుందని ఇన్‌ఛార్జి సయ్యద్ జిలాని తెలిపారు.




## చింతపల్లిలోని 278 పోలింగ్ బూత్‌ను యథావిధిగా కొనసాగించాలి

కారంపూడి, నవంబరు 24 ప్రభాతవార్త: కారంపూడి మండలంలోని చింతపల్లి గ్రామంలోని పోలింగ్ బూత్ 278ను యథావిధిగా కొనసాగించాలని మండల తెదేపా నాయకులు, చింతపల్లిఎస్సీ కాలనీ వాసులు శుక్రవారం డిప్యూటీ తహశీల్దారు కీర్తి స్రవంతికి వినతిపత్రం అందజేశారు. 278 బూత్ గతంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉండేది. దానిని ప్రస్తుతం మండల ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు తరలించారు. దానివల్ల ఓటర్లకు అసౌకరయం కలుగుతుందన్నారు. కావున పోలింగ్ బూత్ మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని యథావిధిగా పోలింగ్ బూత్‌ను కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, తండా మస్తాన్ జానీ, బేతపూడి వెంకటేశ్వర్లు, యూనిట్ ఇన్‌ఛార్జి తాళ్లపోగు చంటి, మాజీ ఎంపీటీసీ పాలేపోగు యల్లమంద, పాలెపోగు ముత్తయ్య, పేరుపోగు సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా నుంచి టీడీపీలోకి చేరిక

వినుకొండ,నవంబర్24,ప్రభాతవార్త: శావల్యాపురం మండలం మతుకుపల్లి గ్రామంలో అధికార పార్టీ వైకాపాకి చెందిన 20 కుటుంబాలు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెదేపా కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం



కల్పించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టపడి పని చేసే ప్రతి నాయకుడు, కార్యకర్తకు తెదేపా అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించడంతో పాటు పదవులు ఇచ్చి ఎదుగుదలకు తోట్పడుతుందన్నారు. పార్టీలోకి చేరిన వారిలో బైలాడుగు అశ్వర్ధ నారాయణ, బైలాడుగు హనుమంతరావు, యలగాల పేరయ్య, ఉగ్గం రాఘవయ్య, దొడ్డ వెంకట్రావు, తోట మధు, బైలాడుగు నాగరాజు, తోట రామారావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ ఎంపిపి యరమాసు కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు గడిపూడి విశ్వనాధం, చింతా గంగయ్య, బొల్లా పేరయ్య, గోరంట్ల హనుమంతరావు, ఏడుకొండలు, వీరమస్తాన్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## నన్నపనేని సుధ ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షా స్వాములకు సద్ది

వినుకొండ,నవంబర్24,ప్రభాతవార్త: మార్కాపురం రోడ్డులోని అయ్యప్పస్వామి ఆలయంలో దీక్షా స్వాములకు వైకాపా నాయకులు నన్నపనేని సుధ,లతీష్‌రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో సద్ది ఏర్పాటు



చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కఠినమైన నియమ,నిష్టలతో కొనసాగే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైందన్నారు. మాల ధరించిన స్వాములకు అయ్యప్పస్వామి ఆశీసులు మెండుగా ఉండాలని కోరుకున్నారు. వినుకొండ ప్రాంత ప్రజలతో తమకెంతో అనుబంధం ఉందని గుర్తు చేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక వైకాపా నాయకులు, సుధ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 'రాష్ట్ర ప్రభుత్వ సామాజిక పెన్షన్లు పెంచాలి'

వినుకొండ,నవంబర్24,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పెన్షన్లదారులకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 2750ను రూ. 6వేలుకు పెంచాలని, వికలాంగులకు రూ. 7వేలుగా పెంచి ఇవ్వాలని సామాజిక పెన్షన్‌దారుల సంక్షేమ సంఘం, సిపిఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక శివయ్య భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరల భారం మూలంగా ప్రస్తుతం అందిస్తున్న పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. ఈ మేరకు పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు సిద్ధమౌతున్నట్లు తీర్మానాలు చేశారు.



## ఆరోగ్యో బీమాపై 'క్లాప్ మిత్రా'లకు అవగాహన

నూజెండ్ల,నవంబర్24,ప్రభాతవార్త: ఐటిసి సెర్ఫ్ ఆధ్వర్యంలో క్లాప్ మిత్రలకు ఆరోగ్య భీమాపై అవగాహన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరభద్రాచారి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్




భారత్ పేద అణగారిన గ్రామీణ కుటుంబాలకు, పట్టణ కార్మిక కుటుంబాలకు, గుర్తించిన వృత్తి వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందిస్తుందని తెలిపారు. ఐటిసి సెర్ఫ్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి రోజు చెత్త సేకరణ విధిగా నిర్వహించాలన్నారు. మురుగునీరు కుంటలు లేకుండా చేసి ప్రజల ఆరోగ్యాలకు రక్షణగా నిలవాలని తెలిపారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి రవికుమార్, మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో నిబద్ధత కలిగిన జగన్ : ఎంపీపీ

యడ్లపాడు, నవంబర్ 24, ప్రభాతవార్త : సంక్షేమమే అభివృద్ధి అని నిరూపించిన సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌మోహనరెడ్డిఅని, విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులతో మేలు చేసిన ప్రజానేతకు ప్రతి ఒక్కరూ బ్రహ్మరధం పలకాలని హామీలు అమలులో సీఎం నిబద్ధత కలిగిన నాయకుడని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. యడ్లపాడు సచివాలయం రెండులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో అమె పాల్గొని ప్రసంగించారు. తొలుత సచివాలయ వద్ద సంక్షేమ అభివృద్ధి వివరాలతో కూడిన బోర్డులను ప్రజాప్రతినిధులతో కలసి అవిష్కరించారు. తదుపరి కార్యాలయం ప్రాంగణంలో పార్టీ పతాకావిష్కరణ నిర్వహించారు. గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతును రాజుగా చేసిన రైతు బాంధవుడికి జేజేలు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఘంటా శంకర్, జెడ్పీటీసీ ఎమ్ వాసు, ఎంపీటీసీ కె అరుణ్‌కుమార్, కన్వీనర్ అర్ చింతారావు, కె నాగమల్లేశ్వరరావు, కె సుబ్బారావు, సిహెచ్ శ్రీధర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలి : సిఐ అశోక్‌బాబు

యడ్లపాడు, నవంబర్ 24, ప్రభాతవార్త : నేడు సమాజంలో అనేక రకాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చిలకలూరిపేట రూరల్ సిఐ అశోక్‌బాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామస్తులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఎస్పీ అదేశాలను సారంగా గ్రామాలలో పల్లె నిద్ర కార్యక్రమాలను నిర్వహించుతున్నామని, గ్రామంలోనే పోలీస్ అధికారులు అందరూ ఉండి గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలు ఉంటే వారితో చర్చించి పరిష్కారం చేయటం జరుగుతుందని తెలిపారు. తదుపరి స్దానిక ఎస్సై పి సురేష్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైనా అసంఘీక కార్యక్రమాలు నిర్వహించుతుంటే మీ దృష్టికి వస్తే వెంటనే వందకుగాని లేదా తనకుగాని ఫోన్ ద్వారా తెలియజేస్తే వెంటనే రావటం జరుగుతుందని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, ఎవరూ భయపడవల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై దాసు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వైసీపీ పాలనలో కాపులకు తీవ్ర అన్యాయం

-5శాతం రిజర్వేషన్ తొలగించి తీరని ద్రోహం -కాపు కార్పొరేషన్ నిర్వీర్యం

--వచ్చే ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పాలని కాపుదళం నాయకుల పిలుపు

మంగళగిరి,నవంబర్ 24,ప్రభాతవార్త : కాపులకు ముఖ్యమంత్రి జగన్ తీవ్ర అన్యాయం చేస్తున్నారని మంగళగిరి నియోజకవర్గ టిడిపి కాపుదళం నాయకులు విమర్శించారు.శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెస్సెస్ భవన్‌లో కాపుదళం కన్వీనర్ రంగిశెట్టి నరేంద్ర,రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య,మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షుడు గోవాద దుర్గారావు,తాడేపల్లి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నె కుసుమ విలేకరులతో మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్ళ జగన్ పాలనలో కాపులకు జరిగినంత అన్యాయం గత 40ఏళ్లలో ఎప్పుడూ జరగలేదని విమర్శించారు.టిడిపి ప్రభుత్వం కాపులకు ఐదుశాతం రిజర్వేషన్లను కల్పించగా జగన్ వచ్చి



రావడంతోనే వాటిని రద్దుచేసి కాపుల పట్ల తనకున్న ద్వేషాన్ని బహిరంగంగానే చాటుకున్నారని మండిపడ్డారు.అలాగే రాష్ట్రంలోనే పనిచేస్తున్న కాపు ఉద్యోగులకు ప్రధాన పోస్టులు దక్కనివ్వకుండా ఉద్దేశ్యపూర్వకంగా అణగదొక్కుతూ తమ సామాజికవర్గం వారికే ప్రధాన పోస్టులు కేటాయిస్తున్నారని విమర్శించారు.ఈ ఐదు శాతం రిజర్వేషన్లను జగన్ నిలుపు చేయడంతో 14,343మంది కాపు నిరుద్యోగులు సచివాలయాల్లో ఉద్యోగాలు కోల్పోయారన్నారు.కాపు కార్పొరేషన్‌కు చెందిన రూ.3,100కోట్లను వైసీపీ ప్రభుత్వం మళ్లించి కాపులకు అన్యాయం చేసిందన్నారు.కాపు నేస్తాన్ని సగానికి తగ్గించి 1.2లక్షల మందికి మాత్రమే అందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.వైసీపీ కాపులను ఓటుబ్యాంకుగా వాడుకొని వదిలేసిందన్నారు.టిడిపి ప్రభుత ్వంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాధరణ పథకం దా ్వరా 4,528మంది కాపు విద్యార్థులకు లబి ్ధ కలిగిందన్నారు.ఎన్టీఆర్ ఉన్నత విద్యాపథకం ద్వారా రూ.28.26కోట్లతో 1413మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు.ప్రతి జిల్లాలో రూ.5కోట్లతో వ్యయంతో కాపు భవన్ల నిర్మాణం చేస్తే జగన్‌రెడ్డి వాటిని నిలిపేశారన్నారు.కాపులకు ఇంత అన్యాయం జరుగుతుంటే ప్రభుత ్వంలో ఉన్న కాపు నాయకులు తమ పదవులను కాపాడుకునే ప్రయత ్నంలో ఉంటూ అన్యాయాలను ప్రశ్నించకపోవడం శోచనీయమన్నారు.కాపులకు అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి కాపులు నిర్ణయించుకున్నారన్నారు.వైసీపీ ప్రభుత్వం మూల్యాన్ని చెలి ్లంచుకోక తప్పదని వారు హెచ్చరించారు.మీడియా సమావేశంలో తాడేపలి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణవంచన,తోట సాంబశివరావు,ఆకుల ఉమామహేశ్వరరావు,గాదె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 26న ఎర్రబాలెంలో ఉచిత వైద్య శిబిరం

మంగళగిరి,నవంబర్ 24,ప్రభాతవార్త : మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26న ఆదివారం నగర పరిధిలోని ఎర్రబాలెంలో స్థానిక ప్రజల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు వంగర సురేష్ తెలిపారు.26 ఆదివారం ఉదయం 8నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఎర్రబాలెంలోని వేపచెట్టు సెంటర్ దగ్గర,ఉల్లయ్య వాటర్ ప్లాంట్ ఎదురు స్థలం నందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మానవసేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో డాక్టర్స్ ఉచితంగా పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను ఉచితంగా అందజేస్తా ్తరని వంగర సురేష్ తెలిపారు.

## 'రాష్ట్రానికి జగన్ అవసరం అని ప్రజలకు తెలియజేయాలి'

రేపల్లె, నవంబర్ 24, ప్రభాతవార్త :వై నీడ్స్ ఎపి జగన్ అనే కార్యక్రమాన్ని పట్టణంలోని 14, 15 వార్డులకు సంబంధించిన సచివాలయాల్లో నిర్వహించారు. శుక్రవారం స్థానిక 14, 15 వార్డుల వద్ద ఏర్పాటు చేసిన సమావేశాల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్తా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను అందిస్తున్నారని వివరించారు. గత




ప్రభుత్వం చేయని అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తు ్తన్నారని గుర్తు చేశారు. 14, 15 వార్డులకు సంబంధించి కోట్లాది రూపాయలకు పైగా వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని తెలియచేశారు. వై నీడ్స్ ఎపి జగన్ అనే కార్యక్రమంలో ప్రతి ఒక్క లబ్ధిదారుడు పాల్గొన్నటం అభినందనీయమన్నారు. ఆంధ్రాకి జగన్‌మోహన్‌రెడ్డి యొక్క ఆవశ్యకత ఎందుకు అవసరమనే విషయాన్ని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి 2024లో జరిగే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలు సహకరించాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి అవసరాన్ని ప్రజలకు వివరించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగా, వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, రూరల్ మండల అధ్యక్షులు గాదె వెంకయ్యబాబు, నాయకులు బొర్రా శ్రీనివాసరావు, సుధాకరచంద్రహాసన్‌రావు, బాబుకోటి తదితరులు పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను విజయవంతం చేయాలి

రేపల్లె, నవంబర్ 24, ప్రభాతవార్త : అడుద్దాం ఆంధ్ర పోటీలను విజయవంతం చేయాలని తహశీల్దారు వి.మల్లిఖార్జునరావు తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఏర్పాటు




చేసిన సమావేశంలో అన్ని గ్రామ సచివాలయ పరిధిలో అడుద్దాం ఆంధ్ర పోటీలు నిర్వహించాలని తెలిపారు. పోటీలు నిర్వహణపై సమీక్ష చేశారు. డిసెంబర్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ విజయసారధి, చైర్‌పర్సన్ కట్టా మంగా, వైస్ చైర్మన్లు ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్తాలు పాల్గొన్నారు.

# నేటి నుండి క్రిస్మస్ నెల ప్రారంభం

రేపల్లె, నవంబర్ 24, ప్రభాతవార్త : ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది జరుపుకునే క్రిస్మస్ పండుగ నేటి నుండి ప్రారంభమవుతుందని ఎఈయల్‌సి చర్చి ఫాస్టర్ రెవ.పి.అబ్రహం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 25వ తేదీ వరకు దీనిని పండుగ నెలగా పిలుస్తారన్నారు. ప్రతిరోజు తెల్లవారుజామున చర్చీలను ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేసి ఏసుక్రీస్తు పుట్టినరోజుపై వాక్యాన్ని అందిస్తారన్నారు. క్రిస్మస్ గీతాలను ఆలపిస్తారన్నారు. క్రిస్మస్ పండుగకు గుర్తుగా క్రైస్తవ దేవాలయాల వద్ద, అన్ని క్రైస్తవ గృహాలపైన నక్షత్రాలను వెలిగించి జన్మదిన వేడుకలకు స్వాగతం పలుకుతున్నారని ఆయన తెలియచేశారు. తెల్లవారుజామునుంచే జరిగే ప్రత్యేక ప్రార్థనల అనంతరం రోజుకు ఒకరు చొప్పున ప్రతే ్యక అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. ఈ నెల రోజులు క్రైస్తవులు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుతారని ఆయన తెలియచేశారు.

# 'నిందితులను కఠినంగా శిక్షించాలి'

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: అనంతపురం జిల్లా, గోరంట్ల గ్రామానికి చెందిన 11సంవత్సరాల చిన్నారిపై లైగింక వేధింపులకు పాల్పడిన పివి రమేష్, తదితరులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొందుగల చైతన్య డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు జరిగిప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించాల్సిన బాధ్యత ఉందన్నారు. చిన్నారికి మాయ మాటలు చెప్పి, చదివించి ఉన్నత ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి చిన్నారిని వేదింపులకు గురి చేయడం అమానుషమన్నారు.అపస్మారక స్థితిలో పడి ఉన్న చనిఆ్నరిని అనంతపురంలోని ప్రభుత్వ వైద్యశాలలో



పడేసి వెళ్ళడం దారుణమైన చర్యగా చెప్పారు. నిందితుడిని తప్పించేందుకు పోలీసులు, ప్రభుత్వ యంత్రాగం కలిసి చిన్న చిన్న సెక్షన్లు పెట్టడంపై ఆయన మండిపడ్డారు. నిందితులపై 307, 420 ఫోక్సోయాక్టు కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాల యువసేన కార్యదర్శి పెరికల రమణయ్య, బొనిగల ప్రదీన్, ముస్లీం యునైటెడ్ నాయకులు జాని, జాఫర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసులకు భయపడేది లేదు: తెదేపా

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: ప్రభుత్వం తప్పుడు కేసులతో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను ప్రజలకు దూరం చేయాలనుకొంటే తాము న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అన్నారు. సంబంధం లేని కేసులో నరే ంద్రకుమార్ పేరును చేర్చి అరెస్టు



చేయడానికి చేసిన ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తప్పుడు కేసులపై పెట్టే శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై పెట్టాలని హితవు పలికారు. ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌తోపాటు మరో 14మందికి హైకోర్టులో బెయిల్ మంజూరైన నేపథ్యంలో ఐలాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, బాణా సంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అహ్మద్‌ఖాన్,బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, తానికొండ లక్ష్మీనారాయణచౌదరి, షేక్ సిలార్‌బాషా, తోటకూర నరేష్, తమనం రవి, సముద్రాల ఆశీర్వాదం, ఆరె వరప్రసాద్, బాబ్జి, కరీముల్లాబాజి తదితరులున్నారు.

## సచివాలయాల స్థాయిలో 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు : ఎమ్డీఓ

కొల్లిపర,నవంబరు 24 ప్రభాతవార్త: సచివాలయాల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మీ తెలిపారు.శుక్రవారం మండలంలోని తూములూరు, మున్నంగి,వల్లభాపురం,కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని ఆట స్థలాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ డిసెంబరు నెలలో ఈ ఆటల పోటీలు



జరుగుతాయని దీనిలో భాగంగా ఈ నెల 27 వ తేదీ నుంచి మండలంలో ఆటల పోటీలకు సంభందించిన వివరాలను సచివాలయాల స్థాయిలో నమోదు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పరిపాలనాధికారి చంద్రమోహన్,ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు,సీనియర్ అసిస్టెంటు భీమవరపు మధుసూధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాధితులకు నగదు అందజేసిన తెనాలి ఎమ్మెల్యే శివకుమార్

కొల్లిపర,నవంబరు 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని మున్నంగిలో ఇటీవల మూగులూరి అశోక్ ఇళ్ళు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోవటంతో ఈ విషయం తెలుకున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్థానిక నాయకులతో కలసి శుక్రవారం అగ్ని బాధితులను పరామర్శించి రూ.15 వేలు



నగదును,వంట సామాగ్రిని దుస్తులను అందజేసారు.కార్యక్రమంలో సర్పంచ్ వేమూరి దీనమ్మ,ఉప సర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి,మండల మాజీ ఉపాధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి,మాజీ సర్పంచ్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగలకుదురులో 'ఆలపాటి పెళ్ళి కానుక' అందజేత

తెనాలి, నవంబర్ 24, ప్రభాత వార్త : రాజకీయాలకు అతీతంగా ఎంతో ఔదార్యంతో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అమలు చేస్తున్నపెళ్ళి కానుక కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందని సమాజంలోని పేద, మధ్య తరగతి కుటుంబాల్లో జరిగే వివాహ వేడుకలకు ఆలపాటి పెళ్ళి కానుక ప్రాధాన్యతను సంతరించుకుందని మాజీ ఎంపిపి సూర్యదేవర వెంకట్రావు అన్నారు. మండలంలోని



అంగలకుదురు గ్రామంలో షేక్ ముమ్ముషా, ఖుషీదా దంపతుల కుమార్తె ఖాశిం బీ వివాహ సందర్భంగా ఆమెకు ఆలపాటి పెళ్ళి కానుకను చీర సారెతో మంగళ సూత్రాన్ని గ్రామ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కనగాల శ్రీను, జెట్టి రేణుక, నలుకుర్తి, గ్రామ సర్పంచ్ రాజ్యలక్ష్మీ, భవాని తదితరులున్నారు.


# కమనీయం రమణీయం.. శ్రీవారి కల్యాణం



పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రభాతసేవ అనంతరం అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపైకి వేంచేపు చేసి స్వామివారికి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదాతలుగా పేర్లు నమోదు చేసుకొన్న దంపతులు పాల్గొని స్వామివారికి తలంబ్రాలు అందజేశారు. భక్తి ప్రపత్తులు చాటుకొన్నారు. అర్చకస్వామి నారాయణం భరద్వాజ నేతృత్వంలో యాజ్ఞికస్వామి వేదాంతం వెంకట నాగమారుతి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు కోట రవిశంకర్, కొల్లిపర రమేష్‌బాబుల నేతృత్వంలో సభ్యులు ఎ.నాగరాజు,కెబిఎన్ సుబ్రహ్మణ్యం,మణిప్రసాద్, శ్రీనివాసమూర్తి,సిహెచ్ఎల్ఎన్ ప్రభాకర్, టి.రాధాకృష్ణమూర్తి, పి.శ్రీనివాసరావు, బి.ధనుంజయరావు,అన్నవరపు నాగ వెంకట కృష్ణారావు, కె.శివకుమార్, రామమోహనరావు, కె.సురేష్, ఆర్.వెంకటేశ్వర్లు ఏర్పాట్లు చేశారు

## పేదరిక నిర్మూలన జరగాలంటే మళ్ళీ జగన్ రావాలి: 'ఆకుల'

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరగాలంటే తప్పని సరిగా మళ్ళీ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజానీకం కోరుకొంటున్నారని వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. ఒకటో సచివాలయ పరిధిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే...కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆకుల మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన చేస్తామని చెప్పారే తప్ప



ఆచరణలో చూపించలేదన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి జగన్మోహనరెడ్డి మాత్రమే పేదరిక నిర్మూలన కోసం పాటుపడుతున్నారు. రాష్ట్రంలో ఉన్న అత్యధిక పేద వర్గాల అభ్యున్నతికి నవరత్నాలు ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. రెండు సంవత్సరాలు వరుసగా కోవిడ్ వచ్చి పరిస్థితులు అనుకూలించకపోయినా సంక్షేమ పథకాలను ఆపకుండా పేదల బ్రతుకుల్లో జీవన ప్రమాణాలను పెంచారన్నారు. నేను చేసిన అభివృద్ధి నచ్చితేనే మళ్ళీ నాకు ఓటెయ్యండి అన్న నాయకుడు దేశంలోనే ఒక్క జగన్మోహనరెడ్డి మాత్రమేనన్నారు. చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యమని చెప్పే ధైర్యం దేశంలో ఎవరికైనా ఉందా..? అని ప్రశ్నిచారు. అభివృద్ధి, మంచి చేశానంటేనే ఓటెయ్యండి అని అడగాలంటే దమ్ము కావాలన్నారు. అలాంటి ఒక్క జగన్ మాత్రమే ప్రతి సభలో ప్రజలను కోరుతున్నారన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక పాలనను సులభతరం చేయడం జరిగిందన్నారు. అందులోభాగంగానే సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు ఈ విధంగా చెప్పుకొంటూ పోతే ఎన్నో సంస్కరణలు చేయడం జరిగిందన్నారు. అనంతరం పథకాలకు సంబంధించిన బోర్డులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్, అమిరినేని సాంబశివరావు,యందేటి వెంకటసుబ్బయ్య, కొల్లేరు శ్రీనివాసరావు, దేవరకొండ గోపి, పట్టణాధ్యక్షుడు ఎంఎ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర కార్తీక మాసంలో దానధర్మాలు చేయండి: వట్టిప్రోలు

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: పవిత్ర కార్తీక మాసంలో దాన ధర్మాలు చేయడం ద్వారా సర్వసుఖాలు, సుభాలు కలుగుతాయని, ఈ మాసంలో అడిగిన వారికి లేదనకుండా అన్న సంతర్పణ చేయాలని వైకాపా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయ ప్రాంగణంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమాన్ని శుక్రవారం వట్టి ప్రోలు రంగారావు చేతుల మీదుగా ప్రారంభిచారు. ప్రతి రోజు దేవాలయానికి వచ్చే వందలాది మంది భక్తులకు అన్న



సంతర్పన నిరాఘాటంగా సాగుతుందన్నారు. భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నెల రోజులకు సరిపడా బియ్యాన్ని అందిస్తూ తమ ఉదారతను చాటుకొంటున్నారన్నారు. అదేవిధంగా ఆకుల రామోహన్, అమిరినేని సాంబశివరావు, అంబటి వెంకటేశ్వరరావు తదితరులు తనకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ భక్తుల సంఖ్యను బట్టి సూచనలు, సలహాలు ఇస్తూ కార్యక్రమం సజావుగా సాగేందుకు సహకరిస్తున్నారని చెప్పారు.

## జనవరి ఒకటి నుంచి జాతీయ క్రికెట్ టోర్నీ

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వచ్చే సంవత్సరం ఒకటో తేదీ నుంచి మహోత్సవ్-2కె24లో భాగంగా జాతీయస్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినకార్యక్రమంలో క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. జాతీయస్థాయిలో నిర్వహించే ఈ క్రికెట్



చాంపియన్‌షిప్ పోటీలకు యంగ్ ఇండియన్స్(వుయ్ కెన్ వుయ్ వెల్) సంస్థ ఈ వెంట్ పార్టనర్‌గా వ్యహరిస్తుందన్నారు. యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఫార్మసీ కళాశాలల్లో డిగ్రీ, పీజీలను అభ్యసించే విద్యార్థులందరూ ఈ పోటీలలో పాల్గొనవచ్చని చెప్పారు. ఒకే కళాశాల నుంచి ఎన్ని జట్లైనా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని అయితే ఒక టీమ్‌లో ఆడిన విద్యార్థి మరో టీమ్‌లో ఆడటానికి వీల్లేదన్నారు. మ్యాచ్‌లను నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తామని చెప్పారు. విజేతలుగా నిలిచిన జట్లకు ప్రశంసాపత్రాలు, మెడల్స్‌లతోపాటు విన్నర్‌కు రూ.50వేలు, రన్నర్‌కు రూ.30వేలు, మూడో స్థానంకు రూ.20వేలు, నాలుగో స్థానంకు రూ.10వేలు నగదు బహుమతులను అందజేస్తామన్నారు. ఇంకా మ్యాన్ ఆఫ్ ద సిరీస్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డులను కూడా అందజేస్తామన్నారు. క్రికెట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనాలనుకునే విద్యార్థులు విజ్ఞాన్ వెబ్‌సైట్లఓ తమ టీములను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

## విద్యార్థులు క్రమ శిక్షణ అలవర్చుకోవాలి: ఎంఇఓ

పొన్నూరు, నవంబరు 24,ప్రభాతవార్త: విద్యార్థులు చిన్న నాటి నుంచే క్రమశిక్షణ అలవరచుకోవాలని, తద్వారా ఉన్నతులుగా పరిగణింపబడుతారని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ సూచించారు. మండల పరిధిలోని మాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఉదయం అసెంబ్లీ నిర్వహించే సమయానికే పాఠశాలకు వెళ్ళిఅసెంబ్లీ



నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా శోభాచంద్ మాట్లాడుతూ చదువు కన్నా ముఖ్యమైనది అసెంబ్లీయని చెప్పారు. ప్రతి విద్యార్థి దేశ భక్తి కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో చదువుతోపాటు దేశభక్తి, నైతిక విలువలు, క్రమశిక్షణ అలవడే విధంగా చూడాలన్నారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులను సకాలంలో పాఠశాలకు పంపే విధంగా చూడాలన్నారు. విద్యార్థుల కదలికలపై కూడా తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ దేవరపల్లి దాసు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాకమిటి సభ్యులు పాల్గొన్నారు.

# 'బబుల్‌గమ్' అందరినీ అలరిస్తుంది: మెగాస్టార్

రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల తొలి చిత్రం బబుల్‌గమ్ ..ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను సొంతం చేసుకుంది..తాజాగా ఈచిత్రానికి సంబంధించిన సెకండ్ సింగిల్, పవర్‌ఫుల్ సెల్ఫ్ రెస్పెక్ట్ ఆంథమ్ ' ఇజ్జత్ ..' సాంగ్‌ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. సుమ, రాజీవ్ కనకాల సుపుత్రుడు రోషన్‌నటించిన తొలి సినిమా బబుల్‌గమ్ రెండో సింగిల్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈ పాట యూత్‌ను



రాక్ చేస్తుందన్న నమ్మకం ఉందన్నారు. అంత హుషారుగా ఈ పాట ఉందన్నారు.. ట్రైలర్‌ను చూశానని, చాలా బాగుందన్నారు.. యూత్‌ను ఆకట్టుకునే కొత్తకథాంశంతో ఈచిత్రాన్ని ప్రజెంట్ చేసిన దర్శకుడు రవికాంత్‌ను అభినందిస్తున్నానని అన్నారు. శ్రీచరణ్ మంచి సంగీతం ఇచ్చార న్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది... ఈచిత్రం డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ తెలిపారు.

# 'యానిమల్' ట్రైలర్ రిలీజ్

రణ్‌బీర్‌కపూర్ హీరోగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న చిత్రం యానిమల్.. వైల్డ్ యాక్షన్ సాగా యానిమల్ బ్లడీ టీజర్.. అద్భుతమైన సౌండ్ ట్రాక్‌తో సంచలనం సృష్టించింది.. శుక్రవారం యానిమల్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. రణబీర్ కపూర్ తన తండ్రి పాత్ర పోషించిన అనీల్‌కపూర్‌తో తనుచిన్నపిల్లాడిగా ఉన్నపుడు జరిగిన ఓ సంఘటన చెబుతూ ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. ఈ సన్నివేశం తండ్రి కొడుకుల మధ్య కాంప్లెక్స్ రిలేషన్‌కు డ్రమటిక్ అండర్ బోన్‌గా



సెట్ చేస్తుంది.. రణ్‌బీర్‌కపూర్ తన నటన విశ్వరూపం ప్రదర్శించారు.. తన పాత్ర ఆర్క్‌మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. యువకుడు, భర్త , ప్రతీకారం తీర్చుకునే కొడుకు చాలా కోణాలు ఉన్న పాత్రలో రణ్‌బీర్ బ్రిలియంట్‌గా నటించారు. రష్మిక మందన్న రణ్‌బీర్ భార్యగా తన పాత్రలో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈచిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ 5భాషల్లో విడుదలకానుంది. భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ టి-సిరీస్, ప్రణయ్‌రెడ్డి వంగా, భద్రకాళి పిక్చర్స్ నిర్మించాయి.

# 'విక్రమ్ రాథోడ్' రిలీజ్ డేట్



విజయ్ ఆంటోనీ రీసెం ట్‌గా బిచ్చగాడు, బిచ్చ గాడు2 సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకునానరు.. అదే జోష్‌లో ఇపుడు మరో డిఫరెంట్ కాన్సెప్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు... తెలుగు, తమిళ భాషల్లో విక్రమ్ రాథోడ్ తెరకెక్కింది.. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అపోలో ప్రొడక్షన్స్ , ఎస్ఎన్ఎస్ మూవీస్ సం యుక్త సమర్పణలో తెరకెక్కిం ది.. బాబు యోగేశ్వరన్ దర్శకత్వం వహించారు. రావూరి వెంకటస్వామి, ఎస్. కౌసల్య రాణి నిర్మాతలు.. ఇళయరాజా సంగీతం అందించారు.. ఈసినిమా తెలుగులోఓ శివ గంగా ఎంటర్‌ప్రైజెస్ (కె.బాబూ రావు), పిఎస్ఆర్ ఫిల్మ్ (జీ పిఎస్ రెడ్డి) బ్యానర్లపై డిసెంబర్ 1న భారీఎత్తు విడుదల కానుంది.. త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తు న్నారు. సురేష్‌గోపీ, రమ్య నంబిశన్, సోనుసూదన, సంగీత నటిస్తున్నారు.




# 'ఉషా పరిణయం' షూటింగ్ ప్రారంభం



ప్రముఖ దర్శకుడు కె.విజయ్ భాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ను రూపొందిస్తున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం పేరుతో రూపొంద నున్న ఈ లవ్‌ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ప్రారంభోత్సవం శుక్రవా రం హైదరాబాద్‌లో జరిగింది. పూజా కార్య క్రమాల అనంతరం హీరో, హీరోయిన్లపై సన్నివేశాల చినరతీకరణతో రెగ్యులర్ షూ టింగ్‌ను స్టార్ట్‌చేశారు.. విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా, తాన్వీ ఆకాంక్ష హీరో యిన్‌గా పరిచయం కాబో తోంది.. వెన్నెల కిశోర్, శివాజీ రాజా , ఆమని, సుధ, ఆనంద్ చక్రపాణి, రజిత, బాలకృష్ణ, సూర్య, మధువాణి తదితరులు ఇతర పాత్రల్లో నటించనున్నారు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందిస్తున్నారు.

# 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' నినాదం...

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది 'ఉక్కు సత్యాగ్రహం'.. ఈచిత్రం ట్రైలర్, సాంగ్స్‌ను గద్దర్ కుమార్తె వెన్నెల విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు.. నాన్నగారు ప్రజల కోసం ఎంతో పాటుపడేవారన్నారు. ఆయన రాసిన పాటలు, గేయాలు అన్ని ప్రజల కోసం, ప్రజా సమస్యల మీదనే ఉండేదన్నారు. కరోనా సమయంలో కూడ తెలుగు రాష్ట్రాలో తిరిగి తన వంతు సేవ చేశారన్నారు.. ప్రజా సమస్యలపై పోరాడే చిత్రాల్లో



ఆయన నటించారని ఈసినిమాలో పాటలు రాయటంతోపాటు నటించినట్టు తెలిపారు. కార్యక్రమం లో బస్‌కండక్టర్, గాయని ఝాన్సీ, దర్శకుడు త్రినాధరావు నక్కిన, విశాపట్నం (చోడవరం) ఎమ్మెల్యే ధర్మశ్రీ, దర్శకుడు సత్యారెడ్డి తదితరులు మాట్లాడారు.

# ఒకే స్టూడియోలో ఇండియన్ 2, తలైవర్ 170 షూటింగ్

లెజెండరీ యాక్టర్స్ సూపర్‌స్టార్ రజనీకాంత్, యూనివర్సల్ స్టార్ హీరో కమల్‌హాసన్.. ఇండియన్ మూవీ ఇండస్ట్రీలో వీరికున్న ఫాలో యింగ్ తెలియంది కాదు.. కెరీర్ ప్రారంభం నుంచి ఇద్దరూ కలిసి ఇండస్ట్రీలోకి పలు చిత్రాల్లో నటిం చారు.. ప్రస్తుతం వీరిద్దరూ ఒకే స్టూడియోలో తమ సినిమాలకు సంబంధించిన షూటింగ్స్‌లో పాల్గొ న్నారు. ఒకే స్టూడియోలో ఉన్నామని తెలుసుకున్నవారు ఒకరినొకరు కలుసు కుని ఆప్యాయంగా గతస్మృతులను తలచు కున్నారు. ఒకే స్టూడియోలో వీర్దిద్దరూ కలుసుకోవటం జరిగి 21 సంవత్సరాలు అయ్యింది. శంకర్ దర్శకత్వంలో



లైకా ప్రొడక్షన్స్ ఇండి యన్2 చిత్రీకరణ చెన్నైలోని ప్రసాద్ స్టూడియో ఎరినాలో జరుగుతోంది. దీనికి సమీపంలో సూపర్‌స్టార్ రజనీ కాంత్ హీరోగా జ్ఞానవేల్ దర్శకత్వం లో టిజె లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న మరో భారీ బడ్జెట్ చిత్రం తలైవర్ 170 షూటింగ్ జరుగుతోంది. దీంతో అగ్రహీరోలిద్దరూ కలుసుకునే అవకాశం లభించింది.

# 'డబుల్ ఇస్మార్ట్'లో మణిశర్మ ఆన్‌బోర్డ్

పూరి జగన్నాథ్ , మెలోడీ బ్రహ్మ మణిశర్మలది బ్లాక్‌బస్టర్ కాంబినేషన్.. పోకిరి, చిరుత, ఇస్మార్ట్ శంకర్ చిత్రాలు చార్ట్‌బస్టర్ ఆడియో, బాక్సాఫీసు హిట్స్‌గా నిలిచాయి.. ఉస్తాద్‌రామ్ పోతినేనితో దర్శకుడు పూరిజగన్నాద్ చేస్తున్న తాజా చిత్రం డబుల్ ఇస్మార్ట్.. కోసం ఈ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ మరోసారి కలిసి పనిచేస్తోంది... ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా ముంబైలో జరుగు



తోంది. బాలీవుడ్ స్టార్ సంజయ్‌దత్ ఈచిత్రంలో ఇంపార్టెంట్ లెన్లీరోల్‌లో నటిస్తున్నారు. ఇందులో ప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరిజగన్నాథ్, చార్మికౌర్ నిర్మిస్తున్నారు. వచ్చేఏడాది మార్చి 8న శివరాత్రికి తెలుగు, తమిల,కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఫుల్‌లెంగ్త్ కామెడీతో 'ప్లాంట్ మ్యాన్'

హారర్ మూవీస్‌తో ఆడియెన్స్‌ను థ్రిల్ చేసిన డైరెక్టర్ పన్నా రాయల్. ఇపుడు నిర్మాతగా మారి డిఎం యూనివర్సిటీ స్టూడియోస్ పతాకంపై ప్లాంట్ మ్యాన్ అనే విభిన్న చిత్రాన్ని ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఫస్ట్‌లుక్, లిరికల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. ఫుల్‌లెంగ్త్‌కామెడీ ఎంటర్ టైనర్‌గా రాబోతోంది.. డిసెంబర్‌లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను



ఘనంగా నిర్వహించారు.. డైరెక్టర్ పన్నా రాయల్ కొత్త సంస్థను ప్రారంభించి కొత్తవారిని ప్రోత్సహిం చాలని, వారికి అవకాశాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు తన డైరెక్షన్‌లో హారర్ బేస్డ్ మూవీస్ వచ్చాయన్నారు. నిర్మాతగా చేస్తునన ఈచిత్రాన్ని కామెడీబ్యాక్‌డ్రాప్‌లో చేస్తున్నట్టు తెలిపారు. కుటుంబ సమేతంగా అందరూచూడదగ్గ మూవీ అన్నారు.



# 'కలశ' టీజర్

చంద్రజ ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై బిగ్‌బాస్ ఫేం భానుశ్రీ, సోనాక్షివర్మ, అనురాగ్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం 'కలశ'.. కొండ రాంబాబు దర్శకత్వంలో రూపొందింది.. ఈచిత్రాన్ని డాక్టర్ రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు.. షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈసందర్భంగా టీజర్ ఆవిష్కరణ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. బీమ్లానాయక్ మూవీ డైరెక్టర్ సాగర్ చంద్ర టీజ్‌ను విడుదలచేశారు. బ్యానర్ లోగోనున వివిఎన్ ఆదిత్య లాంచ్ చేశారు. టైటిల్‌లోగోను యాట సత్యనారాయణ, మోషన్ పోస్టర్‌ను వీరశంకర్ లాంచ్ చేశారు.

# వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు 'జోరుగా హుషారుగా'

బేబి చిత్రంలో నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న హీరో విరాజ్ అశ్విన్.. ఇపుడు హీరోగా చేస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా.. పూజిత పొన్నాడ హీరోయిన్‌గా నటించింది.. అను ప్రసాద్ దర్శకుడు, శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్‌పి పతాకంపై నిరీష్ తిరువీధుల నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ అండ్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 1న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.. ఇందుకు సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. నిర్మాత మాట్లాడుతూ, యూత్‌ఫుల్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గాఉంటుందన్నారు. అందరినీ ఆకట్టుకునే వినోదం ఉంటుందన్నారు. చూసినవారందరూ ఓ మంచి సినిమా చూసేమనే ఫీలింగ్‌లో ఉంటారన్నారు. విరాజ్ అశ్విన్‌ను కొత్తగా చూస్తారన్నారు. ఆయన పాత్రలో మంచి ఎనర్జీ కూడ ఉంటుందన్నారు. కొత్తదనం ఆశించే ప్రేక్షకులు తప్పకుండా ఈచిత్రాన్ని ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నామన్నారు. సాయికుమార్, రోహిణి, మధునందన్, చమ్మక్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.



# రాజస్థాన్‌లో పోలింగ్ నేడే

## మొత్తం 199 నియోజకవర్గాలకు ఒకే విడతలో ఎన్నికలు



**జైపూర్, నవంబర్ 24:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో గురువారం సాయంత్రంతో ప్రచార పర్వం ముగిసింది. గత నెలన్నర రోజులుగా హోరెత్తిన మైకులు మూతపడ్డాయి. రాజస్థాన్‌లో 200 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా కరన్‌పూర్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ ఇటీవల మరణించారు. దీంతో మిగిలిన 199 నియోజవర్గాలకు ఒకే విడతగా శనివారం పోలింగ్ జరగనున్నది. దాదాపు 5.25 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్రం లో ప్రధాన పార్టీ లుగా ఉన్న అధి కార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి ప్రచారంతో హోరె త్తించాయి. ఆయా పార్టీల అగ్రనేతలు విస్తృతంగా ప్రచారం చేపట్టా రు. తమ ప్రభుత్వ పని తీరు, పథకాలతో కాంగ్రెస్ ప్రచారం చేపట్టింది. ఇక రాష్ట్రంలో మహిళలపై పెరిగిన నేరాలు, అవినీతి, పేపర్ లీకులను లక్ష్యంగా చేసుకుని కమలంపార్టీ పెద్దఎత్తున ప్రచారం చేసింది. రాజ స్థాన్‌లో 2018లో అధికార పీఠమెక్కిన కాంగ్రెస్ వ్యవహారం మొదటి నుంచి కలహాల కాపురంగానే సాగింది. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతున్నది. సిఎం అశోక్‌గెహ్లాట్, మాజీ డిప్యూటీ సిఎం సచిన్ పైలట్ మధ్య విభేదాలు హస్తంపార్టీకి తలనొప్పిగా మారాయి. వీరిద్దరి వైరం పార్టీని దెబ్బకొట్టే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అంటున్నారు. ఇండియా కూటమిలోని ఆప్ వంటి పార్టీలు విడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఇది కాంగ్రెస్ గెలుపోటములపై ప్రభావం చూపుతుందని అంటున్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ సర్కార్ తూట్లు పొడించింది. అయిదేండ్లు అధికారంలో ఉన్నా హామీల అమలులో హస్తం పార్టీ ఘోరంగా విఫలమైందని, ఏ ఒక్కదాన్ని సంపూర్ణంగా నెరవేర్చలేదని ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, యువతులకు ఉచిత విద్య, రూ.3,500 నిరోద్యగభృతి, రూపాయికే కిలో గోధుమలు, పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు, ప్రతి పంచాయతీకి ఇంటర్నెట్ సదుపాయం తదితర హామీలిచ్చిన ఆ పార్టీ అమలులో చేతులెత్తేసింది. ఉచిత విద్యుత్ విషయం అటుంచితే గృహ వినియోగ విద్యుత్ బిల్లులను పెంచేసింది. రాష్ట్ర బిజెపి పూర్తిగా ప్రధాని మోడీ చరిష్మానే నమ్ముకొన్నది. ఇందుకు అనుగుణంగా ఆయన రాజస్థాన్‌లో పెద్దఎత్తున ప్రచార సభల్లో పాల్గొన్నారు. రోడ్‌షోలు చేపట్టారు. మరోవైపు పార్టీలో నెలకొన్న అసంతృప్తి బిజెపిని కలవర పరుస్తున్నది. మాజీ సిఎం వసుంధరరాజే వర్గీయులకు టికెట్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని ఆమె వర్గం తీవ్ర ఆగ్రహంతో ఉన్నది. టికెట్ రాని పలువురు నేతలు, వారి అనుచరులు ఏకంగా పార్టీ కార్యాలయాలపైనే దాడులు చేశారు. కొన్ని చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్ ఇవ్వడంపై నిరసనలు వ్యక్తం చేశారు.



## ఏడేళ్ల తర్వాత తండ్రిని కలుసుకున్న ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, నవంబరు 24:** అమెరికన్ బిజినెస్ టైకూన్, టెస్లా అధినేత ఎలాస్ మస్క్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కరలేదు. ప్రముఖ మైక్రో బ్లాగింగ్ సైట్ ట్విట్టర్ (ఎక్స్)ను కొనుగోలు చేసినప్పటి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఏం చేసినా సంచలనంగానే మారుతోంది. ఈ క్రమంలో మస్క్‌కు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. అదేంటంటే మస్క్ చాలా ఏళ్ల తర్వాత తన తండ్రిని కలుసుకున్నాడట. ఎలన్ మస్క్‌కు తన తండ్రి ఎరోల్ మస్క్‌తో విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. తండ్రంటే మస్క్‌కు ఇష్టం ఉండదు. 'మా నాన్న దుర్మార్గానికి ప్రతిరూపం. ఒక మనిషి ఎంత దారుణానికి ఒడిగట్టగలడో, అంతా తను చేయగలడు' అని ఓ సందర్భంలో మస్క్ భారంగా వెల్లడించాడు. అయితే, చాలా యేళ్ల తర్వాత తాజాగా మస్క్ తన తండ్రిని కలుసుకోవడం విశేషం. టెక్సాస్‌లోని బోకా చికాలో మస్క్ తన తండ్రిని కలుసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మస్క్ తన తండ్రి ఎరోల్ మస్క్‌ను కలుసుకోవడం ఇదే మొదటిసారని తెలిపింది. చివరిసారిగా మస్క్ తన తండ్రిని 2016లో కలుసుకున్నట్లు తెలిపింది. మరోవైపు తండ్రీకొడుకులు చాలా యేళ్ల తర్వాత కలుసుకోవడంతో కుటుంబసభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. ఈసమావేశంలో ఇద్దరూ తమ సమయాన్ని సరదాగా గడిపినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇద్దరు పక్కపక్కనే కూర్చొని మధ్యాహ్న భోజనం చేసినట్లు వివరించింది.

### ఎనిమిది మంది భారతీయులకు మరణశిక్ష కేసు..

## భారత్ అప్పీల్‌ను స్వీకరించిన ఖతార్ కోర్టు



**దోహా, నవంబరు 24:** గూఢచర్యం ఆరోపణలపై కొన్ని నెలలుగా ఖతార్ నిర్బంధంలో ఉన్న భారత్‌కు చెందిన ఎనిమిది నౌకాదళ మాజీ అధికారులకు అక్కడి కోర్టు ఇటీవల మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును సవాల్ చేస్తూ భారత ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను విచారించేందుకు తాజాగా ఖతార్ కోర్టు అంగీకరించింది. అప్పీల్‌ను పరిశీలిస్తున్నామని, త్వరలో దీనిపై విచారణ ఉంటుందని న్యాయస్థానం తెలిపింది. గూఢచర్యానికి పాల్పడుతున్నారన్న అభియోగాలపై ప్రైవేటు భద్రతా సంస్థ అల్ దహ్రాలో పనిచేస్తున్న 8 మంది భారత నౌకాదళ మాజీ అధికారులను గతేడాది ఆగస్టులో అక్కడి నిఘా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేస్తున్నారంటూ వారిపై అభియోగాలు మోపినట్లు అక్కడి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అల్-జజీరా పత్రిక వెల్లడించింది. ఈ క్రమంలోనే ఎనిమిది మంది భారతీయులకు అక్కడి న్యాయస్థానం అక్టోబరు చివరి వారంలో మరణశిక్ష విధించింది. దీనిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం.. అత్యంత ప్రాముఖ్యత గల ఈ కేసుపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించింది. దానిలో భాగంగానే కొద్దిరోజుల క్రితం ఖతార్‌లో అప్పీల్ దాఖలు చేసింది. వారి విడుదలకు అవసరమైన చట్టపరమైన మార్గాలపై మన విదేశాంగ శాఖ దృష్టి సారించినట్లు చెప్పింది. వాస్తవానికి మన నౌకాదళ మాజీ అధికారులను రక్షించుకోవడానికి పరిమిత మార్గాలున్నాయి. ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసుకోవడం వీటిల్లో ఒకటి. ప్రస్తుతం విదేశాంగ శాఖ, న్యాయనిపుణులు దీనిపైనే పనిచేస్తున్నారు. ఇక అంతర్జాతీయ న్యాయస్థానంలో పోరాటం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అయితే ఇది చివరి మార్గంగా ఎంచుకోవచ్చనే వాదనలున్నాయి. పాక్‌లో చిక్కుకుపోయిన కుల్‌భూషణ్ జాదవ్ కేసులో భారత్ ఈ మార్గంలోనే పోరాడింది. ఇక దౌత్యమార్గం అన్నిటికంటే ఉత్తమమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మన దేశ ఉన్నత నాయకత్వం ఖతార్ పాలకుడి వద్ద ఈ కేసును ప్రస్తావించి క్షమాభిక్ష ఇప్పించడం ప్రధానమైంది. రంజాన్, ఖతార్ నేషనల్ డే (డిసెంబరు 18) వంటి ప్రత్యేక రోజుల్లో ఆ దేశ పాలకుడు వివిధ కేసుల్లో నిందితులకు శిక్ష తగ్గింపు, క్షమాభిక్ష వంటివి చేస్తుంటారు. ఖతార్‌లో విదేశీయులకు అధికంగా మృత్యుదండన విధిస్తున్నట్లు గత యేడాది ఓ సర్వేవెల్లడించింది కూడా. 2016-21 మధ్యలో 21మందికి ఈ శిక్ష విధించగా వారిలో హత్యలు, మాదకద్రవ్యాల కేసుల్లో అరెస్టయిన 18 మంది విదేశీయులున్నారు.

# టన్నెల్ వద్ద రెస్క్యూకు అంతాసిద్ధం

### సొరంగం నుండి కార్మికులను బయటకు రప్పించే పైప్ ఏర్పాటు

### రోలింగ్ స్ట్రెచర్లను రెడీగా ఉంచిన అధికారులు



**డెహ్రాడూన్, నవంబర్24:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో సిల్క్యారా సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసే పనులు నేటితో చివరి రోజుకు చేరుకున్నాయి. ఈ కూలీలందరినీ తరలించేందుకు ఎన్డీఆర్ఎఫ్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రెస్క్యూ పైపు కార్మికుల వద్దకు చేరిన వెంటనే ఎన్‌డిఆర్ఎఫ్ బృందం కార్మికులను ఒక్కొక్కరిగా బయటకు తీస్తుంది. ఇందుకోసం రోలింగ్ స్ట్రెచర్లను కూడా సిద్ధంగా ఉంచామని, వాటిపై కార్మికులను సురక్షితంగా తరలిస్తామన్నారు. కార్మికులంతా ఆరోగ్యంగా ఉన్నారని నోడల్ అధికారి నీరజ్‌ఖైర్వాల్ తెలిపారు. మానసిక ఆరోగ్య నిపుణులు అతనితో నిరంతరం టచ్‌లో ఉన్నారు. 41 అంబులెన్స్‌లను బయట సిద్ధంగా ఉంచారు. కార్మికులను తరలించిన వెంటనే గ్రీన్ కారిడార్ ద్వారా నేరుగా ఆసుపత్రికి తరలిస్తారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులకు 80 సెంటీమీటర్ల వ్యాసార్థంలో రెస్క్యూ పైపును అందించారు. చివరి పైపును అమర్చే పనులు చివరి దశలో ఉన్నాయని ఖైర్వాల్ తెలిపారు. దీని తరువాత పైప్ ద్వారా కార్మికులను ఒక్కొక్కరిగా బయటకు తీస్తారు. 21 మంది సభ్యులతో కూడిన ఎన్‌డిఆర్ఎఫ్ బృందం బయట మోహరించబడుతుంది. బయటకు వచ్చిన కార్మికులకు ఆక్సిజన్ ప్యాక్ మాస్క్, రోలింగ్ స్ట్రెచర్ ఉంది. ముందుగా రెస్క్యూ పైపును ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందం శుభ్రపరుస్తుంది. అందులో మట్టి, రాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికులను బయటకు తీయడానికి రెస్క్యూ పైపు సరిపోతుందని ఎన్‌డిఆర్ఎఫ్ డిజి అతుల్ కర్వాల్ తెలిపారు.టీమ్ కూడా రిహార్సల్ చేసిందన్నారు. యంత్రంతో మొత్తం 60 మీటర్ల సొరంగం వేయాల్సి ఉంది. ఇది మరింత స్థలాన్ని పొందడానికి సహాయపడుతుంది. చాలా వరకు పనులు జరిగాయి. కేవలం ఆరు మీటర్ల పొడవునా స్టీల్ పైప్ వేయాల్సి ఉంది. కార్మికులను రోలింగ్ స్ట్రెచర్‌పై పడుకోబెట్టి బయటి నుంచి తాడుతో లాగాల్సి వస్తుందని పిఎంవో మాజీ సలహాదారు భాస్కర్ ఖుల్బే అన్నారు.

కార్మికులను ఒక్కక్కరుగా బయటకు వస్తారు. కార్మికులందరినీ తరలించడానికి ఈ ప్రక్రియ కనీసం మూడు గంటల సమయం పడు తుంది. కార్మికులు 41 అంబులెన్స్‌లలో బయటకు రాగానే చిన్యాలీసౌర్‌లోని కమ్యూనిటీ సెంటర్‌లో 41 పడకలతో కూడిన ప్రత్యేక వార్డులో ఉంచుతారు. ఆరోగ్యం మరింత క్షీణించిన కార్మికులను రిషికేశ్ ఎయిమ్స్‌కు తరలిస్తారు. సొరంగంలోని కార్మికులకు పైపును పంపిణీ చేయడానికి 46.8మీటర్ల తవ్వకం పని పూర్తయింది. తవ్వకాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసేందుకు డ్రోన్ల సాయం తీసుకుంటున్నారు. సహాయక చర్యలు చివరి దశలో ఉన్నాయని ఎన్డీఆర్ఎఫ్ తెలిపింది. త్వరలోనే పనులు పూర్తి కాగలవు.

### చైనాలో భారీగా న్యుమోనియా కేసులు..

## కొత్త వైరస్‌తో మనకు ముప్పు తక్కువే: కేంద్ర ఆరోగ్య శాఖ



**న్యూఢిల్లీ, నవంబరు 24:** చైనాలో వెలుగు చూస్తున్న శ్వాసకోశ సమస్యల కేసులపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. వాటి వల్ల మనకు ముప్పు తక్కువేనని వెల్లడిచింది. చైనాలో పాఠశాలలకు వెళ్తోన్న చిన్నారులు అంతుచిక్కని న్యుమోనియా లక్షణాల బారిన పడుతున్నారంటూ వచ్చిన కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటిపై భారత ప్రభుత్వం స్పందించింది. ఈ శ్వాసకోశ వ్యాధులకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది. శ్వాసకోశ వ్యాధులు, ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజాల నుంచి నుంచి మనకు ముప్పు తక్కువే ఉందని తెలిపింది. 'పిల్లల్లో శ్వాసకోశ అనారోగ్యానికి సంబంధించి సాధారణమైన కారణాలో కనిపించాయి. అంతుచిక్కని వ్యాధికారకాలు, అసాధారణ లక్షణాలు వెలుగులోకి రాలేదు. అలాగే ఎలాంటి అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని కేంద్ర ఆరోగ్య శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అలాగే వైద్య సదుపాయాల పరంగా గణనీయమైన మార్పు ఉందని పేర్కొంది. కాగా, చైనాలో చిన్నారులు అంతుచిక్కని న్యుమోనియా లక్షణాల బారిన పడుతున్న తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా వ్యాధుల వ్యాప్తిని పరిశీలించే ప్రోమెడ్ సంస్థ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టింది. 'దగ్గు లేకపోయినా ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, శ్వాస సంబంధ ఇబ్బందులు, జ్వరం వంటి లక్షణాలతో చిన్నారులు ఆస్పత్రుల్లో చేరుతున్నారు. దీంతో అంతుచిక్కని న్యుమోనియా రకం వ్యాప్తి చెంద కుండా పాఠశాలలను యాజమాన్యాలు తాత్కాలికంగా మూసివేశాయి' అని పేర్కొంది. చైనా వైద్య వర్గాలు వెల్లడించిన వివరాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) వెల్లడించింది.

అయితే, ఈ లక్షణాల వెనక అంతుచిక్కని, కొత్త వ్యాధికారకాలు ఏవీ లేవని, ఇప్పటికే వెలుగులో ఉన్న వ్యాధికారకాల వల్లే శ్వాసకోశ కేసుల్లో సాధారణ పెరుగుదల ఉందని చైనా నుంచి స్పందన వచ్చినట్లు తెలిపింది. అయితే చైనా ఈ న్యుమోనియా కేసులపై బహిరంగంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అలాగే ఆ దేశానికి వెళ్లే ప్రయాణికుల విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎలాంటి ప్రత్యేక హెచ్చరికలు చేయలేదు.

## అసోంలో 7.25 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

**దిస్పూర్, నవంబర్ 24:** అస్సాంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. విశ్వసనీయ సమాచారం మేరకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



గువాహటిలోని కటాహ్‌బారీ ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులు మత్తుమందు సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారిని 7.25 కోట్ల విలువైన 29వేల యాబా ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని ముజక్కిర్ హుస్సెయిన్, సైఫుల్ ఇస్లాంగా గుర్తించారు. ఈ నెల 18న కరీంగంజ్‌లో రూ.50 లక్షల విలువైన మాదక ద్రవ్యాలను పోలీసులు పట్టుకున్నారు. సర్గోల ప్రాంతంలో ఆటోలో తరలిస్తున్న 1060 కిలోల బరువున్న 96 వేల యాబా ట్యాబ్లెట్లను పోలీసులు గుర్తించారు. దీంతో వాటిని సీజ్ చేశారు.

# అమల్లోకి వచ్చిన ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ

### విడుదల కానున్న 13 మంది బందీలు




**జెరూసలేం, నవంబరు 24:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ మొదలైంది. శుక్రవారం ఉదయం నుంచి రెండు వర్గాల మధ్య కుదిరిన సంధి అమల్లోకి వచ్చింది. సాయంత్రానికి బందీల మార్పిడి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు ఖతార్ ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. బందీల విడుదల, కాల్పుల విరమణ కోసం కొంతకాలంగా అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించడంతో నాలుగురోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఆ ఒప్పందం శుక్రవారం ఉదయం నుంచి అమలులోకి వచ్చింది. ఇందుకు ప్రతిగా తన చెరలో ఉన్న 240 మంది బందీల్లో 50 మందిని హమాస్ విడిచిపెట్టనున్నది. అటు ఇజ్రాయెల్ కూడా తమ వద్ద జైళ్లలో ఉన్న పాలస్తీనా మహిళలు, చిన్నారులను విడుదల చేస్తుందని గతంలో ఖతార్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంతో గాజాకు మరింత మానవతా సాయం అందించేందుకు వీలు కలుగనున్నది. ఇదిలా ఉంటే శుక్రవారం హమాస్ 13 మందిని విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ బందీల పేర్ల జాబితా ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రభుత్వం వద్దఉంది. ఈ క్రమంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం సమాచారం ఇచ్చింది. అదే సమయంలో ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనా ఖైదీలు కూడా విడుదల కానున్నారని ఖతార్ విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడిం చారు. అయితే ఎంతమంది విడు దల చేస్తున్నారనన్న దానిపై స్పష్టత లేదు.

**ఒప్పందం ప్రారంభమైన నిమిషాల్లోనే వైమానిక దాడి సైరన్లు:** శుక్రవారం ఉదయం గాజాకు సమీపంలోని రెండు గ్రామాల్లో ఇజ్రాయెల్ వైమానిక దాడి సైరన్లు మోగాయి. హమాస్ ఉగ్ర వాదులు రాకెట్ దాడి చేయొచ్చని హెచ్చరించింది. కాల్పుల విరమణ అమలులోకి వచ్చిన నిమిషాల వ్యవధిలోనే ఈ పరిణామం చోటుచేసుకుంది. అయితే, ఇజ్రాయెల్ హెచ్చరించినట్లుగా రాకెట్ దాడి జరిగిందా?లేదా? అనేది తెలియాల్సి ఉంది.

## చట్టాలు రూపొందించకుండా అడ్డుకునే అధికారం గవర్నర్‌కు లేదు: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబర్ 24:** రాష్ట్ర శాసనసభలు రూపొందించిన చట్టాలను అడ్డుకునేందుకు గవర్నర్‌లు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయకూడదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యా నించింది. ఇలాంటి చర్యలు ప్రజలు ఎన్నుకొన్న శాసనసభ్యుల అధికారాన్ని తగ్గించే విధంగా ఉన్నాయని పేర్కొంది. ఈ యేడాది జూన్ 19,20 తేదీల్లో పంజాబ్ శాసనసభ ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోవాలని పంజాబ్ గవర్నర్ భన్వర్‌లాల్ పురోహిత్‌ను ఆదేశించింది. ఈ మేరకు పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై నంబరు 10వ తేదీన సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రతి గురువారం రాత్రి వెబ్‌సైట్‌లో ఉంచారు. శాసనసభ ఆమోదించిన బిల్లులలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా వాటిని పెండింగ్‌లో ఉంచే స్వేచ్ఛ గవర్నర్‌కు ఉండదు. ఎన్నికల ప్రక్రియ ద్వారా గవర్నర్ ఎన్నిక కానప్పటికీ రాజ్యాంగబద్ధంగా ఆయనకు కొన్ని అధికారాలు ఉంటాయి. వాటిని శాసనసభ చట్టాలు రూపొందించకుండా అడ్డుకునేందుకు ఉపయోగించే అధికారం గవర్నర్‌కు లేదు. పార్లమెంట్ ప్రకారం అధికారం అనేది ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకే ఉంటుంది. రాష్ట్రపతి నియమించిన గవర్నర్ రాష్ట్రానికి నామమాత్రపు అధిపతిగా మాత్రమే వ్యవహరిస్తారు. రాష్ట్రం లేదా దేశానికి సంబంధించి పాలనాపరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వాలకు మాత్రమే ఉంటుంది. ఈ విధానమే ప్రజాస్వామ్య సుస్థిరతకు పునాది. రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే రాజ్యాంగపరమైన నిర్ణయాలకు గవర్నర్ మార్గదర్శిలా మాత్రమే వ్యవహరించాలి అని సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం 27 పేజీల తీర్పులో పేర్కొంది. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానించిన బిల్లులను ఉద్దేశపూర్వకంగానే గవర్నర్‌లు ఆమోదించడంలేదని పంజాబ్ సహా తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం నవంబరు 10న పంజాబ్ గవర్నర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గత వారం కేరళ, తమిళనాడు పిటిషన్లపై విచారణ సందర్భంగా మూడేళ్లుగా ఏం చేస్తున్నారని? తమిళనాడు గవర్నర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. మరోవైపు పెండింగ్ బిల్లులపై జాప్యానికి గల కారణాలు తెలియజేయాలని కేరళ గవర్నర్, కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# భారత్‌లోని అఫ్ఘాన్ ఎంబసీ మూసివేత



**న్యూఢిల్లీ, నవంబర్ 24:** భారత్‌లో తమ కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లు అఫ్ఘనిస్తాన్ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎంబసీ ప్రకటించింది. దీంతో 2023 నవంబర్ 23 నుంచి దేశంలో తమ దౌత్య కార్యాకలాపాలు నిలిచపోనున్నట్లు తెలిపింది. వాస్తవానికి సెప్టెంబర్ 30 నుంచే అఫ్ఘాన్ ఎంబసీ కార్యకలాపాలు భారత్‌లో నిలిచి పోయాయి. కానీ భారత ప్రభుత్వం నుంచి ఆశించిన సహకారం అందకపోవడంతో శాశ్వత మూసివేతకు నిర్ణ యం తీసుకున్నామని ఎంబసీ ప్రకటించింది. దౌత్య అధికారుల్లో కొంతమంది తాలిబన్ ప్రభుత్వానికి విధేయత ప్రకటించడంతో అంతర్గత కలహాలు తలెత్తినట్లు ఆరోపణలు వచ్చే అవకాశం ఉందని ఎంబసీ తమ ప్రకటనలో పేర్కొంది. ఇదే ఢిల్లీలో రాయబార కార్యాలయ మూసివేతకు కారణమనే వార్తలు రావచ్చని తెలిపింది. కానీ తమ విధానాల్లో విస్తృత మార్పుల వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెప్పింది. భారత్‌లోని అఫ్ఘాన్ పౌరులకు ఎంబసీ కృతజ్ఞతలు తెలిపింది. తమను అర్థం చేసుకుని సహకరించారని ప్రకటనలో పేర్కొంది. కాబుల్‌లో చట్టబద్ధమైన ప్రభుత్వం లేకపోయినా పరిమిత వనరులు, అధికారాలతోనే వారి సంక్షేమానికి కృషి చేశామని వివరించింది. గత రెండేళ్ల నుంచి భారత్‌లో అఫ్ఘాన్ వాసుల సంఖ్య గణనీయంగా పడిపోయిందని వెల్లడించింది. శరణార్థులు, విద్యార్థులు, వ్యాపారులు దేశాన్ని వీడారని పేర్కొంది. అలాగే 2021 ఆగస్టు తర్వాత చాలా పరిమిత సంఖ్యలో కొత్త వీసాలను జారీ చేసినట్లు తెలిపింది. భారత్‌లో గత ఆఫ్గాన్ రిపబ్లిక్‌కు సంబంధించిన దౌత్య అధికారులు ప్రస్తుతం ఎవరూ లేరని ప్రకటనలో ఎంబసీ పేర్కొంది. వారంతా ఇతర దేశాలకు సురక్షితంగా చేరారని తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో ఉన్న వ్యక్తులు తాలిబన్ ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేస్తున్నారని పేర్కొంది. తమ కార్యకలాపాలను పూర్తిగా భారత ప్రభుత్వానికి అప్పగించామని తెలిపింది. తాలిబన్ దౌత్య అధికారులకు అనుమతి ఇవ్వడమా లేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడమా అనే అంశాన్ని ప్రభుత్వ నిర్ణయానికి వదిలేస్తున్నామని పేర్కొంది. అఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ల ప్రభుత్వాన్ని భారత్ ఇంకా గుర్తించేలదు. ఈ క్రమంలోనే ఆ దేశ రాయబార కార్యాలయానికి సంబంధించి భారత్ నిర్ణయాలు తీసుకోవడం లేదు. దీంతో తమ పట్ల భారత్ నిర్లక్ష్యం వహిస్తోందంటూ ఎంబసీ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. 2021 ఆగస్టులో అఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లు అధికారం చేజిక్కుంచుకున్నారు.

## ముంబయి ఎయిర్‌పోర్ట్‌కు బెదరింపు మెయిల్, మిలియన్ డాలర్లు చెల్లించాలని డిమాండ్!



**ముంబయి, నవంబర్ 24:** మహారాష్ట్రలోని ముంబయి విమానాశ్రయానికి బెదిరింపు మెయిల్ రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. వచ్చే 48 గంటల్లో ఒక మిలియన్ డాలర్ల బిట్‌కాయిన్ల రూపంలో చెల్లించకపోతే విమానాశ్రయంలోని టర్మినల్ నెం.2 పేల్చేస్తామని ఆగంతకులు బెదిరించారు. ఈ మేరకు ఎయిర్‌పోర్టు ఫీడ్‌బ్యాక్‌కు గురువారం మెయిల్ పంపించారు. 24 గంటల తరువాత మరో మెయిల్ పంపిస్తామని కూడా నిందితులు తెలిపారు. దీంతో విమానాశ్రయ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్‌అంబానీకి కూడా ఇటీవల బెదిరింపు మెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. రూ.20కోట్లు ఇవ్వకపోతే అంబానీని హత్య చేస్తానంటూ ఓవ్యక్తి మెయిల్ పంపించాడు. ఆ తరువాత రూ.200 కోట్లు, రూ.400కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు తెలంగాణకు చెందిన ఓ యువకుడిని అరెస్టు చేశారు.

## మిడిల్ ఈస్ట్‌లో జిపిఎస్ సిగ్నల్స్ కోల్పోతున్న విమానాలు: డిజిసిఎ ఆందోళన



**న్యూఢిల్లీ, నవంబర్ 24:** మధ్యప్రాచ్యం ప్రాంతాలపై ఎగురుతున్న పౌరవిమానాలు జిపిఎస్ సిగ్నల్స్‌ను కోల్పోతున్నాయి. ముఖ్యంగా ఇరాన్ సమీపంలో ఈ సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది. గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ సిగ్నల్స్ జామింగ్, స్పూఫింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థలను అలర్ట్ చేసింది. అలాగే దీనిని నివారండంతోపాటు విమానాలకు వాటిల్లే ముప్పును ఎదుర్కొనేందుకు తగిన సూచనలు జారీ చేసింది. జిపిఎస్ వ్యవస్థల పర్యవేక్షణ, విశ్లేషణ నెట్‌వర్క్‌ను రూపొదించాలని కోరింది. కాగా, ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం నేపథ్యంలో మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో పలు దేశాలు మిలిటరీ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్‌లను యాక్టివేట్ చేశాయి. దీనివల్ల ఆ ప్రాంతం మీదుగా వెళ్లే విమానాల్లోని జిపిఎస్ వ్యవస్థలు సరిగా పనిచేయడంలేదు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ నెలాఖరులో ఇరాన్‌కు సమీపంలో ప్రయాణించిన పలు వాణిజ్య విమానాలు దారి తప్పాయి. స్పూఫింగ్‌కు గురైన ఒక విమానం అనుమతి లేకుండా ఇరాన్ గగనతలంలోకి ప్రవేశించింది. మరోవైపు రద్దీగా ఉండే వాయు మార్గమైన ఉత్తర ఇరాక్, అజర్‌బైజాన్, ఎర్బిల్ సమీపంలో చాలా విమానాలు జిపిఎస్‌నుకోల్పోయాయి. సెప్టెంబర్‌లో 12 సంఘటనలు నమోదయ్యాయి. తాజాగా నవంబర్ 20న టర్కీ రాజధాని అంకారా సమీపంలో ఒక విమానంలో ఈ సమస్య తలెత్తింది. ఈ నేపథ్యంలో పౌరవిమానాలు జిపిఎస్ సిగ్నల్స్ కోల్పోవడంపై డిజిసిఎ ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ మార్గదర్శకాల మేరకు భారతీయ ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థలను దీని గురించి అప్రమత్తం చేసింది.

# చెరువు విస్తరణ, అండర్ డ్రైయినేజికి రూ.186కోట్లు మంజూరు: ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు



**ప్రభాతవార్త - నరసాపురం.** జిల్లాలోని నరసాపురం మున్సిపాలిటీలో 70 సంవత్సరాలుగా సమస్యాత్మకంగా వున్న కుళాయి నీరు సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రెయినేజిలకు చెక్ పెడుతు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్.ఎల్.ఎ. ముదునూరి ప్రసాదరాజు రూ. 186 కోట్లు మున్సిపాలిటీకి మంజూరు చేయించారు. మంచినీటి చెరువు విస్తరణ నూతన పైప్‌లైన్ గొట్టాల మార్పు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం తదితర పనులకు రూ. 82 కోట్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజి నిర్మాణానికి రూ. 84 కోట్లు వచ్చాయని ఆయన తెలుపారు. స్థానిక ఒకటి,రెండు వార్డులకు సంబంధించి శుక్రవారం శ్రీహరిపేటలో జరిగిన జగన్ మళ్ళీ ఎందుకు అవసరం కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన అమలు జరుగుచున్న సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయే రోజుల్లో జగన్‌కు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. జనవరి 1 నుంచి నెలకు రూ. 3,000/- పెన్షన్ ఇస్తారని తెలిపారు.నరసాపురం నియోజక వర్గంలో ఇల్లులేని పేదలను గుర్తించి 4,500 మందికి ఇళ్ళ స్తలాలు ఇవ్వడం జరిగిందని ఇందుకు 100 ఎకరాలు సేకరించి లేఅవుట్ చేసామని మౌలిక వసతుల కల్పన కూడా జరిగిందన్నారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ, కమీషనర్ డా. కె. వెంకటేశ్వరరావు, బూసారపు జయప్రకాష్, వై.కె.ఎస్. బొంతు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జన నీరాజనంలో వైఎస్సార్సీ సామాజిక బస్సు యాత్ర

## -శ్రీశైలం నియోజకవర్గంలో పది వేల మందితో భారీ సభ



**ఆత్మకూరు,నవంబర్ 24,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వై.యస్.ఆర్.సి.పి.ప్రభుత్వం బడుగు బహీన వర్గాలకు చేసిన మేలును మరో సారి ప్రజలకు వివరించేందుకు సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా అణగారిన వర్గాలలోని ఎసీ్స,ఎస్టీ,,బీసి, మైనార్టీలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్దితో పాటు చట్టసభలతో పాటు స్తానిక సంస్థల్లో కల్పించిన అవకాశాలను ప్రతి నియోజకవర్గానికి వెళ్ళి వివరిస్తూన్నారు. నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులు కట్టబెట్టి సమాజంలో ప్రత్యేక గుర్తింపు కలిపించింధి. చేసిన మంచిన వివరించేందుకు ఏర్పాటు చేసిన సామాజిక సాధికార బస్సు యాత్ర శుక్రవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు మండ పరిధిలోని వై.యస్.ఆర్.స్మృతి వనంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాదాపు 5కి.లో మీటర్ల మేరకు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు వై.యస్.ఆర్.స్మృతి వనంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి రాష్ట్ర మంత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం స్మృతి వనంలో ముస్లీం మైనార్టీ ఎస్టీ ఎస్సీ బీసి సామాజిక వర్గం సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎథిక్ కమిటీ ఛైర్మన్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, యువనాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటి సి.యం.నంద్యాల జిల్లా ఇన్‌చార్జి అంజాద్‌బాష, రాష్ట్ర మున్సిపల్ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్, నంద్యాల ఎం.పి.పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల పార్లమెంట్ మాజీ ఎం.పి,బుట్టారేణుక, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, కరూ్నలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, నారాయణస్వామి సమావేశంలో ముస్లీం ఎస్టీ,ఎస్సీ,బీసి సంఘం నాయకులు మంత్రులకు తమతమ సమస్యలను విన్నవించుకున్నారు. రాష్ట మంత్రుల సమావేశంలో మాట్లాడుతు జగన్‌మోహాన్‌రెడ్డి మళ్ళి ఎందుకు సి.యం.కావాలో అందుకు మనం చేయవలసిన కృషిని వారికి వివరించారు. సి.యం.జగన్‌మోహాన్‌రెడ్డి ఒక ప్రత్యేక లక్ష్యంతో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. సాయంత్రం అయిదు గంటలకు ఆత్మకూరు పట్టణంలో గౌడు సెంటర్‌లో బస్సు యాత్ర సభను ప్రారంభించారు. ముందుగా నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి రాష్ట ప్రజలకు అన్ని రంగాలలో పెద్దపీఠ వేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో బడుగు బలహీనవర్గాలకు అండగా నిలవడంతో వైసిపి సామాజిక బస్సు యాత్రకు జననీరాజనం పట్టారు. బస్సు యాత్ర 10 వేల మందితో విజయవంతం అయిందన్నారు. బస్సు యాత్ర ముందుబాగంలో భారీ ఎత్తున బాణాసంచా పేల్చి కార్యకర్తలు పెద్దఎత్తున సంభరాలు చేశారు.సభా వేదికకు రావడానికి సుమారు రెండు గంటల సమయం పట్టింది. నియోజకవర్గంలో అయిదు మండలాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు మహిళలు తరలిరావడంతో సభ విజయవంతం కావడంతో రాష్ట మంత్రులు హార్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆత్మకూరు మున్సిపల్ ఛైర్మన్ డా.మారూఫ్‌యాసియా, మండల యం.పి.పి.నల్లకాలువ తిరుపాలమ్మ, వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వైఎస్సార్సీలో చేరిన జనసేన నేతలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సిఎం జగన్



**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో జనసేన పార్టీకి మరో షాక్ తగిలింది,పార్టీలో ఇటీవలి వరకు కీలకంగా వ్యవహరించిన జనసేన మాజీ ఇన్‌చార్జీ మేడా గురుదత్త ప్రసాద్ రాష్ట్ర సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్ పార్టీలో చేరారు. గురుదత్తతో పాటు మరి కొందరు జనసేన నేతలు కుడా వైకాంగ్రెస్ పార్టీ చేరారు.వారికి కండువాలు కప్పి వైకాం గ్రెస్ పార్టీ ట్లోకి ఆహ్వానించారు. తూరు ్పగోదావరి జిల్లా రాజానగరం జనసేన మాజీ ఇన్‌చార్జ్ మేడా గురుదత్త ప్రసాద్ వైకాంగ్రెస్‌లో చేరారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో గురుదత్త ప్రసాద్‌తో పాటు జనసేన నాయకులు మండపాక శ్రీను, ఆడబాల సత్యనారాయణ, వడ్డి చిన్నా,నాగవరపు భానుశంకర్. వల్లేపల్లి రాజేష్, చొంగా మణికంఠ వైకాంగ్రెస్ చేరారు.ఈ కార్యక్రమంలో సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొ్నన్నారు.

# సిఎం జగన్ బెయిల్ కొనసాగింపు కేసులో ఆయనతో సహా సిబిఐ, ప్రతివాదులందరికి సుప్రీంకోర్టు నోటీసులు

**విజయవాడ,నవంబర్24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ ఎంపీ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది.జగన్,సీబీఐ సహా ప్రతివాదులందరికి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ పంకజ్ మిత్తల్ నేతృత ్వంలోని ధర్మాసనం నోటీసులు ఇచ్చింది.గత పదేళ్ళగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, అధికారంలోకి వచ్చాక సాక్ష్యాలు చెరిపేస్తు న్నారని,వెంటనే బెయిల్: రద్దు చేయాలని ఎంపీ రఘురామ పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది,సాక్ష్యాలు చెరిపేస్తు న్నారు అనటానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా? అని ధర్మాసన పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది.జగన్‌కు బెయిల్ మంజూరు చేసిన తరువాత, దర్యాప్తు సంస్థలు ఉన్నత న్యాయస్థానం లో సవాలు చేయలేదని కోర్టు దృష్టికి తీసుకునివచ్చారు.దీంతో ప్రతివాదులందరికి నోటీసులు జారీ చేయాని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది.

# 26న కార్తీకపౌర్ణమి కోటి దీపోత్సవం



సహస్ర లింగార్చనలో శ్రీ స్వామివారి అలంకారం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 24, ప్రభాతువార్త' :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా ఈనెల 26 ఆదివారం నాడు కోటి దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర భ్ంగా పౌర్ణమి పర్వదినాన ఆలయంలో విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. అలాగే 27 సోమవారం ఉదయం 7 గంటలకు గిరి ప్రదక్షిణ వుంటుందన్నారు. బెజవాడ దుర్గమ్మ ఆలయంలో భవానీ మాలధారణకు వచ్చే భక్తుల సందడి పెరిగింది. 2వ రోజు శుక్రవారం పెద్దఎత్తున తరలి వచ్చి భవానీ మాలధారణలు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. ఈ సందర భ్ంగా శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర ఆర్జిత సేవలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అర్చకస్వాములు లోకసంక్షేమార్ధం సహస్ర లింగార్జనను శుక్రవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యా కాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వ హించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

# సమసమాజ స్థాపనకు పాటుపడుతున్న సిఎంను సైకో అంటే ఆ సైకో పాలనే కావాలంటాం : రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు



**జగ్గయ్యపేట, నవంబర్ 24, ప్రభాతవార్త :** స్వతంత్ర భారతావనిలో ఏడు దశాబ్దాలుగా పరిపాలించిన వారంతా ప్రజల్ని వర్గాలుగా విభజించకుండా పరిపాలించలేక పోయారని, అధికారం అనుభవించారని, నేటి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వర్గాలకు అతీతంగా అన్ని వర్గాలు తనవైనవే అన్నట్లు సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తుంటే ఓర్వలేని వారు సైకో అంటున్నారని రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం బలుసుపాడు రోడ్ కూడలిలో ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఏర్పాటుచేసిన సామాజిక సాధికార యాత్ర, భారీ బహిరంగ సభ దిగ్విజయ మయ్యింది, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి మహిళలతో సహ తరలివచ్చిన ప్రజానీకంతో సభావేదికకు మూడు పక్కల గల ప్రధానరహదార్లు ప్రజలు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ శ్రేణులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బస్సు యాత్ర కార్యక్రమాలు ఎన్నికల ప్రచారసభను మించిపోయాయి. బస్సు యాత్రకు ముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాకారుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణం నుండి బలుసుపాడు రోడ్ కూడలివరకు జరిగిన ప్రదర్శన సందర్శకులకు కనువిందు చేసింది. సభలో మంత్రి ధర్మాన ప్రసాదరావు, వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ప్రజలకు జరిగిన మేలు వివరించేందుకే సామాజిక సాధికార బస్సు యాత్ర జరుగుతుందని సభకు అధ్యక్షత వహించిన ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. సమాజంలో అణగారిన వర్గాలు ఉన్నాయి, ఎవరు వెనుకబడి ఉన్నారని సర్వేచేసి తదనుగుణంగా బిసి, ఎస్‌టి, ఎస్‌సి, మైనార్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నారన్నారు. మహిళా సాధికారతకు దివంగత సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతో కృషిచేశారన్నారు. నేటి ముఖ్యమంత్రి జగనన్న కూడా మహిళా సాధికారత, బలహీన వర్గాలకు చేయూతనందిస్తున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు కన్న పరిపాలనను జగనన్న అమలుచేస్తూ అందరి ఆత్మాభిమానాన్ని కాపాడుతున్నా రన్నారు. రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు సమాజంలోని అన్ని వర్గాల మేలు కోరే సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. రాజకీయ చైతన్యం కోరేవారు కొంచెం దృష్టిపెట్టి నేడు సమాజంలో నెలకున్న పరిస్థితులను గమనించాలని కోరారు. అర్హత కలిగివున్న వారు ఆత్మాభిమానాన్ని చంపుకుని ఎవరి వద్ద తలదించకుండా తమ హక్కును సాధించే అవకాశం ఈప్రభుత్వం కల్పించిందన్నారు.ఏవర్గం లేకుండా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చంద్రబాబు వర్గాలను, పార్టీలను తప్పుదారి పట్టించారన్నారు.

జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న ఏపథకం బాగా లేదో చంద్రబాబు చెప్పగలరా అని ప్రశ్నించారు. పాలకులు ఎప్పుడూ ప్రజల జీవనప్రమాణాలను పెంచేందుకు కృషిచెయ్యాలన్నారు. రాష్ట్రంలో 32 లక్షల ఇండ్లను జగన్మోహనరెడ్డి ప్రజలకందించారని, 14 ఏండ్లు పరిపాలించిన చంద్రబాబు ఎంత మందికి ఇచ్చారో చెప్పాలనా ్నరు. సమసమాజ స్థాపనకు, వ్యవస్థను పునర్నిర్మిస్తున్న నేతను సైకో అంటే మాకు సైకో పరిపాలనే కావాలని చమత్కరించారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం, విద్య మనకు లభిస్తుందన్నారు.

# ఎస్ఐ నియామకాలపై రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక నిర్ణయం

**- హైకోర్టు నియమించే బృందం సమక్షంలో తిరిగి అభ్యర్థుల ఎత్తు కొలత**

**- పిటిషన్‌దారుల ఆరోపణ తప్పని రుజువైతే ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా**

విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో ఎస్ఐ నియామకాలపై ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక నిర్ణయం తీసుకుంది.అభ్యర్థుల ఎత్తు విషయంలో అవకతవకలు జరిగాయనే అంశంపై హైకోర్టు నియమించే బృందం సమక్షంలో అభ్యర్థులకు తిరిగి ఎత్తు కొలుస్తామని డివిజన్ బెంచి న్యాయమూర్తి తెలిపారు.ఈ సందర్భంలో అభ్యర్థులు తప్పుడు ఆరోపణలు చేసినట్లు నిరూపితమైతే ఒక్కో అభ్యర్థికి రూ.లక్ష చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరించింది.ఈ నెల 29న ఎంతమంది హాజరవుతారో తెలపాలని పిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 29కి హైకోర్టు వాయిదా వేసింది.అంతకు ముందు ఏపీలో ఎస్ఐ నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేసింది.

# ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో వ్యవహరించండి

## - ప్రధాని మోడీ పర్యటనపై సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులకోసం రెండురోజులపర్యటననిమిత్తం తిరుమలకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాల్లో అధికారులు ప్రణాళికాబద్ధంగా,సమన్వయంతో వ్యవహరించాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. 26వతేదీ సాయంత్రం 6.30గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకుని, రాత్రి 8గంటలకు తిరుమలకు విచ్చేస్తారని, ఏర్పాట్లు, సదుపాయాలు,ఆయన భద్రతా పరంగా జిల్లా యంత్రాంగం,టిటిడి ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రదాని పర్యటన సమయంలో భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు. వచ్చే భద్రతా సిబ్బందికి,రాష్ట్రప్రభుత్వం అధికార యంత్రాంగానికి సకల సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతినుండి సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ,



జిల్లా రెవెన్యూ అధికారి పెంచలకిషోర్ పాల్గొని ఏర్పాట్ల గురించి వివరించారు. ప్రధానమంత్రి మోదీ భద్రత అధికారులు శుక్రవారం సాయంత్రం తిరుమలకు చేరుకుని పర్యటన ఏర్పాట్లు, భద్రతా అంశాలపై సమీక్షించారు.

# మీ ఎక్స్‌పైరీ డేట్ 3 నెలలే

## -టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్

అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోవైకాపా పాలన తీరును ప్రశ్నిస్తూ టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ శుక్రవారం స్పందించారు..ఈమేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు.' నిన్ను మేం సైకో అని ఊరికే అనలేదు' అని వ్యాఖ్యానించారు. ప్రజారాజధాని అమరావతిలో సెక్రటేరియట్‌ను టిడిపి ప్రభుత్వం కట్టిందన్నారు. అందులో కూర్చొని ఇదేం రాజధాని అంటూ జగన్ అంటున్నారని,. విశాఖను రాజధాని చేస్తానంటున్నారని అన్నారు. కోర్టుల ఆదేశాలున్నా..వ్యవస్థల్ని బెదిరించి దొడ్డిదారిన ప్రభుత్వ కార్యాలయాల్ని తరలించేందుకు సిఎం జీవోలను ఇప్పిస్తారంటూ దుయ్యబట్టారు. ఐటి డెవలప్‌మెంట్ కోసం టిడిపి సర్కారు కట్టిన మిలీనియం టవర్‌ను ఖాళీ చేయించి, వేల కోట్ల ఆదాయంతెచ్చి పెట్టే కంపెనీలను పక్కరాష్ట్రాలకు సిఎం తరిమేస్తున్నారంటూ విమర్శించారు. వేలాది మందికి ఉద్యోగాలు లేకుండా చేశారని, రుషికొండను ధ్వంసం చేశారని, కైలాసగిరిని నాశనం చేశారన్నారు. విశాఖను విధ్వంసం చేసి ఆ శిథిలాలపై కూర్చొని ఏంచేస్తారంటూ ప్రశ్నించారు.. ఇంతా చేస్తే జగన్ పాలన ఎక్స్‌పైరీ డేట్ 3నెలలు మాత్రమే అని చెప్పారు..' మూడు నెలల మీ ముచ్చట ప్రజల సొమ్ము వేలకోట్లు తగలేస్తున్నారంటే సైకోఅనే పిలవాలి' ..అంటూ లోకేష్ పేర్కొన్నారు.

### సంగం డెయిరీని కబ్జా చేయాలని చూశారు...కానీ కుదరలేదు:

సంగం డెయిరని కబ్జా చేయాలని చూశారని, కానీ అది కుదరలేదని లోకేష్ వ్యాఖ్యానించారు.. సర్కారు కబ్జాలకు అడ్డుపడిన టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్రపై సైకో జగన్ కక్షకట్టారని, నరేంద్రపై తప్పుడు హత్యాయత్నం కేసు జగన్ నమోదు చేయించగా,. హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారన్నారు. నరేంద్ర బెయిల్ వచ్చే లోపే అక్రమ అరెస్టుకు యత్నించటం జగన్ సైకోయిజానికి పరాకాష్ట అని లోకేష్ పేర్కొన్నారు. నరంద్రపై వైకాపా పెడుతున్న తప్పుడు కేసులు, నిర్బంధాలు, దాడులను తీవ్రంగా ఖండిస్తున్నారని లోకేష్ తెలిపారు.

# హైకోర్టును ఆశ్రయించిన యూట్యూబర్ నాని

## విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదం కేసు.. 27కి విచారణ వాయిదా

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఫిషింగ్ హర్బర్‌లో అగ్ని ప్రమాదం ఘటనలో పోలీసులచే అనుమానితుడిగా విచారణ ఎదుర్కొన్న లోకల్ బాయ్ పేరుతో ప్రచారంలోకి వచి్చర నాని అనే యూట్యూబర్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనను అన్యాయంగా కేసులో ఇరికించే ప్రయత్నం పోలీసు చేసిందని.మూడు రోజులు తమ అదుపులో ఉంచుకుని చిత్రహింసలకు గురి చేసారని ఆయన హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో అభియోగించారు.తనకు రక్షణ కల్పించడంతో పాటుగా,తనపైన కుటుంబ సభ్యులపై పోలీసు చర్యలపై తగిన రీతిలో స్పందించాలని కోరారు.ఈ కేసును విచారణకు స్వీకరించిన హైకోర్టు.తదుపరి విచారణను ఈ నెల 27కి వాయిదా వేసింది. కోర్టులో న్యాయపరమైన వ్యవహారాలు పూర్తయిన అనంతరం కోర్టుకు సమీపంలో మీడియాతో మాట్లాడారు.తనకు ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని కోర్టులో తెలిపినట్లు చేప్పారు.అగ్ని ప్రమాదం జరిగిన రోజు తాను బోట్లు తగులబడుతుండగా ఎవ్వరో ఇచ్చిన సమాచారం మేరకు అక్కడకు చేరుకున్నానని తెలిపారు.అంతకు ముందు తాను మిత్రులతో కలిసి ఏ పార్టీలో పాల్గొన్నానని తెలిపారు.నేను పార్టీ ఇచ్చిన ప్రాంతంలో సీసీ టీవీ ఫూటేజ్ పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు.తాను పార్టీలో మిత్రులతో కలసి మద్యం తాగానన్నారు.రాత్రి 11,45 గంటలకు ఫోన్ వస్తే సంఘటన స్థలానికి వెళ్ళి ప్రమాదాన్ని వీడియో తీసానన్నారు.తద్వారా ప్రభుత్వానికి విషయం చెప్పటానికి మాత్రమే తాను ప్రయత్నం చేసానన్నారు.అయితే వీడియోలు తీస్తున్న తనను కొందరు కొట్టే ప్రయత్నం చేసారన్నారు.వీడియో తీసిన తరువాత నేను కుడా సహాయకచర్యల్లో పాల్గొన్నారు.తాను వీడియో పోస్టు చేసిన తరువాత పోలీసుల నుంచి ఫోన్ వచ్చిందని తెలిపారు.లోకల్‌బాయ్ నాని నువ్వేనా విచారణ రావాలని పిలిచారని తెలిపాడు.అక్కడ నేనే బోట్లు తగలబెట్టానని తనపై చేయి చేసుకున్నారని తెలిపారు.మూడు రోజుల పాటు నిర్బందించి,హింసారన్నారు.గర్భిణీ అయిన తన భార్య ఈ ఘటనతో మానసికంగా ఇబ్బంది పడిందన్నారు.కోర్టు ఆదేశాలతో తనను వదిలారన్నారు.కోర్టును ఆశ్రయించకుంటే తనను ప్రాణాలతో ఉంచేవారు కారన్నాడు,





# హైకోర్టు తీర్పుల్ని ధిక్కరిస్తూ ప్రభుత్వ కార్యాలయాల తరలింపు

**- స్వయం ప్రకటిత చక్రవర్తిలా జగన్‌రెడ్డి నియంత పోకడ**

**- అచ్చెన్నాయుడు నిశిత విమర్శ**



**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇక్కడే ఇల్లుకట్టుకున్నా. అమరావతినే రాజధానిగా కొనసాగిస్తానని చెప్పి జగన్‌రెడ్డి గత ఎనినకల్లో రాష్ట్ర ప్రజల్ని నమ్మించి మోసం చేశారని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆరోపించారు.. ఉత్తరాంధ్రకు మకాం మారుస్తున్నా.. ఉత్తరాంధ్ర ప్రజల జీవితాలు మార్చేస్తా.. అంటూ మరోమోసానికి ఆయన సిద్ధమయ్యారని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ తన నియంతృత్వ పోకడలను చాటుకుంటున్నారని దుయ్యబట్టారు.. గత ప్రభుత్వ హయాంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన మిలీనియం టవర్స్‌ను బలవంతంగా ఖాళీ చేయించటం జగన్‌రెడ్డి పెత్తందారీ విధానాలకు నిదర్శనమని అన్నారు. ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అకాశాలు నాశనం చేసి ఇక్కడకు సిఎం వచ్చి ఏం సాధిస్తారని అన్నారు. దాదాపు 40వేల కోట్ల విలువైన 70వేల ఎకరాల భూముల్ని ఉత్తరాంధ్రలో కబ్జా చేశారన్నారు.. విశాఖలోని ప్రభుత్వ భూముల్ని తాకట్టు పెట్టి రూ.25వేల కోట్ల అప్పులు తెచ్చుకున్నా రన్నారు.. ఐటీ కంపెనీలను తరిమేశారని, లులూ, ఆదానీ డేటా సెంటర్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కాండ్యుయెంట్ లాంటి ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులను దూరం చేశారనానరు. ఏం ఉద్ధరిద్దామని విశాఖకు మకాం మారుస్తున్నారో జగన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.. ఎన్నికల ముందు అమరావతే రాజధాని అని ప్రకటించి, అధికారంలోకి వచ్చాక భూములిచ్చిన రైతుల ఉసురు తీశారన్నారు.. దాడుల చేసి, కేసులు పెట్టి అరాచకం సృష్టించారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.. ఇపుడు ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయటానికి విశాఖకు మకాం మార్చాననిచెప్పటం హాస్యాస్పదం అని అన్నారు. జగన్‌రెడ్డి ఎన్ని మాయ మాటలు చెప్పినా, ఎన్ని కబుర్లు చెప్పినా నమ్మేందుకు ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా లేరని గుర్తుంచుకోవాలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# 3న కెసిఆర్ మళ్లీ సిఎం ఖాయం

## రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసి తీరుతాం

## కాంగ్రెస్ వస్తే మూడు గంటలే కరెంటు వస్తుంది

## నంగునూర్ బహిరంగ సభలో మంత్రి హరీశ్‌రావు



నంగునూర్ భారీ బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**నంగునూర్, నవంబరు 24, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గంలో తనతోపాటు పక్కనే ఉన్న హుస్నాబాద్, జనగామ, మానకొండూరు నియోజకవర్గాలలో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే కెసిఆర్ సిఎంగా ఉంటారు..కెసిఆర్ గెలిస్తేనే మనంతా సల్లంగా ఉంటామని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నంగునూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన భారీ రోడ్ షోలో అయన పాల్గొని అనంతరం నిర్వహించిన సభలో పాల్గొని మాట్లాడారు. పక్కనే ఉన్న అయా నియోజకవర్గాలలో సైతం బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపులో నంగునూర్ మండల ప్రజల పాత్ర ఉండాలన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటల కరెంటు వస్తుంది ఉన్న పథకాలు ఊడిపోతాయన్నారు.

రిస్కు వద్దును కుంటే కారుకే ఓటు వేయాలన్నారు. కెసిఆర్ వస్తేనే మళ్లి అభివృద్ధి జరుగుతుంది..సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సిద్దిపేటలో వెయ్యి పడకల అసుపత్రి నిర్మించుకున్నాం..అన్ని రకాల మంచి వైద్య సేవలు అందుతున్నాయన్నారు. సిద్దిపేట చదువులకు నిలయంగా మారిందన్నారు. సిద్దిపేటకు అనేక రకాల చదువులను తెచ్చుకున్నాం. నర్మెటలో మూడు వందల కోట్లతో అయిల్‌ఫామ్ కార్మగారం తెచ్చుకున్నామన్నారు. మీరు అంతా నా కుటుంబ సభ్యులుగా భావించి పని చేస్తున్నానని తెలిపారు. నంగునూర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. మూడో తేదీ తర్వాత సిఎం కెసిఅర్ అవుతుండు ప్రతి ఒక్కరికి రుణ మాఫీ చేసి తీరుతమన్నారు. ఇండ్ల స్థలాలు, ఇల్లు కట్టుకోవాల్సిన అవసరం ఉందని పేదలందరికీ ఇండ్లు కట్టి ఇస్తానని తెలిపారు. సిద్దిపేట అంటే గౌరవం ప్రత్యేక ఉందన్నారు. నేను ఏమి చేశానో మీకు తెలుసునని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో మొత్తం కరువే ఉండేదని నేడు సిఎం కెసిఆర్ పాలనలో కరువు పూర్తిగా పోయిందన్నారు. కాంగ్రెస్ వస్తే అన్ని సమస్యలే వస్తాయి. ప్రజలే నా దేవుళ్ళు, ప్రజలే నాకుటుంబ సభ్యులుగా భావించి సేవ చేశానని తెలిపారు. రోడ్లను ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు.
బిఆర్ఎస్ కొత్త మ్యానిఫెస్టో ఎంతో గొప్పగా ఉంది ప్రజలకు వివరించా లన్నారు. సభలో ప్రజాప్రతినిధులు అరుణదేవి, ఉమా, జాప శ్రీకాంత్‌రెడ్డి, మల్లయ్య, సారయ్య, లింగంగౌడ్, రమేష్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీకి చెందిన పలువురు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.

# రాష్ట్రంలో మరో రెండురోజులు వర్షాలు

## అత్యధికంగా దామరచర్లలో 27.5 మి.మీ. నమోదు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరు ములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపింది. తూర్పు, ఆగ్నేయ దిశల నుండి తెలంగాణ వైపునకు గాలు లు వీస్తున్నట్లు వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యం లో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ప్రజలకు అధికారులు సూచిం చారు. వర్షాల దృష్ట్యా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు కురిసే సమయంలో చెట్లు కింద ఉండకూడదని, ఇళ్ల నుండి బయటకు రాకూడదని హెచ్చరించారు. కాగా గత 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా సగటున 0.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోనే అత్య ధికంగా నల్లగొండ జిల్లా దామరచర్లలో 27.5 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డ యింది. అలాగే తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలో 15.9 మిల్లీ మీటర్లు, వరంగల్‌లో 10.2 మిల్లీ మీటర్లు, హన్మకొండలో 5 మిల్లీ మీటర్లు, సంగారెడ్డిలో 2.3 మిల్లీ మీటర్లు, సిద్ధిపేట్‌లో 3.6 మిల్లీ మీటర్లు, జనగామలో 7.1 మిల్లీమీటర్లు, భువనగిరిలో 12.9 మిల్లీమీటర్లు, హైదరా బాద్‌లో 14 మిల్లీమీటర్లు, రంగారెడ్డిలో 7.6 మిల్లీమీటర్లు, నల్లగొండలో 4 మిల్లీ మీటర్లు, సూర్యాపేట్‌లో 11.6 మిల్లీమీటర్లు, ఖమ్మం జిల్లాలో 8.7 మిల్లీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

# రూ.2,182 కోట్ల డివిడెండ్ చెల్లించిన ఎన్టీపిసి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి 2,182 కోట్ల రూపాయల మేర మధ్యంతర డివిడెండ్‌ను చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ దిగ్గజం నేషనల్ థర్మర్ పవర్ ప్లాంట్ (ఎన్టీపీసీ) ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం తెలి పిన వివరాల ప్రకారం.. 2023-24 సంవత్సరానికి సంబంధించి మొదటి మధ్యంతర డివిడెండ్‌ను ఈ నెల 23న విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది కంపెనీ చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 22.50 శాతం అని పేర్కొంది. తన పెట్టుబడి దారులకు స్థిరమైన రాబడిని అందించడంలో దాని అంకితభావాన్ని నొక్కి చెబుతూ డివిడెండ్‌లను చెల్లించడం ఇది వరు సగా 31వ సంవత్సరమని తెలియచేసింది. భారతీయ ఇంధన రంగంలో కీలకమైన విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉండటమే కాకుండా వ్యూహాత్మక కార్యక్రమాలను అమలుచేయడం ద్వారా బలమైన ఆర్థిక, స్థిరమైన వృద్ధిరేటును సాధిస్తున్నట్లు పేర్కొంది.




సమావేశంలో మాట్లాడుతున్న యోగేంద్రయాదవ్, ఎన్.సుకుమార్, జాహిద్ ఖాద్రీ, కిరణ్‌కుమార్ తదితరులు

# రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు కోరుకుంటున్నారు

## బిఆర్ఎస్‌పై సామాన్యుల్లో తీవ్ర అసంతృప్తి

## భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ ప్రొ.యోగేంద్రయాదవ్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం మారాలని ప్రజలు కోరుకుం టున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని భారత్ జోడో అభియాన్ (పౌర సమాజ వేదిక) జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్ అ న్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై సామాన్యులు అసం తృప్తితో ఉన్నారని అన్నారు. ఈ మేరకు శుక్రవారం భారత్‌జోడో అభియాన్ సంస్థ ఆధ్వ ర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ ఎన్నికలు మార్పు కోసం పౌర సమా జం పిలుపు' అనే అంశంపై తెలంగాణ పీపుల్స్ జేఏసీ నేత విస్సా కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజల సమస్యలపై పనిచేస్తున్న ప్రజా సంఘాలు, ఉద్యమ నాయ కులు బిఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేయొద్దని టిపిజేసీ, జాగో తెలంగాణ, ముస్లిం జేఏసీ వంటి వేదిక ద్వారా ప్రజలను కోరుతున్నామన్నారు. 12 నియోజకవర్గాల్లో పర్యటించి విస్తృతంగా ఓటర్లతో కలిసి మాట్లాడినట్లు తెలిపారు. తెలంగాణ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలకు కూడా టోన్‌సెట్ చేస్తాయని అత్యంత శక్తివంతంగా కనిపించే నాయకులు, ప్రభుత్వాలను కూడా సామాన్య ప్రజలు దించగలరని ఈ ఎన్నిక చూపిస్తుం దన్నారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపికి, బిజెపికి వేస్తే బిఆర్ఎస్‌కు వేసినట్లే అన్న సందేశాన్ని తెలంగాణ ఓటర్లందరికీ ఇస్తున్నామన్నారు. దేశంలో సమావేశంలో భారత్‌జోడో అభియాన్ జాతీయ ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ ఎన్.సుకుమార్, పంకజ్ పుష్కర్, జాగో తెలంగాణ నేత జాహిద్ ఖాద్రీ, అడ్వకేట్ జెఎసి నేత బివి శేషగిరి, ఆలిండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిది

- తెలంగాణ వచ్చాక అభివృద్ధిని చూడండి
- మంచిర్యాల జిల్లా ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్



శుక్రవారం ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శుక్రవారం మంచిర్యాల జిల్లాలో జరిగిన ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు వచ్చాక అభివృద్ధి ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని, ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అనేక పార్టీలు, వ్యక్తులు వస్తూ ఉంటారని, పార్టీల పరిస్థితిని,వ్యక్తుల గురించి పూర్తిగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఓటు వజ్రాయుధం లాంటిందని, తమ తల రాతలను మార్చేది ఓటేనని అది ఏదో సరదా కోసం వేసేది కాదని అన్ని ఆలోచించి, అభివృద్ధి చూసి ఓటు వేయాలని అన్నారు. ఎవరు అభివృద్ధి చేశారో, ఏ పార్టీని గెలుపించాలో లాభనష్టాలు చర్చించి ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని అన్నారు. పార్టీలు ప్రజల గురించి ఆలోచించి నప్పుడు మాత్రమే తమకు న్యాయం జరుగు తుందని అన్నారు. 50సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించాందని ఈ కాలంలో ప్రజా సంక్షేమమం ఎలా ఉండేదో ప్రజలకు తెలుసనని అన్నారు. కరెంటు సిరగా ఉండేదికాదని రైతుల పంటలకు సరిగా నీరులేక ఎండిపోయి రైతుల ఆత్మహత్యలు ఉండేవని అన్నారు. రైతు భీమా లేదని, కానీ నేడు రైతులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. రైతుబంధు, రైతుభీమాతో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే మంచిర్యాల జిల్లా ఏర్పాటు అయి ఉండేదా అని అన్నారు. మంచి ర్యాల జిల్లా ఏర్పడ డానికి ముఖ్య కారణ మని మీ ఎమ్మెల్యే జిల్లా నాయ కుల కృషేనని అన్నారు. ఆదిలాబాద్ దట్టమైన అడవి ప్రాంతం కావున అది ఎలాగో జిల్లాగానే ఉంది కాబట్టి మంచిర్యాల, నిర్మల్, ఆసిపాబాద్ నాలుగు జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉమ్మడి ఆదిలాబాద్‌లో నాలుగు జిల్లాలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆడపడుచులు ప్రసవం కోసం ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగే వృధా ప్రయాస తప్పిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వస్తువులు కల్పించామని ఆడపల్లి పుడితే 13000, మగపిల్లాడు పుడితే 12000 ఇవ్వడం జరుగుతుందన్నారు. వారికి ఎలాంటి కష్టం కలగకుండా అంబులెన్స్‌లో ఇంటి వద్దకు సుఖంగా చేరేలా చూస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతులకు 3గంటలు మాత్రమే కరెంటు ఇస్తాననడం వారి విజ్ఞతను తెలియజేస్తుందన్నారు. రైతుల కష్టాలు తీర్చడం కోసమే ధరణి పోర్టలన ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎలాంటి ఆక్రమాలు జరుగకుండా, రైతులకు సంబంధించిన సంక్షేమ పథకాలు వాటికి సంబంధించిన ప్రతిఫి, నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. పది సంవత్సరాల పానలో కరువులేదు, మత కల్లోలాలు లేవు, శాంతియుతంగా పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎలాంటి పాలనను అందించారో ప్రజలు గమినిస్తారని అన్నారు. సమాజంలో దళితులు ఆణచివేతకు గురవుతూనే వచ్చారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ పాలకులుదళితుల గురించి పట్టించుకుని ఉంటే ఈ దమనీయ పరిస్థితి ఉండేది కాదని, బిఆర్ఎస్ దళితులను అన్ని వధాల ఆదుకునేందుకు ముందుకు వస్తున్నామనానని. సన్న బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. గత కాంగ్రెస్ హాయంలో పెన్షన్ 200 ఉంటే ఇప్పుడు 2000 అయిందన్నారు. ప్రతి వారి గురించి ఆలోచించడం జరుగుతుందని అన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతులకు 24గంటల పాటు కరెంటు పోకుండా సాగుకు నీరందించే విధంగా చేస్తున్నామన్నారు.

# బిఆర్ఎస్‌తోనే సింగరేణికి మనుగడ

## గోదావరిఖని సభలో సిఎం కెసిఆర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి సిరిలొలికించే సింగరేణి బొగ్గు గనులు కొంగు బంగారంలా ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. శుక్రవారం నాడు గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రు స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సింగరేణి కాలరీస్ సంస్థ వేలాది మంది కార్మికులతో విజయవంతంగా కొనసాగుతుందని ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఏనాడు వెనుకంజ వేయలేదని ఆయన అన్నారు.
సింగరేణి కార్మికులకు ఈ మధ్యనే లాభాల వాటా, పిఎల్ఆర్ బోనస్ ఒక వెయ్యి కోట్ల రూపాయలు పంపిణీ చేసినట్లు సిఎం కేసిఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో సింగరేణి బొగ్గు గనులు నష్టాల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని సిఎం గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన ఈ పదేళ్ల కాలంలో సింగరేణి కార్మికులకు తిరిగి రావనుకున్న వారసత్వ ఉద్యోగాలు మరో రూపంలో సాధించామని ఆయన తెలిపారు. వారసత్వ ఉద్యోగాల పునరుద్ధర చేసి దాదాపుగా 15వేల మంది యువకులకు కొత్త ఉద్యోగావకాశాలు బిఆర్ఎస్ పార్టీ, టిబిజికెఎస్ సంఘం సాధించిందని సిఎం వివరించారు. సింగరేణి కార్మికులు ఇతర అలవెన్సులపై వస్తున్న ఆదాయం పన్ను మినహాయింపు చేయిస్తామని ఆయన తెలిపారు. ఈ మేరకు సిఎం మందమర్రి సభలో జరిగిన సభలో కూడా ఈ విషయం ప్రకటించారు. సింగరేణి కార్మికుల పక్షాన తాను ఉన్నానని తెలిపారు. అంతకు ముందు రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు వివరించారు.

# రేవంత్ సమక్షంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం కాంగ్రెస్‌లో చేరిక



పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అలంపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం

**హైదరాబాద్/ఇటిక్యాల, నవంబరు 24, ప్రభాత వార్త:** బిఆర్ఎస్ అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు.
సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ టిక్కెట్ల జాబితాలో ఆయన పేరు మొదట ఖరారు అయినప్పటికీ, చివరిక్షణంలో ఆయనకు బిఆర్ఎస్ అధిష్ఠానం బి ఫామ్ ఇవ్వలేదు. దీంతో ఆయన బిఆర్ఎస్‌కు దూరమయ్యారు. రెండుసార్లు ఎమ్మెల్యే గెలిచిన ఆయన బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

### ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం: మల్లు రవి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లో అమలు చేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్దమైనారు. దేశానికి కాంగ్రెస్ స్వతంత్ర్యం తీసుకొచ్చింది. తెలంగాణ స్వప్నంసాకరంచేసింది సోనియా గాంధీ మాత్రమే అని ప్రజలు భావిస్తున్నారు.
రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలకు మధ్య పోరు జరుగుతోందని ఆయన భాష్యం చెప్పారు. రానున్న ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

### కెసిఆర్ పెద్దదొంగ, కెటిఆర్ చిన్నదొంగ : ఎఐసిసి మీడియా ఇన్‌చార్జి అజయ్‌కుమార్

తండ్రీకొడుకులలో కెసిఆర్ పెద్ద దొంగ, కెటిఆర్ చిన్నదొంగ అని వీరిని ఎవ్వరు కాపాడలేరని ఏఐసిసి మీడియా ఇన్‌చార్జి అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ను ప్రశాంత్ కిషోర్ కాదు దేవుడు వచ్చి కూడా కాపాడలేరు. తెలంగాణలో రానున్న ఎన్నికలల్లో బిఆర్ఎస్ కు ఓటమి తప్పదని ప్రశాంత్ కిషోర్ తెలిపాడని ఆయన చెప్పారు. తెలంగాణ మేధావులు సచివాలయంకు రానిముఖ్యమంత్రిని ఇంటికి సాగనంపాలని చూస్తున్నారని ఆయన తెలిపారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పిస్తాం దళిత బంధు పేరుతో కెసిఆర్ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన అన్నారు.

## హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను అభ్యర్థులకు తెలపండి

### ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తుల చేసుకున్న వారి వివరాలు నియోజకవర్గంలో పోటీలో వుండే అభ్యర్థులకు సమాచారం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ కోరారు. హోమ్ ఓటింగ్‌లో ఓటు వేసేప్పుడు వీడియో చిత్రీకరణ చేయాలని కోరారు. ఓటు వేయకపోతే మీ పెన్షన్ ఆగిపోతుందని అధికార పార్టీ నేతలు వారిని భయబ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 80సంవత్సరాలకు పైబడిన వృద్దులు,వికలాంగులు ఓటు వేయడం కోసం మీ దగ్గరకు వస్తున్నామని ముందుగా సమాచారం ఇవ్వాలని కోరారు. హోమ్ ఓటుపై కాంగ్రెస్ నేతలకు సమాచారం ఇవ్వడంలేదు. నాలుగు రోజుల్లో ప్రచారం ముగుస్తుంది ఓటర్ స్లిప్‌లు ఇంకా పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదు. బిఎల్‌వోలు 26 సాయంత్రం కూడా పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ స్లిప్‌లు అందుబాటులో వుంచాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన ఎన్నికల సంఘానికి శుక్రవారం విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఆడిట్ వారోత్సవాలు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ విభాగం ఆధ్వర్యంలో ఆడిట్ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆడిట్ అండ్ అకౌంట్(ఎజి) కార్యాలయంలో వారోత్సవాల చివరి రోజు శుక్రవారం నాడు ముగిశాయి. అద్భుతమైన సంగీత ప్రదర్శనతో ముగింపు వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కమర్షియల్ ఆడిట్ విభాగం డైరక్టర్ జనరల్ ఎంఎస్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ జెఎస్ కరాపే, (ఖాతాలు, హక్కులు), ప్రిన్సిపల్ డైరక్టర్ ఆఫ్ ఆడిట్ (సెంట్రల్) అనింద్యదాస్ గుప్తా, ప్రిన్సిపల్ డైరక్టర్ ఆఫ్ ఆడిట్ (దక్షిణ మధ్య రైల్వే) సుహాసిని గోత్మారేతో పాటు ఎం నాగేశ్వర్‌రెడ్డి, ప్రియాంక ఎల్ నాయక్




తదితర అధికారులు పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ప్రియాంక ఎల్ నాయక్ అతిథిలు, ఇతర అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత విభాగం హెచ్‌ఓడీలు పలువురు ప్రసంగించారు. ఆడిటింగ్, అకౌంటింగ్ గురించి సాధారణ ప్రజలకు అవగాహన, చైతన్యం కలిగించేందుకు ఈ వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆడిట్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అవార్డులు, బహుమతులు ప్రదానం చేశారు.

# కాంగ్రెస్ నుంచి ఆదిలాబాద్ నేతల బహిష్కరణ: చిన్నారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న సంజీవరెడ్డిని, ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్, జిల్లా పార్టీ నేతలు భార్గవ్ దేశ్‌పాండే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాతలను కాంగ్రెస్ నుంచి బహిష్కరించారు. ఈమేరకు శుక్రవారం పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ప్రకటన చేశారు. బహిష్కరించిన అభ్యర్థి, జిల్లా కాంగ్రెస్ నేతలకు పార్టీ శ్రేణులు ఎవ్వరూ సహకరించకూడదని సూచిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు వద్ద 170 కిలోల గంజాయి స్వాధీనం

**శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త:** శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు టోల్‌గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేయగ రెండు కార్లలో 170 కిలోల గంజాయిని తరలిస్తుండగ పట్టుకున్నట్లు శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డులో గంజాయిని వాహనాల్లో కొందరు తరలిస్తున్నట్లు సమాచారం అందటంతో శామీర్‌పేట ఓఆర్ఆర్ టోల్‌గేట్ వద్ద రెండు కార్లను తనిఖీలు చేయగ గంజాయి పట్టుపబడినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఓఆర్ఆర్ రూట్‌లో రెండు కార్లలో గంజాయిని తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంతో పోలీసులు నిఘా పెట్టి పట్టుకోవటం జరిగిందన్నారు. బెలోనా కారులో, మారుతి స్విఫ్ట్‌కారులో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపారు. ఓఆర్ఆర్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగ ఉదయం 6గంటల సమయంలో ఒక బ్లూకలర్ మారుతి సుజికి , బెలోనా కారులో రెడ్‌కలర్ మారుత సుజికిలో వాటిలో తనిఖీలు చేయగ మొదటి కారులో ముగ్గురు ఎండి అయూబ్ షేక్ ముస్సా, సద్దాం హనీఫ్‌ఖాన్, సోహెల్ అహ్మద్ ఇస్తియాక్ మహారాష్ట్రకుచెందిన వారు అని, మరో కారులో సయ్యద్ రహీమ్ హైదరాబాద్ కార్లను తనిఖీ చేయగ ఓ కారులో 70ప్యాకెట్లలో గంజాయి ఉన్నట్లు, సుమారు 140కిలోలు ఉంటుందని, మరో కారులో తనిఖీ చేయగ 15ప్యాకెట్లు ఉన్నట్లు సుమారు 30కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆ రెండు కార్లలో సుమారు 170కిలోల గంజాయిని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అనుమానితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకున్న ఎస్ఐ, హోంగార్డు పట్టివేత

## మహిళ మిస్సింగ్ కేసు

### ఆసిఫాబాద్ జిల్లాలో ఎసిబి దాడులు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** మహిళ మిస్సింగ్ కేసులో అనుమానితుడుగా వున్న వ్యక్తిని ఎఫ్ఐఆర్‌లో నిందితుడుగా చేర్చకుండా వుండేందుకు 20 వేల రూపాయల లంచం తీసుకున్న ఎస్ఐతో పాటు అతని సహాయకుడుగా వున్న హోంగార్డును ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి పోలీసు స్టేషన్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. ఎసిబి డిజి రవి గుప్తా దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు వె ల్లడించారు. చింతలమానెపల్లిలోని దిమ్డా గ్రామంలో కొన్ని రోజుల క్రితం ఓ మహిళ కనిపించకుండా పోయింది. దీనిపై చింతలమానెపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు న మోదు కాగా ఈ కేసును ఎస్ఐ వెంకటేషం విచారిస్తున్నారు. ఈ కేసులో దిమ్డా గ్రామానికి చెందిన డోకె ప్రకాష్ అనుమానితుడుగా వున్నాడు. ఈ క్రమంలో ఎస్ఐ వెం కటేషం, ప్రకాష్‌ను పలుమార్లు విచారించి అతని సెల్‌ఫోన్‌ను కూడా జప్తు చేశారు. అయితే మహిళ కనిపించకుండా పోయిన ఉదంతంలో తన ప్రమేయం లేదని ప్రకాష్, ఎస్ఐ వెంకటేషంకు చెప్పినా అతను వినిపించుకోలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో నీపేరు లేకుండా వుండాలంటే 20 వేల రూపాయల లంచం ఇవ్వాలని, లేకుంటే జైలుకు వెళ్లాల్సి వుంటుందని ఎస్ఐ వెంకటేషం హెచ్చరించాడు. దీంతో ఈ విషయాన్నిబాధితుడు ప్రకాష్ నేరుగా జిల్లా ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. వారి సూచనల మేరకు శుక్రవారం మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో ప్రకాష్ 20 వేల రూపాయల లంచం సొమ్మును తీసుకుని పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ వెంకటేషంను కలువగా బయట తన సహాయకుడు హోంగార్డు అయిన జనార్ధన్ వున్నాడని, అతనికి ఇవ్వాలని చెప్పాడు. ఎస్ఐ వెంకటేషం సూచనల మేరకు బాధితుడు ప్రకాష్ 20 వేల రూపాయల లంచం సొమ్మును స్టేషన్ బయట వున్న హోంగార్డు జనార్ధన్‌కు ఇవ్వగా అతను ఈ నగదును జేబులో వేసుకున్నాడు. దీనిని కొంతదూరం నుంచి గమనిస్తున్న ఎసిబి అధికారుల బృందం రెప్పపాటులో హోంగార్డు జనార్ధన్‌ను పట్టుకుని లంచం సొమ్ము 20 వేల రూపాయలను జప్తు చేసుకుని, అతన్ని విచా రించగా ఎస్ఐ వెంకటేషం ఆదేశాల మేరకే తాను డబ్బులు తీసుకున్నానని చెప్పాడు. దీని తరువాత వెంటనే స్టేషన్‌లో వున్న ఎస్ఐ వెంకటేషంను ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. దీని తరువాత ఎస్ఐ వెంకటేషం, హోంగార్డు జనార్ధన్‌పై కేసు నమోదు చేసి కరీంనగర్ జిల్లా ఎసిబి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. కాగా సర్కారు కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే 1064 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఎసిబి డిజి రవిగుప్తా కోరారు.

# పదో సీజన్‌కు సిద్ధమైన కబడ్డీ మెగా లీగ్

## డిసెంబరు 2 నుండి ఫిబ్రవరి 21వ వరకూ పోటీలు
## జనవరి 19 నుండి 24 వరకూ హైదరాబాద్ వేదిక
## షెడ్యూల్ విడుదల చేసిన భారత్ కబడ్డీ అసోసియేషన్




**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** కబడ్డీ లీగ్ పదో సీజన్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఈ పదో సీజన్ డిసెంబరు 2వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. దాదాపు రెండున్నర నెలల పాటు ప్రేక్షకులను అలరించనున్న ఈ లీగ్ పోటీలు 2024 ఫిబ్రవరి 21న ముగియనుంది. ఈ సారి పోటీల్లో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి. ఇప్పటికే 9 సీజన్లు పూర్తి చేసుకున్న ఈ లీగ్ పోటీలు అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎకెఎఫ్ఐ) ఇప్పుడు పదో సీజన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ మెగా ప్రొపెషనల్ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ద్వారా గ్లోబల్ లెవల్లో పాపులర్ ఆటగా పదో సీజన్‌కు సిద్ధమవుతోంది. పోటీలకు సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ కబడ్డీ ఫెడరేషన్ ఖరారు చేసింది. డిసెంబరు 2 నుండి 7 వరకూ అహ్మదాబాద్‌లోను, 8 నుండి 13 వరకూ బెంగుళూరులోను, 15 నుండి 20 వరకూ పూనేలోను, 22 నుండి 27 వరకూ చెన్నైలోను, డిసెంబరు 29 నుండి 2024 జనవరి 3 వరకూ నోయిడాలోను, 5 నుండి 10 వరకూ ముంబై లోను, 12 నుండి 17 వరకూ జైపూర్‌లోను, 19 నుండి 24 వరకూ హైదరాబాద్‌లోను, 26 నుండి 31 వరకూ పాట్నాలోను, ఫిబ్రవరి 2 నుండి 7 వరకూ ఢిల్లీ వేదికగా ఈ పోటీలు జరగనున్నాయి. భారత్‌లో ఐపీఎల్, పీఎస్ఎల్ తర్వాత ఆ స్థాయిలో ఫాలోయింగ్ ఉన్న ప్రొపెషనల్ కబడ్డీ లీగ్ పోటీల్లోనూ ఆటగాళ్లపై కోట్ల వర్షం కురుస్తోంది. అయితే ఈ సీజన్లో ప్రైజ్ మనీ ఎంత అనే వివరాలు ఆసక్తిని రేపుతున్నాయి. ఈ మెగా లీగ్ పోటీల్లో విజేతతో పాటు, మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన అన్ని జట్లకూ ప్రైజ్ మనీ ఇవ్వనుంది. ఆటగాళ్లతో పాటు, రిఫరీలకూ కూడా ప్రైజ్ మనీ ఉంటుందని భారత్ కబడ్డీ ఫెడరేషన్ తాజాగా వెల్లడించింది. ప్రొఫెషనల్ కబడ్డీ లీగ్ పద సీజన్‌లో మొత్తం ప్రైజ్ మనీ 8 కోట్ల రూపాయలుగా ఉంది. ఐదో సీజన్ నుండి ప్రతీ సీజన్‌లోనూ మొత్తం ప్రైజ్ మనీని భారత్ కబడ్డీ ఫెడరేషన్ ఈ విధంగానే ప్రకటిస్తూ వస్తోంది. ఇందులో విన్నర్, రన్నరప్‌త పాటు, ఆరో స్థానం వరకూ నిలిచిన జట్లు, ఆటగాళ్లు, రిఫరీలకు ప్రైజ్ మనీని అందించనుంది. ఈ కబడ్డీ మెగా లీగ్ పోటీల్లో విజేతకు 3 కోట్ల రూపాయలు, రన్నరప్‌కు 1.8 కోట్ల రూపాయలు, మూడు, నాలుగు స్థానాలు వచ్చిన వాటికి ఒక్కొక్కరికి 90 లక్షల రూపాయలు, ఐదు, ఆరు స్థానాలకు సంబంధించి ఒక్కో జట్టుకు 45 లక్షల రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ ఉంటుంది. ఈ విధంగా మొత్తం 8 కోట్ల రూపాయల ప్రైజ్ మనీలో 7.5 కోట్ల రూపాయలను టాప్ 6 జట్లకు పంచుతారు. ఇక మిగిలిన 50 లక్షల రూపాయలను వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఆటగాళ్లు, రిఫరీలకు అందచేస్తారు. ఇందులో భాగంఒగా మోస్ట్ వాల్యబుల్ ప్లేయర్‌కు 15 లక్షల రూపాయలు, బెస్ట్ రైడర్‌కు 10 లక్షల రూపాయలు, ఏస్ డిఫెండర్‌కు 10 లక్షల రూపాయలు, ఉత్తమ డెబ్యుటెండ్‌కు 8 లక్షల రూపాయలు, బెస్ట్ రిఫరీ మేల్, ఫిమేల్‌కు ఒక్కొక్కరికి 3.5 లక్షల రూపాయలు చొప్పున ప్రైజ్ మనీని ఇవ్వాలని భారత్ కబడ్డీ ఫెడరేషన్ నిర్ణయించింది.



# డేవిస్ కప్‌లో వరల్డ్ నంబర్ 1గా జకోవిచ్

## నోరీపై నొవాక్ ఘన విజయం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక డేవిస్ కప్‌లో వరల్డ్ నెంబర్ 1గా నోవాక్ జకోవిచ్ జోరు కొనసాగిస్తున్నాడు. స్పెయిన్‌లో శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో బోరిటన్‌కు చెందిన కామెరూన్ నోరీపై గెలుపొందాడు. ఏకపక్ష పోరులో జకోవిచ్ 6-4, 6-4తో నోరీని చిత్తు చేశాడు. సింగిల్స్‌లో ఈ స్టార్ ప్లేయర్‌కు ఇది వరుసగా 21వ విజయం కావడం విశేషం. దాంతో బోరిటన్‌కు 2-0 ఆధిక్యంతో సెర్బియా జట్టు డేవిస్ కప్ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ మూడేండ్లలో ఆ జట్టుకు ఇది రెండో సెమీస్ కావడం గమనార్హం. మరో విషయం ఏమిటంటే జకోవిచ్‌కు ఈ టోర్నీలో ఇది 44వ విజయం. తద్వారా డేవిస కప్ చరిత్రలో విజయవంతమైన సెర్బియా ఆటగాడిగా జకోవిచ్ గుర్తింపు సాధించాడు. తదుపరి మ్యాచ్‌లో సెర్బియా, జన్నిక్ సిన్నర్ నేతృత్వంలోని ఇటలీతో తలపడనుంది.
దేశం తరపున ఆడటం ఎల్లప్పుడూ కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని ఈ సందర్భంగా జకోవిచ్ తెలిపాడు. సుదీర్ఘ టోర్నీలో తాము మంచి స్థితిలో ఉన్నామని, తర్వాత ఇటలీతో ఆడనున్నట్లు తెలిపాడు. ఇటలీ జట్టు బలమైనది అయినప్పటికీ తమ గెలుపు కోసం కోర్టులో సర్వశక్తులూ ఒడ్డుతామని మ్యాచ్ అనంతరం స్పష్టం చేశారు. కాగా మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై 2-1తో ఇటలీ గెలుపొందింది. ఈ వారంలోనే జరిగిన ఏటీపీ ఫైనల్స్‌లో జకోవిచ్, సిన్నర్ ఎదురుపడ్డారు. రెండు సెట్లలో ఆధిపత్యం చెలాయించిన జకోవిచ్ రికార్డు స్థాయిలో 7వ సారి ఛాంపియన్‌గా నిలిచాడు.

## చైనా మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్లోకి భారత్ స్టార్ షట్లర్ ప్రణయ్




**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** భారత్ స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ చైనా మాస్టర్స్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. మెన్స్ సింగిల్ ప్రికార్వర్టర్స్‌లో ఎనిమిదో సీడ్ ప్రణయ్ 21-12, 21-18తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నస్ జొనాసెన్‌పై ఉత్కర భరితంగా సాగిన గేమ్‌లో విజయం సాధించాడు. 40 నిముషాల మ్యాచ్‌లో భారత్ ప్లేయర్ 6-1 లీడ్‌తో తొలి గేమ్‌ను మొదలు పెట్టాడు. కానీ వెంటనే తేరుకున్న జొనాసెన్ క్రాస్ కోర్టు ర్యాలీలతో 8-6, 14-11తో ముందంజ వేశాడు. ఈ దశలో తన అనుభవాన్ని ఉపయోగించిన ప్రణయ్ లాంగ్ ర్యాలీస్‌తో తన ప్రత్యర్థిని నిలువరించి ఉత్కంఠ మధ్య గేమ్‌ను గెలిచాడు. రెండో గేమ్‌లో ఇద్దరూ 15-15, 18-18 స్కోరుతో సమంగా నిలిచారు. చివర్లో ప్రణయ్ సూపర్ స్మాష్‌లతో విన్నర్‌గా నిలిచాడు. క్వార్టర్స్‌లో ప్రణయ్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరోకాతో తలపడుతున్నాడు. మెన్స్ డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో టాప్‌సీడ్ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ షెట్టి 21-15, 21-16తో జపాన్‌కు చెందిన అకీర కోగా, తైచి సైటోపై గెలిచి క్వార్టర్స్‌లోకి ప్రవేశించారు.

## హజారే ట్రోఫీలో హైదరాబాద్ బోణీ

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** దేశవాళీ వన్డే టోరీన విజయ్ హజరే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు శుభారంభం చేసింది. జైపూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌కు సంబంధించి ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్న హైదరాబాద్ విజయ్ హజారే ట్రోఫీలో బోణీ చేసింది. మణిపూర్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. మణిపూర్ నిర్దేశించిన 204 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ 5 వికెట్లు కోల్పోయి 29.5 ఓవర్లలోనే ఛేదించింది. టార్గెట్ ఛేజింగ్‌లో కెప్టెన్ రాహుల్ సింగ్ 70 పరుగులతోను, చందన్ సహానీ 41 పరుగులతో నిలకడగా ఆడటంతో తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో మణిపూర్‌పై గెలిచింది. టాస్ ఓడిన మణిపూర్ 50 ఓవర్లలో 203 పరుగులకు ఆల్ ఔట్ అయింది. మిటనన కిషంగ్ బామ్ 41 పరుగులు, బికాస్ సింగ్ 41 పరుగులు, ప్రియోజిత్ 38 పరుగులు, జాన్సన్ సింగ్ 35 పరుగులతో రాణించారు. రవితేజ 3 పరుగులు, రణ్‌రెడ్డి, తనయ్ త్యాగరాజన్ చెరో రెండు వికెట్ల తీశారు. తర్వాత హైదరాబాద్ 29.5 ఓవర్లతో 5 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసి విజయం సాధించింది. రోహిత్ నాయుడు 27 పరుగులు, రాహుల్ బుద్ధి 26 పరుగులు, రవితేజ 23 పరుగులతో నాటౌట్‌గా ఫర్వాలేదనిపించారు. కాగా మణిపూర్ బౌలర్లలో కిషాన్ సింఘా 3 వికెట్లతో రాణించగా, రేక్స్ రాజ్‌కుమార్‌న, బిశ్వర్జిత్ చెరో వికెట్ తీసుకున్నారు. మరోవైపు ఆంధ్ర జట్టు ఓటమితో టోర్నీని మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లో ఆంధ్ర జట్టుపై హిమాచల్‌ప్రదేశ్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు 47.3 ఓవర్లలో 206 పరుగులు చేసి ఆలౌట్ కాగా, హిమాచల్‌ప్రదేశ్ 43.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసి విజయం సాధించింది. కాగా వన్డే ప్రపంచ కప్‌తో పాటు, ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు పక్కనపెట్టిన సెలక్టర్లకు స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ తన ప్రదర్శనతో గట్టి సమాధానం ఇచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీలో హర్యానా తరపున ఆడుతున్న చాహల్ ఉత్తరాఖండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే 6 వికెట్లతో దుమ్ము రేపాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఉత్తరాఖండ్ చాహల్ స్పిన్ మాయలో చిక్కుకుని 47.4 ఓవర్లలోనే 207 పరుగులకే కుప్పకూలింది.

## అత్యధిక సిక్సర్లు చేసిన భారత్ వికెట్ కీపర్‌గా ఇషాన్ రికార్డు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** టీ20 ఫార్మాట్ ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్ రికార్డు కెక్కాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య విశాఖ వేదికగా జరిగిన తొలి టీ20 సిరీస్‌లో భారత జట్టు చిచ్చరపిడుగు ఇషాన్ కిషన్ ప్రత్యర్థి జట్టు బౌలర్లను ఉతికారేస్తూ హాఫ్ సెంచరీలతో రాణించాడు. 208 పరుగుల ఛేదనలో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కేవలం 39 బంతుల్లోనే 5 సిక్సర్లతో 58 రన్స్ చేశాడు. దాంతో గతంలో రిషభ్ పంత్ పేరిట ఉన్న సిక్సర్ల రికార్డు బద్దలు కొట్టినట్లయింది. 2019లో పంత్ వెస్టండీస్‌పై 42 బంతుల్లోనే 4 సిక్సర్లతో 65 పరుగులు చేశాడు. ఇప్పుడు విశాఖలో ఇషాన్ 5 సిక్సర్లు కొట్టి పొట్టి ఫార్మాట్ ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత వికెట్ కీపర్‌గా గుర్తింపు సాధించాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున దంచికొట్టిన ఇషాన్ రెండేళ్ల క్రితం టీ20ల్లో అరగేట్రం చేశాడు. ఇప్పటి వరకూ 30 టీ20 మ్యాచ్‌ల్లో ఈ లెఫ్ట్ హ్యాండర్ 25.65 సగటుతో 744 పరుగులు కొట్టాడు. అందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# స్టాక్ మార్కెట్, రియాల్టీ..దీర్ఘకాలిక రాబడికి ఏది బెటర్!

**ముంబై, నవంబరు 24:** పెట్టుబడుల విషయంలో స్వల్పకాలంలో రాబడి ఇచ్చే వాటి కంటే దీర్ఘకాలిక పొదుపు మార్గాల్లో పెట్టుబడి పెడితే మంచి రాబడి వస్తుంది. కానీ దీర్ఘకాలంలో పెట్టుబడికి ఏ రంగం మంచిదో తెలియక చాలా మంది తికమక పడుతూ ఉంటారు. మార్కెట్ నిపుణులు మాత్రం దీర్ఘకాలిక రాబడి కోసం స్టాక్ మార్కెట్‌తో పాటు రియల్ ఎస్టేట్ పెట్టుబడితో మంచి రాబడి పొందవచ్చని సూచిస్తున్నారు. అయితే ఈ రెండు రంగాల్లో ఏదీ మంచిదో తెలుసుకోవడానికి చాలా మంది నిపుణులను ఆశ్రయిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడానికి ఒకేసారి సొమ్ము కావాల్సి ఉంటుంది. ముఖ్యంగా మార్కెట్‌లో భూమి సంబంధించిన వివరాలు తెలుసుకున్నాకే పెట్టుబడి పెట్టాలి. అయితే రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో చాలా లాభాలు ఉంటాయి. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి అంటే ప్రత్యక్ష ఆస్తికి నమూనా. మన పెట్టుబడి ఎల్లప్పుడూ మనకు కనిపిస్తూనే ఉంటుంది. ప్రస్తుత రోజుల్లో ద్రవ్యోల్బణం అనేది తప్పనిసరిగా ఉంటుంది. ఇలాంటి సందర్భంగా మార్కెట్లో భూముల ధరలు పెరుగుతాయి. తద్వారా పెట్టుబడిపై మంచి రాబడి వస్తుంది. మనం కొంటున్న భూమి మంచి ప్రైమ్ ఏరియాలో ఉంటే దారిలో స్థిర ఆదాయం వస్తుంది. ముఖ్యంగా భూమి అద్దెకివ్వడంతో పాటు అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి భాగస్వామ్య పద్ధతి డెవలప్ చేసుకుంటే మంచిరాబడి వస్తుంది. రియల్ ఎస్టేట్ లో పెట్టుబడి లిక్విడ్ క్యాష్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. మనకు ఏదైనా అవసరం వచ్చి డబ్బు అర్జెంట్‌గా కావాల్సి వస్తే నగదు రూపంలో డబ్బు అందుబాటులో ఉండదు. ఎందుకంటే మనం కొన్న భూమి వేరే వాళ్లకు అమ్మేదాకా డబ్బు చేతికి రాదు. అయితే ప్రైమ్ ఏరియాల్లో భూమిని కొంటే మంచి రాబడి వచ్చినా ప్రభుత్వం ఏదైనా రహదారి విస్తరణకు నామమాత్రపు ధరకు భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్ ప్రతి పెట్టుబడిదారుడికి అవకాశాలు ఉంటాయి. అయితే నష్టాల విషయంలో అవగాహనతో మాత్రమే పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. స్టాక్ మార్కెట్‌లు అంటే లిక్విడ్ క్యాష్‌కు అనువైన పెట్టుబడి ఎంపిక. మనకు సొమ్ము అవసరమైనప్పుడు మన స్టాక్‌లను విక్రయించి నగదు పొందవచ్చు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడితో ఊహించని రీతిలో రాబడి కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అయితే రియల్ ఎస్టేట్‌తో పోలిస్తే స్టాక్ మార్కెట్లో చాలా చిన్న మొత్తంతో పెట్టుబడి పెట్టవచ్చు.

## ఇన్వెస్టర్లకు సెబి చీఫ్ హెచ్చరిక!

**ముంబై, నవంబరు 24:** ఒకప్పుడు స్టాక్ మార్కెట్లు అనగానే కంపెనీలు, వాటి షేర్లలో పెట్టుబడిఅంటూ ప్రజలు అనుకునే వారు. కానీ ప్రస్తుతం లక్షాధికారి కావాలంటే ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్ మార్గంగా అనేక మంది నయా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అయితే వాస్తవానికి ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ చేసేవారిలో దాదాపు 90 శాతం మంది నష్టాలను మూటకట్టుకుంటున్నట్లు వెల్లడైంది. దీంతో అనేక మంది రిటైల్ ఇన్వెస్టర్లు తమ డబ్బును కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ఎందుకు వీటిలో పెట్టుబడి కోసం ఆత్రుత పడుతున్నారో తెలియడంలేదని, ఈ ధోరణిని చూసి తాను ఆశ్చర్యపోవటంతో పాటు అయోమయానికి లోనయ్యాయని మార్కెట్ రెగ్యులేటర్ సెబి చీఫ్ మాధబి పూరి బుచ్ అభిప్రాయపడ్డారు. దీర్ఘకాలికపెట్టుబడులు, రాబడులపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని మాధబి అభిప్రాయపడ్డారు. ఈ వ్యూహం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అధిగమించే రాబడులను పెట్టుబడిదారులు పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఆసియాలోని పురాతన స్టాక్ మార్కెట్ బిఎస్ఇలో ఇన్వెస్టర్ రిస్క్ రిడక్షన్ యాక్సెస్ (ఐఆర్ఆర్ఎ) ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించిన సందర్భంగా బుచ్ ఈ కామెంట్స్ చేశారు. ఎఫ్అండ్ఒ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న 45.24లక్షల మంది ఇన్వెస్టర్లలో కేవలం 11శాతం మంది మాత్రమే లాభాలను పొందుతున్నట్లు ఇటీవలచేసిన పరిశోధన గణాంకాలు స్పష్టం చేశాయి. 2019 ఆర్థిక సంవత్సరం నుంచి ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న వారి సంఖ్య ఏకంగా 500 రెట్లు పెరిగినట్లు రీసెర్చ్ వెల్లడించింది. నష్టాల నుంచి తప్పించుకునేందుకు ప్రతి ఒక్కరూ దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాలవైపు మొగ్గుచూపాలని మాధబిబుచ్ అభ్యర్థించారు. ప్రధానంగా ఎఫ్అండ్ఒ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న వారిలో మూడోవంతు మంది 20-30 యేళ్ల వయస్సు మధ్య వారేఉన్నారని వెల్లడైంది. ఒక వ్యాపారి అతని,ఆమె బ్రోకర్ అంతరాయాన్ని ఎదుర్కొన్న సందర్భంలో ఐఆర్ఆర్ఎని డౌన్‌లోడ్ చేసుకోవడానికి లింక్‌తోఎస్ఎంఎస్‌ను పొందుతారు. రెండుగంటల లోపు ఓపెన్ పొజిషన్‌లను స్క్వేర్-ఆఫ్ చేయగలరని బుచ్ వెల్లడించారు.




## ఎయిర్‌టెల్ నుంచి కొత్త ఐపిఒ

**ముంబై, నవంబరు 24:** దేశీయ టెలికం రంగంలో అతి పెద్ద కంపెనీల్లో ఒకటిగా ఎయిర్‌టెల్ ప్రస్తుతం కొనసాగుతోంది. జియోకు ఏ మాత్రం తగ్గకుండా తన సేవలను అందిస్తూ పోటీలో నిలిచిన ఏకైక కంపెనీగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో చాలా కాలం తర్వాత కంపెనీ నుంచి ఒక ఐపిఒ మార్కెట్లోకి రాబోతోందని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. కంపెనీ సబ్సిడరీ అయిన భారతీ హెక్సాకామ్ ఐపిఒను తీసుకురావాలని ఎయిర్‌టెల్ యోచిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దీని ప్రకారం కంపెనీ దాదాపు రూ.20వేల కోట్ల విలువైన ఐపిఒను ఫ్లోచ్ చేసేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని, దీని కోసం ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లను నియమించుకున్నట్లు తెలుస్తోంది.




వాస్తవానికి భారతీ హెక్సాకామ్ సంస్థను ఏప్రిల్ 20, 1995న స్థాపించడం జరిగింది. ఇందులో ఎయిర్‌టెల్ మెజారిటీ వాటాలను కలిగి ఉండగా, దాదాపు 30శాతం వాటాను కేంద్ర ప్రభుత్వం టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలిగి ఉంది. భారతీ హెక్సాకామ్ రాజస్థాన్, నార్త్ ఈస్ట్ సర్కిల్‌లో టెలికమ్యూనికేషన్ వ్యాపారాన్ని కలిగి ఉంది. రాజస్థాన్, ఈశాన్య ప్రాంతాలలో అతిపెద్ద మొబైల్ టెలిఫోనీ సేవల ప్రొవైడర్‌గా, రాజస్థాన్‌లో ఫిక్స్‌డ్ లైన్, బ్రాడ్‌బ్యాండ్ సేవలను కూడా అందిస్తోంది. భారతీ హెక్సాకామ్ మార్చి 2024 నాటికి అన్ని పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోని కొన్ని ప్రదేశాలను 5జి సేవలతో కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎయిర్‌టెల్ 5జి ప్లస్ 4జి కంటే 30 రెట్లు వేగవంతమైన డౌన్‌లోడ్ స్పీడ్‌ని అందిస్తోందని కంపెనీ దాని వార్షిక నివేదికలో పేర్కొంది. 5జి హ్యాండ్‌సెట్ పర్యావరణ వ్యవస్థ సరసమైన ధరల వద్ద వినియోగదారులకు మరిన్ని ఆప్షన్లతో క్రమంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొంది.

# వాణిజ్యం

## పెట్రోల్ బంకుల్లో తస్మాత్ జాగ్రత్త!

**ముంబై, నవంబరు 24:** ఇటీవల కాలంలో అందరూ కారును కలిగి ఉండేందుకు ఇష్టపడుతున్నారు. కరోనా అనంతర పరిణామాల్లో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్ వినియోగించడానికి పెద్దగా ఇష్టపడడం లేదు. కుటుంబంతో కలిసి సొంత వాహనం కలిగి ఉండేందుకు మొగ్గుచూపుతున్నారు. అయితే కారును కలిగి ఉండడమే కాదు, దాని మెయింటెనెన్స్‌కు కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే కారును కలిగి ఉన్న వారు ఇస్తారు కూడా. అయితే ఒక్క విషయంలో కాస్త నిర్లిప్తంగా ఉంటారు. అదెప్పుడూ అంటే కారులో పెట్రోల్ లేదా డీజిల్ కొట్టించుకునేటప్పుడు. ఆ సమయంలోనే ఎక్కువ మోసపోయేందుకు ఆస్కారం ఉందని నిపుణులు చెబుతున్నారు. మీ కారులో పెట్రోల్, డీజిల్‌ను నింపడం చాలా సులభమైన పనిలా అనిపించవచ్చు. అయితే బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా లేకపోతే నష్టపోయే అవకాశాలుంటాయి. ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొడుతున్నట్లు చూపిస్తూ తక్కువ లీటర్లు కొట్టి మోసం చేస్తూ ఉంటా రు. అందుకే ఆ సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఆదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల విభాగం ఓ ట్వీట్ ద్వారా తెలియచేసింది. ఆ ట్వీట్‌లో 'వినియోగదారులారా గమనించండి! పెట్రోల్, డీజిల్‌ను నింపే ముందు ఈ పాయింట్‌లను గుర్తించుకోండి. డిస్పెన్సింగ్ మెషీన్ ధృవీకరణ సర్టిఫికెట్ కనిపించాలి. మీటర్ రీడింగ్ 0.00 ఉండాలి. కస్టమర్‌లు వారు ఎంచుకుంటే డెలివరీ చేయబడిన పరిమాణాన్ని ధృవీకరించడానికి గ్యాస్ పంపు వద్ద ఐదు లీటర్ స్కేల్‌ని ఉపయోగించవచ్చు' అని పేర్కొంది. కస్టమర్లకు ఏవైనా సందేహాలు ఉంటే నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915 లేదా లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వినియోగదారుల వ్యవహారాల శాఖ వివరించింది. పెట్రోల్ సాంద్రతలో ఏదైనా వ్యత్యాసం ఉండే, మీరు చాలా డబ్బును కోల్పోవచ్చు. సాంద్రత నేరుగా పెట్రోల్ లేదా డీజిల్ స్వచ్ఛతకు సంబంధించినది కావడం విశేషం. ఇంకా కొన్ని సార్లు ఎంబెడెడ్ చిప్ పంప్‌లోనే చొప్పించబడినందున గ్యాస్ పంపుల నిర్వాహకులు లేదా ప్రాథమిక యజమానులచే స్పష్టమైన మోసం ఉంది. మీటర్ పూర్తి మొత్తాన్ని చూపడంతో, ఈ చిప్ ప్రతిసారీ 3శాతం తక్కువ ఆయిల్‌ను అందిస్తుంది. ఈ విధంగా అంతా బాగానే ఉన్నట్లు అనిపించినా, మీరు రూ.1000 విలువైన పెట్రోల్‌ను అభ్యర్థించినప్పటికీ, మీకు రూ.970 విలువైన పెట్రోల్ మాత్రమే అందుతుంది. అందుకే వినియోగదారులు పెట్రోల్ బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా ఉండాలని లేకుంటే మోసపోతారని నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు. బోర్డులో జీరో ఇండికేషన్ చూసుకోవడం, అవసరం అయితే కారు దిగి తనిఖీ చేసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు.



## రిజర్వ్ బ్యాంకు 9 టన్నుల బంగారం కొనుగోలు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** రిజర్వు బ్యాంకు సెప్టెంబర్ త్రైమాసికంలో తొమ్మిది టన్నుల బంగారాన్ని కొనుగోలుచేసినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులు మొత్తంగా 337 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. దీంతో ఆయా దేశాల వద్ద బంగారం నిల్వలు గత త్రైమాసికంలో భారీగా పెరిగిపోయాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజిసి) ప్రకారం భారత్ వద్ద అధికారికంగా సెప్టెంబర్ చివరి నాటికి గోల్డ్ నిల్వలు 806.7 టన్నులకు చేరుకున్నాయి. ఈ యేడాది ఇప్పటి వరకు ఇండియా 19.3 టన్నులు కొనుగోలు చేసింది. 2017 నుంచి ఇప్పటి వరకు భారతీయ సెంట్రల్ బ్యాంకు మొత్తంగా 248.9 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా వెల్లడించింది. భారత దేశం మొత్తం విదేశీ నిల్వలు 586.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటిలో కేవలం బంగారం విలువ మాత్రం 43.7 బిలియన్ డాలర్లుగా నిలిచింది. ఎంత కరెన్సీని కలిగి ఉండాలి, ఎంత మొత్తాన్ని కలిగి ఉండాలి అనే విషయంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు అంతర్గత విధానాన్ని కలిగి ఉంటుందని బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ పేర్కొన్నారు. అమెరికా ట్రెజరీ దిగుబడులు, డాలర్ రేటు తగ్గినప్పుడు బంగారం వైవిధ్యభరితంగా పనిచేస్తుందని అన్నారు. ప్రధానంగా విదేశీ మార్కెట్లలో కొనసాగుతున్న అస్థిరతల కారణంగా రిజర్వ్ బ్యాంకు బంగారం నిల్వలను తన వ్యూహాలకు అనుగుణంగా పెంచుకుంటోందని కూడా నిపుణులు వెల్లడించారు.




## గూగుల్ పే కస్టమర్లకు అలర్ట్

**ముంబై, నవంబరు 24:** డిజిటల్ చెల్లింపులు విస్తృతంగా దేశంలో విస్తరిస్తున్నందున దీనికి సంబంధించిన మోసాలు కూడా అదేస్థాయిలో పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా యుపిఐ చెల్లింపులు ప్రజాధరణను పొందడం తెలిసిందే. ఈ క్రమంలో గూగుల్ పే దేశంలోని టాప్-5 డిజిటల్ చెల్లింపు యాప్స్‌లో ఒకటిగా కొనసాగుతోంది. అలాగే ప్రపంచంలో గూగుల్ చెల్లింపుల వ్యవస్థకు భారత్ అతిపెద్ద వ్యాపారాన్ని కలిగి ఉంది. ఈ క్రమంలో యూజర్ల భద్రత కోసం గూగుల్ ఉత్తమమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మోసాలను నివారించే సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించింది. దీనికోసం పరిశ్రమలోని ఇతర కంపెనీలతో కలిసి చురుకుగా పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో వినియోగదారులకు కొన్ని యాప్స్ విషయంలో హెచ్చరికలు జారీచేసింది. గూగుల్ పే యాప్ వినియోగించడానికి అన్ని స్క్రీన్ షేరింగ్ యాప్‌లను మూసివేయాలని తెలిపింది. లావాదేవీ చేసినప్పుడు స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఎప్పుడూ ఉపయోగించవద్దని స్పష్టం చేసింది. స్క్రీన్ షేర్, ఎనీడెస్క్, టీమ్‌వివేర్ వంటి స్క్రీన్ షేరింగ్ యాప్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. వాస్తవానికి వీటిని ఏదైనా సమస్యను పరిష్కరించేందుకు రిమోట్ యాక్సెస్ ద్వారా ఉపయోగిస్తుంటారు. వీటి ద్వారా ఫోన్, టాబ్లెట్ లేదా కంప్యూటర్లలో దుర్వినియోగం జరగకుండా వినియోగదారులు చూసుకోవాలి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14